RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక


Website: prajabalam.in



17 జూన్ 2025 మంగళవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:15

## ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ లో రైతు నేస్తం కార్యక్రమం

**ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
**హాజరైన ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు**
**అన్ని జిల్లాల రైతు వేదికల నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరైన రైతులు**





**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్ 16:**రైతు నేస్తం కార్యక్రమంలో 1034 రైతు వేడుకలకు వీడియో కాన్ఫరెన్స్ సదుపాయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు.వీటితో కలిపి ఇప్పటి వరకు 1600 రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ సదుపాయం ప్రభుత్వం కల్పించిందన్నారు. రైతు భరోసా నిధులను విడుదల చేసిన ప్రభుత్వం రైతునేస్తం వేదిక నుంచి ఆన్ లైన్ లో మీట నొక్కి రైతుల బ్యాంకు ఖాతాల్లో నిధులను సీఎం జమ చేసారు. 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతు భరోసా జమ చేస్తామని ముఖ్యమంత్రి రైతులకు భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యేగా గెలవాలన్నా, పార్లమెంటుకు వెళ్లాలన్నా, ముఖ్యమంత్రి అవ్వాలన్నా రైతు ఆశీర్వాదం లేకపోతే ఎవరూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేరని సిఎం అన్నారు.

గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని దిగజారిన ఆర్థిక వ్యవస్థగా మార్చి అప్పగించారు, అద్దాల మేడలు కట్టి, రంగుల గోడలు చూపించారు,ఫీజు రీయింబర్స్ మెంట్, రైతు రుణమాఫీ చేయలేని పరిస్థితికి తీసుకొచ్చారు ,వరి వేసుకుంటే ఉరే అని చెప్పిన ప్రభుత్వం ఆనాటి ప్రభుత్వం, వరి వేయండి చివరి గింజ వరకు కొనే బాధ్యత మాది అని చెప్పిన ప్రభుత్వం మా ప్రజా ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం ఇచ్చేందుకు రైతులను సన్న వడ్లు పండించేందుకు ప్రోత్సహించాం

సన్న వడ్లకు రూ. 500 బోనస్ ప్రకటించి రాష్ట్రంలో 60 శాతం సన్న వడ్లు పండించేలా ప్రోత్సహించాం మీరు సన్న వడ్లు పండించడం వల్లే ఇవాళ పేదలకు సన్నంబియ్యం అందించగలుగుతున్నాం.వరి పండించడంలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని సిఎం గర్వంగా తెలిపారు. రైతుల కళ్లల్లో ఆనందం చూస్తున్నాం.. తెలంగాణ ముఖ్యమంత్రిగా నాకు ఇంతకంటే ఇంకేం కావాలి అన్నారు. ఒక్కొక్కటిగా సరిదిద్దుకుంటూ%రొ% ముందుకు వెళు తుదన్నామని, ఎన్ని ఇబ్బందులు ఉన్నా రైతులకు 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతు భరోసా అందించేందుకు ఇక్కడికి వచ్చామన్నారు. రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందదని, 18 నెలల్లోనే రైతుల కోసం లక్ష కోట్లు ఖర్చు పెట్టిన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ఏ గ్రామంలోనైనా సవాల్ విసురుదాం.. గ్రామ సభలు పెడదాం, గ్రామాల్లో చర్చ పెడదామన్నారు. రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నుంచి ఆత్మ గౌరవంతో బ్రతికే పరిస్థితి కల్పించామని, చావుల పునాదులపై అధికారంలోకి రావాలని దురాలోచనతో ప్రతిపక్షం ప్రయత్నిస్తుందన్నారు. కొంత కాలమైనా సమయం ఇవ్వరా.. ? సరిదిద్దుకొనివ్వరా సిఎం ప్రశ్నించారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు స్వేచ్ఛను కల్పించాం

ఏడాదిలో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసిన ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదని, మీ భవిష్యత్ బాగుంటేనే మాకు ఆనందమన్నారు. ఆ దిశగా మిమ్మల్ని తీర్చిదిద్దడమే మా కర్తవ్యమని నొక్కివక్కానించారు. రైతులకు సోలార్ పంపుసెట్లతో ప్రయోజనం, వాణిజ్య పంటలు, ఇతర పంటలపై కలెక్టర్లు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ ను ఈ వేదికగా ఆదేశించారు. రైతులు పంట చేయాలని, భూమి రైతుకు ఆత్మగౌరవం.. రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఎవరు ఎన్ని ధర్నాలు చేసినా, బట్టలు చించుకున్నా పదేళ్లు మన ప్రభుత్వమే ఉంటుందన్నారు. ఈరైతు నేస్తం వీడియో కాన్ఫరెన్సులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో మూడుచింతలపల్లిలోనిరైతు వేదిక నుండి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి, జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటి చైర్మన్ నర్సింహులు, జిల్లా వ్యవసాయాధికారి చంద్రకళ, హార్టికల్చర్ ఆఫీసర్ శ్రీధర్, సంబంధిత అధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ గా బాధ్యతలను స్వీకరించిన సి.హెచ్. ప్రియాంక



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**సమాచార పౌర సంబంధాల స్పెషల్ కమీషనర్ గా సి.హెచ్. ప్రియాంకా నేడు భాద్యతలు స్వీకరించారు. శాఖ స్పెషల్ కమీషనర్ గా ఉన్న డా. హరీష్ ను తెలంగాణ జెన్కో ఎం.డి గా బదిలీచేసి మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ డిప్యూటీ సెక్రటరీ గాఉన్న సి.హెచ్. ప్రియాంక ను సమాచార శాఖ స్పెషల్ కమీషనర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.సోమవారంనాడు ఉదయం సచివాలయంలో డా, హరీష్ నుండి ప్రభుత్వ సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ సెక్రటరీగా, సమాచార శాఖ స్పెషల్ కమీషనర్ తోపాటు తెలంగాణా ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎం.డి. గా భాద్యతలను స్వీకరించారు. స్పెషల్ కమీషనర్ గా భద్యతలు స్వీకరించిన ప్రియాంక కు సమాచార శాఖ, ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్, మీడియా అకాడమీ అధికారులు అభినందనలు తెలిపారు. అదేవిధంగా జెన్కో ఎం.డి గా వెళ్లిన హరీష్ కు ఘనంగా వీడ్కోలు పలికారు. స్పెషల్ కమీషనర్ గా భాద్యతలు స్వీకరించిన అనంతరం సమాచార శాఖ కార్యక్రమాలు, పనితీరుపై అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌరసంబందాల శాఖ అధికారులు కిషోర్ బాబు, జగన్, శ్రీనివాస్ ,ఆష్మి తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ ఆసుపత్రిని పరిశీలించిన కిషన్ రెడ్డి

వార్తా 2 లో

## పోలవరం మార్పులను తిరస్కరించండి -కేంద్ర మంత్రి భుపెండర్ యాదవ్ కు మంత్రి ఉత్తమ్ లేఖ



పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన టి.ఓ.ఆర్ మార్పులను కేంద్రప్రభుత్వం తిరస్కరించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.

ఈ మేరకు ఆయన సోమవారం రోజున కేంద్రపర్యవరణ,అటవీ శాఖామంత్రి భుపెందర్ యాదవ్ కు బహిరంగ లేఖ రాశారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పర్యావరణ అనుమతులతో పాటు ట్రిబ్యునల్ నిబంధనలను ఉల్లంగిస్తున్నారని,ఇది ముమ్మాటికి పక్క రాష్ట్రాల ప్రయోజనాలకు భంగం వాటిల్ల చేస్తున్నాయన్నారుఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి, కృష్ణా పరివాహక ప్రాంతంలో ఎటువంటి అనుమతులు లేకుండానే ప్రాజెక్టుల విస్తరణకు పాల్పడుతుందని ఆయన ఆరోపించారు.

గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్ తో పాటు సాంకేతిక సలహా మండలి సూచబలకు విరుద్ధంగా అక్కడి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారుపోలవరం ప్రాజెక్టుకు కేంద్ర పర్యావరణ శాఖా నుండి 2005 అక్టోబరు 25 న జె–12011/74/2005-%I A% -1 ద్వారా అనుమతి లభించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.కాలక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎటువంటి అనుమతులు లేకుండానే భారీ మార్పులకు శ్రీకారం చుట్టిందని ఆయన ఆరోపించారుఇదే విషయమై 2011 ఫిబ్రవరి 8 న కేంద్రం పనులను నిలిపి వేయాలంటూ ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన చెప్పారుఅయితే 2026 జులై 2 వరకు ఉత్తర్వులు పొదగించాలని ఆయన ఆ లేఖలో డిమాండ్ చేశారు. ఇదే అంశంపై తెలంగాణా రాష్ట్రంతో పాటు ఛత్తీస్ ఘడ్ ,ఒడిశా రాష్ట్రాలు వ్యతిరేకత వ్యక్తం చేసినప్పటికీ పనులు కొనసాగడంపై ఆయన తీవ్ర అక్షేపణ తెలిపారుపోలవరం ప్రాజెక్టును భారత ప్రభుత్వం జాతీయ ప్రాజెక్టుగా గుర్తించినప్పటికీ ప్రాథమికంగా ఆమోదించిన భాగాలకు మాత్రమే నిధులు రీఎంబర్స్మెంట్ కొనసాగుతుందన్నారు.

మిగతా 2లో

## రైతు నేస్తంతో రైతులకు మరింత చేరువలో ప్రభుత్వం 9 రోజులలో రైతుభరోసా ద్వారా రైతుల ఖాతాలలో నగదు జమ

### రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 16 :** రైతు నేస్తం కార్యక్రమం ద్వారా ప్రభుత్వం రైతులకు మరింత చేరువ అవుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు.సోమవారం హైదరాబాద్లోని రాజేంద్రనగర్లో గల ప్రొ? జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,ఇతర రాష్ట్ర మంత్రులు,పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి,శాసన సభ్యులు,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వర్చువల్ విధానం ద్వారా రైతు నేస్తం రైతు భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ క్రమంలో జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్ల గ్రామంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,అధికారులు, ప్రజాప్రతి నిధులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని 1 వేయి 31 రైతు వేదికలను రైతు నేస్తం కార్యక్రమం ద్వారా అనుసంధానం జరిగిందని, ఇందులో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రతి మంగళవారం రాష్ట్రంలోని రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు వ్యవసాయ సాగులో అవసరమైన మెళకవలను అందించడం జరుగుతుందని తెలిపారు.రైతులు నేరుగా వ్యవసాయ శాస్త్రవేత్తలతో సమావేశమై వ్యవసాయంలో సాంకేతిక వినియోగంపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.రైతుభరోసా పథకంలో భాగంగా రాష్ట్రంలోని 1 కోటి 49 లక్షల ఎకరాల వ్యవసాయ యోగ్యభూములకు సంబంధించిన 70 లక్షల 11 వేల 984 మంది రైతుల ఖాతాలలో 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు జమ చేయడం జరుగుతుందని,అర్హులైన రైతులందరికీ ఒకేసారి రైతుభరోసా అందించడం జరుగుతుందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి వరిధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని,నిరుపేద రేషన్కార్డుదారులకు సన్నబియ్యం అందించేందుకు వ్యవసాయ సాగులో సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ చెల్లించి రైతులను ప్రోత్సహించడం జరిగిందని తెలిపారు.ఒక సంవత్సరంలో 2 కోట్ల 80 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండించి తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని, రైతులు పండించిన సన్నరకం వడ్లు బియ్యంగా మారి నిరుపేదల కడుపు నింపుతున్నాయని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆఖరి గింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి నెల 1వ తేదీన ప్రభుత్వ ఉద్యోగస్తులకు జీతాలు అందిస్తున్నామని, అన్ని రంగాలను ఒక్కొక్కటిగా సరిదిద్దుతున్నామని అన్నారు.18 నెలల కాలంలో వ్యవసారంగంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్,రైతు భీమా, రైతు రుణమాఫీ,పంట కొనుగోలు, సన్నరకం వడ్లకు బోనస్ లలో మొత్తంగా 1 లక్షా 1 వేయి 788 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు.దాదాపు 21 వేల కోట్ల రూపాయలతో రైతు రుణమాఫీ చేయడం జరిగిందని,పామాయిల్ పంట సాగును ప్రోత్సహించడం జరుగుతుం దని,పంట సాగులో సేంద్రియ వ్యవసాయాన్ని అమలు చేసి ఆరోగ్యకరమైన పంట దిగుబడితో ప్రజల సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.వ్యవసాయంలో వాణిజ్య పంటలను ప్రోత్సహిస్తూ అవసరమైన పనిముట్లు అందించేందుకు చర్యలు తీసుకుంటామని,రైతులు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. వ్యవసాయ శాఖ సాంకేతిక నైపుణ్యాన్నినేర్చుకోవాల్సిన అవసరం ఉందని,ఆదిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.సౌర విద్యుత్ ఉత్పత్తి దిశగా అడుగులు వేయడం జరుగుతుందని,తద్వారా ఉచిత విద్యుత్ అందడంతో పాటు మహిళలకు అదనపు ఆదాయం అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. వ్యవసాయంపై పూర్తి అవగాహన గల రైతులతో గ్రామాలలో సభలు నిర్వహించి రైతులకు మెళకువలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, వరితో పాటు లాభదాయకమైన పంటలు సాగు చేయడం,భూసారానికి అనుగుణంగా సాగు చేయవలసిన పంటలపై అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో రెవెన్యూ సదస్సుల ద్వారా గ్రామగ్రామన నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుం టున్నామని తెలిపారు.కులగణన, ఎస్.సి. వర్గీకరణ అమలు చేయడం జరిగిందని,రాష్ట్రంలో దాదాపు 60 వేల మంది నిరుద్యోగ యువతకు ఒకే ఏడాదిలో ఉద్యోగాలు కల్పించడం జరిగిందని తెలిపారు.అన్ని రంగాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని అన్నారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...రైతు సంక్షేమం దిశగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను జిల్లాలో అధికార యంత్రాంగం,ప్రజాప్రతి నిధుల సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహిస్తామని తెలిపారు.రైతు నేస్తం ద్వారా రైతులకు పంట సాగులో మెళకువలు అందించడం జరుగుతుందని,భూసారానికి అనుగుణంగా సాగు చేయవలసిన పంట వివరాలు తెలుస్తాయని అన్నారు.సౌర విద్యుత్ ఉత్పత్తిపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, హాజీపూర్ తహశిల్దార్ శ్రీనివాసరావు దేశ్పాండే,మండల వ్యవసాయ అధికారి కృష్ణ, వ్యవసాయ విస్తరణాధికారి మౌనిక,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పయ్యావుల పద్మముని,ఆత్మ చైర్మన్ మురళి, సంచాలకులు కుమార్ యాదవ్,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ రామారావు,అభ్యదయ రైతులు, రైతు ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్లు, న్యాయవాదులు, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాబలం

17 జూన్ 2025 మంగళవారం

# అప్పగించిన అధిష్టానం....

మంత్రి వర్గ విస్తరణలో జిల్లాకు మరోసారి నిరాశే ఎదురైంది. జిల్లా చరిత్రలోనే మొదటిసారిగా జిల్లాకు మంత్రి మండలిలో ప్రాతినిధ్యం లేకుండా పోయింది. దిగ్గజ నేతలున్న జిల్లాలో దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉంది. ఇద్దరు నేతలకు మూడుసార్లు పిసిసి పగ్గాలు అప్పగించిన కాంగ్రెస్ అధిష్టానం ఈసారి జిల్లాకు మంత్రి పదవి ఇవ్వడానికి వెనుకాడుతుంది. తొమ్మిది అసెంబ్లీ సెగ్మెట్లున్న ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే నలుగురు ఎమ్మెల్యేలు ఉన్నారు. మరోసారి బిఆర్ఎస్ ఎమ్మెల్యే సైతం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ నుంచి గెలిచిన నలుగురు ఎమ్మెల్యేలలో ముగ్గురు మొదటిసారిగా ఎమ్మెల్యేగా గెలిచిన వారే. బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి ఒకరే మూడుసార్లు గెలిచారు.

అందులోనూ ఆయన గతంలో మంత్రి గా పని చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా ముద్ర ఉంది. సమీప బంధువు కూడా. అందులో రేవంత్ పిసిసి పగ్గాలు దక్కడంలో తెర వెనుక మంత్రాంగం నడిపారు. ఇకేముంది రేవంత్ క్యాబినెట్‌లో ఆయన బెర్త్ ఖాయమని భావించారు. మొదటి దఫాలో తనకు మంత్రి పదవి వస్తుందనే భరోసాతో సుదర్శన్ రెడ్డి ఉండే. కానీ తానొకటి తలిస్తే దైవం మరొకటి తల్చినట్లుగా అధిష్టానం ఆయనకు స్పీకర్ బాధ్యతలు తీసుకోవాలని కోరారు. మంత్రిగా పని (%ఔశీతీఎ ఎఱఅఱర్‌వతీ%) చేయడానికి సిద్ధం అయిన స్పీకర్ బాధ్యతలు తీసుకోవడానికి ఆసక్తి చూపలేదు. దీంతో రేవంత్ క్యాబినెట్‌లో ఆయన బెర్త్ దక్కలేదు. కానీ పదేళ్లు పార్టీ అధికారంలో లేకపోయినా ప్రతికూల పరిస్థితులు తట్టుకొని కాంగ్రెస్‌లో కొనసాగుతూ వచ్చారు. జిల్లా పార్టీకి పెద్ద దిక్కుగా వ్యవహరించారు.

సమాజంగా మంత్రి పదవి రాకపోవడంతో సుదర్శన్‌రెడ్డి ఆసంతృప్తికి గురయ్యారు. కానీ విస్తరణ ఎప్పుడు జరిపిన మంత్రి పదవి గ్యారేంటే అని ముఖ్యమంత్రి పదే పదే భరోసా ఇచ్చారు. దీంతో ఈసారి మంత్రి వర్గ విస్తరణ ఎప్పుడు జరిగిన తనకు మంత్రి పదవి ఖాయమనే ధీమాతో సుదర్శన్ రెడ్డి ఉంటున్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన మొదట్లో పాలన వ్యవహారాలలో ప్రోటోకాల్ సైతం పక్కకు పెట్టి పని చేశారు. కానీ మంత్రి పదవి విషయంలో ఎడతెగని జాప్యం సాగుతుండడంతో సైలెంట్ అయ్యారు. పదేళ్ల తర్వాత పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికీ పాలన వ్యవస్థలో ప్రాధాన్యత లేకపోవడంతో పార్టీ శ్రేణుల్లో అసహనం వ్యక్తం అయ్యింది. ఎమ్మెల్యేలు సైతం ఎవరికివారే యమునా తీరన్నట్లుగా వ్యవహరించడంతో పార్టీ విధేయులను పట్టించుకునే నాథుడే లేకుండా పోయారు.

ఈనేపథ్యంలో మంత్రి విస్తరణపై ఆశావహులతో పాటు పార్టీ శ్రేణుల్లో ఎదురు చూపులు మొదలయ్యాయి. దాదాపు ఏడాదిన్నర నిరీక్షణ తర్వాత అధిష్టానం విస్తరణకు లైన్ క్లియర్ చేసింది. కేవలం ముగ్గురికి అవకాశం ఇవ్వాలని, సామాజిక సమీకరణ ప్రతిపాదన ఉండాలని మెలిక పెట్టింది. అదే సుదర్శన్‌రెడ్డికి ప్రతికూలంగా మారింది. బిసి, ఎస్సీలకే మంత్రి పదవులు ఇస్తున్నట్లు ముందుగానే సంకేతాలు రావడంతో అప్రమత్తం అయినా సుదర్శన్‌రెడ్డి విస్తరణకు రెండు రోజుల ముందు హుటాహుటిన ఢిల్లీకి వెళ్లారు. కానీ ఢిల్లీ పెద్దల నుంచి సానుకూల హామీ దక్కకపోవడంతో వెనుదిరిగిన సుదర్శన్ రెడ్డి అప్పటి నుంచి ఇంటికే పరిమితమయ్యారు. పార్టీలో అత్యంత సీనియర్ నేతగా ఉన్న తనకు మంత్రి పదవి నిరాకరించడంతో ఆయన తీవ్ర మనస్తాపం చెందారు. ఒకదశలో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయబోతున్నారటూ ప్రచారం తెరమీదికి వచ్చింది. పార్టీ శ్రేణుల్లో ఆగ్రహం పెల్లు బికింది.

హైదరాబాద్‌లో ఉన్న ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ విస్తరణ రోజే రంగంలోకి దిగారు. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌తో కలిసి సుదర్శన్ రెడ్డి ఇంటికి వెళ్లి భవిష్యత్తుకు భరోసా ఇచ్చి బుజ్జగించారు. పార్టీ కోసం పదేళ్లు కష్టపడి పని చేసిన తనలాంటి సీనియర్‌కు మంత్రి పదవి ఇవ్వకపోవడం అవమానకరంగా భావిస్తున్నట్లు ఆయన ఆవేదనగా చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో జిల్లా మంత్రి లేకపోతే సానుకూల ఫలితాలు సాధించడం అంతా సులువేమి కాదని నేతలు చెప్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఏపార్టీ అధికారంలోకి వచ్చినా జిల్లాకు రెండేసి మంత్రి పదవి దక్కాయి. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనూ మంత్రి పదవితో పాటు స్పీకర్ పోస్టు కూడ దక్కింది. మంత్రి వర్గంలో తన సొంత జిల్లాకు ప్రాతినిధ్యం ఉండాలని పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సైతం అధిష్టానం పెద్దల మీద ఒత్తిడి చేస్తున్నారు. తదుపరి విస్తరణలోనైనా దిగ్గజ నేతగా ఉన్న సుదర్శన్ రెడ్డికి ఊరట దక్కుతుందా లేదా..? వేచి చూడాలి..!

# గాంధీ ఆసుపత్రిని పరిశీలించిన కిషన్ రెడ్డి







కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఈరోజు గాంధీ ఆసుపత్రి నిర్వహణను పరిశీలించి, వైద్య – ఔషధ సదుపాయాలను, రోగులకు అవసరమైన వసతి మరియు భోజన వ్యవస్తలను, వైద్యులకు అవసరమైన పరికరాలను – వ్యవస్థలను, రోగ నిర్ధారణ మరియు పరీక్ష కేంద్రాలను స్వయంగా పర్యవేక్షించారు. కోవిడ్ మహమ్మారి ప్రబలిన కష్టసమయంలో ప్రధాని నరేంద్ర మోదీ చొరవతో, "పీ.ఎం. కేర్స్" నిధులతో అత్యవసరంగా, అతితక్కువ సమయంలో ఏర్పాటు చేసిన ఆక్సిజన్ ప్లాంట్‌ను సందర్శించి ఆ పరికరాల ప్రస్తుత పనితీరుని, స్థితిగతులను తెలుసుకున్నారు.

గాంధీ ఆసుపత్రిలోని మురుగు నీటి వ్యవస్థను మెరుగుపరచాలని సూచించారు.

గాంధీ దవాఖానాలో రోగులకు అందుతున్న వైద్య చికిత్సల గురించి అటు వైద్యులను, ఇటు రోగులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకం కింద అందిస్తున్న చికిత్సల గురించి, వైద్య పరీక్షల గురించి సూపరింటెండెంట్‌తో పాటు సంబంధిత వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం మెయింటెనెన్స్‌తో పాటు ఆస్పత్రిలో ఉన్న ప్రస్తుత ఖాళీల గురించి, వైద్య సిబ్బంది సంఖ్యా గురించి, డాక్టర్ల కొరత గురించిన వివరాలను విచారించారు.

## స్కిల్ ఇండియా విధానాలను తెలంగాణాలో సమర్థవంతంగా అమలు చేస్తాం: కేంద్ర మంత్రి జయంత్ చౌధరి

## ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ షిప్ మేళా, జాబ్ మేళాలను హైదరాబాద్ లో ప్రారంభించిన కేంద్ర మంత్రి








ప్రత్యక్ష శిక్షణ, ఉపాధి అవకాశాల కల్పన ద్వారా యువతను సాధికారులను చేయాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ రోజు హైదరాబాద్ బషీర్ బాగ్ 'లా కాలేజీ' వేదికగా ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ షిప్ మేళా(పీఎంఎన్ఏఎం), జాబ్ మేళాలను నిర్వహించారు.నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామిక స్ఫూర్తి మంత్రిత్వశాఖ సహాయ మంత్రి (స్వతంత్ర), విద్యాశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న శ్రీ జయంత్ చౌధరి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) ప్రాముఖ్యతని ప్రస్తావిస్తూ, విద్య, నైపుణ్యాభివృద్ధి అంశాల పట్ల ఎన్ఈపీ సమగ్రమైన సంపూర్ణమైన విధానాన్ని కలిగి ఉందని తెలిపారు. "ఈరోజున మన యువతకు విస్తృతమైన అవకాశాలు అందుబాటులో ఉన్నాయి" అనిఅంటూ యువత ఎప్పటికప్పుడు తమను తాము బేరీజు వేసుకుంటూ, కొత్త నైపుణ్యాలను సొంతం చేసుకుంటూ, పని ప్రాంతాల అవసరాలకు అనుగుణంగా తమను తాము మలుచుకోవాలని సూచించారు. స్కిల్ ఇండియా విధానాలను తెలంగాణాలో సమర్థవంతంగా అమలు చేస్తామని మంత్రి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమాలు మారుమూల, గ్రామీణ ప్రాంతాలు సహా అన్ని ప్రాంతాల్లో కచ్చితంగా అమలయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు.

సామాజిక న్యాయ సాధన ఆదర్శానికి అనుగుణంగా ఈ కార్యక్రమం సమాజంలోని అన్ని వర్గాలతో కూడిన సమ్మిళిత వృద్ధికి ఊతమిస్తుందని చెప్పారు. "సమానత్వం, సమ్మిళితత్వం, అందరికీ అందుబాటులో అవకాశాలకు ప్రోత్సాహమిస్తూ, నైపుణ్యాభివృద్ధి ద్వారా యువతను సాధికారులను చేయాలన్న మా నిబద్ధతకు ఈ కార్యక్రమం ఒక ఉదాహరణగా నిలుస్తోంది" అని శ్రీ చౌధరి పేర్కొన్నారు.

ఈ జాబ్ మేళాలో కీలక పరిశ్రమల నేతలు సహా దాదాపు 80-100 కంపెనీలు, స్థానిక సంస్థలు పాల్గొన్నాయి. వివిధ రంగాలు, వ్యాపారాలకు చెందిన సుమారు 25 కంపెనీలు ఉద్యోగార్థులకు అప్రెంటిస్ షిప్ అవకాశాలను కల్పించాయి. దాంతో యువత పనిలో శిక్షణ పొందుతూనే ఆదాయాన్ని సమకూర్చుకునే వీలు కలుగుతుంది. కంపెనీలకు, యువతకు మార్గదర్శనం చేసేందుకు వివిధ స్కిల్ సెక్టార్ కౌన్సిళ్ళ ప్రతినిధులు కూడా కార్యక్రమానికి హాజరయ్యారు. అప్రెంటిస్ షిప్ అవకాశాలకు తోడుగా బ్యాంకులు, ప్రైవేటు ఆర్థిక కంపెనీలు పాలుపంచుకున్న జాబ్ మేళాను కూడా నేటి కార్యక్రమంలో నిర్వహించారు. స్వయం-ఉపాధి, విద్యా రుణాలు, అంకుర పరిశ్రమలకు మద్దతు వంటి ఆర్థిక సేవల గురించి ఈ సంస్థలు సమాచారాన్ని, సహాయాన్ని అందించి, యువతను సాధికారులను చేసే ఏక గవాక్ష కేంద్రంగా పని చేశాయి. కార్యక్రమంలో హైదరాబాద్, పొరుగు జిల్లాల యువత పెద్దఎత్తున పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామిక స్ఫూర్తి మంత్రిత్వశాఖ (ఎంఎస్ డీఈ) ఆధ్వర్యంలో ఏర్పాటైన అప్రెంటిస్ షిప్, జాబ్ మేళా కార్యక్రమం, ప్రధానమంత్రి నవ భారత్ సంకల్పానికి అనుగుణంగా పారిశ్రామిక భాగస్వామ్యాల బలోపేతం, అవగాహన పెంపు, ఉత్తమ నైపుణ్యం, ఆత్మవిశ్వాసం గల యువతను సిద్ధం చేసే ఒక చక్కని వేదికగా మారింది.

## పోలవరం మార్పులను తిరస్కరించండి -కేంద్ర మంత్రి భుపెండర్ యాదవ్ కు మంత్రి ఉత్తమ్ లేఖ

మొదటి పేజీ తరువాయి

అయినా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిబంధనల ఉల్లంఘనకు పాల్పడి భారీ మార్పుల చేపట్టిందని ఆయన కేంద్ర మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు

ప్రాజెక్టు విస్తరణ పై 2022 సెప్టెంబర్ 6 న అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రాజెక్టు విస్తరణ పై సాంకేతిక నివేదికలు అవసరం అవుతాయని పేర్కొన్న విషయాన్ని ఆయన ఈ సందర్భంగా ఆ లేఖలో ప్రస్తావించారు

పైగా పర్యావరణ అనుమతులు అవసరం ఉందన్న సుప్రీంకోర్టు వ్యాఖ్యలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆ లేఖలో ఉటంకించారు

ఇటువంటి సమస్యల పరిష్కారానికి కేంద్ర జలశక్తి మంత్రితో పాటు యం.ఓ.ఇ. ఎఫ్./సి.సి అన్ని పక్షాలతో సమావేశం కావాలని సూచించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు

ప్రాజెక్టు నిర్మాణం కోసం మొదట ఆమోదించిన ప్రమాణాల ఉల్లంఘనకు కేంద్ర ప్రభుత్వం పాల్పడుతుందని ఆయన ఆరోపించారు

పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉల్లంఘనలకు పాల్పడడమే కాకుండా కుడి కాలువ హెడ్ స్లూయిస్ నుండి 20 వేల క్యూసెక్కుల నీటి సామర్థ్యం నుండి 40 వేల క్యూసెక్కుల నీటి సామర్థ్యానికి పెంచుతూ డిజైన్ లో మార్పులు చేసిందన్నారు.

వాస్తావానికిజి

రెండు టన్నేళ్ళు కూడా 20 వేల క్యూసెక్కుల నీటి సామర్థ్యం తో నిర్మాణంలో ఉన్నాయని ఆయన వివరించారు. పైగా హెడ్ వర్క్స్కు అవసరమైన మౌలిక సదుపాయాలు ఇప్పటికే నిర్మించ బడ్డాయన్నారు

పి.ఐ.పి.ఆర్.యం.సి ని 11,654 క్యూసెక్కులకు డిటైల్ ప్రాజెక్టు రిపోర్ట్ లో ఆమోదించినప్పటికి 17,560 క్యూసెక్కుల సామర్థ్యం తో నిర్మాణం జరుగు తొందన్నారు.

అంతే గాకుండా పోలవరం ఎడమ కెనాల్ ను కుడా అంతే సామర్థ్యంతో నిర్మిస్తున్నారన్నారు

ఆమోదం పొందిన సామర్థ్యం కేవలము 8,123 క్యూసెక్కులేనని,అందుకు భిన్నంగా ప్రాజెక్టు డిజైన్ మార్చి ఎటువంటి అనుమతులు లేకుండానే పనులు కొనసాగుతున్నాయన్నారు

ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలపై ఎక్స్ పర్ట్ అప్రయజల్ కమిటీ(ఇ. ఏ.సి) పరిగణనలోకి తీసుకోరదాని ఆయన డిమాండ్ చేశారు

పై విషయాలను కేంద్రప్రభుత్వం తీవ్రంగా పరిగణించి ఇటువంటి ప్రతిపాదనలను ఇ. ఏ.సి సమావేశంలో తిరస్కరించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆ లేఖలో కేంద్ర మంత్రి భుపెందర్ యాదవ్ ను డిమాండ్ చేశారు.

# ఇట్లు భాషా సేవకుడు... తిరుమల రామచంద్ర

# జూన్ 17... తిరుమల రామచంద్ర జయంతి

పండితుల సొత్తుగా భావించబడే సాహిత్యాన్ని ప్రజాపరం చేయాలనే లక్ష్యంతో, లక్ష్య సిద్ధి కోసం యావజ్జీవం పాటుపడ్డారు తిరుమల రామచంద్ర. తెలుగు సాహిత్యంలో పత్రికా రంగాలలో ఆయన ప్రాతః స్మరణీయులు. ప్రాకృత, సంస్కృతాంధ్ర సారస్వతాల్లో నిష్ణాతునిగా, ద్రావిడ భాషల పరిశోధకునిగా విశిష్ట సేవలందించారు. స్వాతంత్ర్య సమర యోధునిగా, మద్రాసు కుట్రకేసులో ముద్దాయిగా స్వాతంత్ర్య పోరాట కార్యక్రమాల్లో పాలు పంచుకున్నారు. సరళమైన, సలక్షణమైన, సహజ సుందరమైన తెలుగు భాషకు పట్టంకట్టి, భావి తరాలకు ముఖ్యంగా పత్రికా రచయితలకు మార్గదర్శకు లయ్యారు. తిరుమల రామచంద్ర స్వయాన వరిష్ఠ పత్రికా రచయిత మాత్రమే కాదు, జగమెరిగిన పండితులు, పరిశోధకులు, విమర్శకులు, బహు భాషావేత్త, బహు గ్రంథకర్త, పత్రికా రచయితగా ఆయన చేసిన భాషాసేవ అనన్య సామాన్యం.

మాతృభాష తెలుగుతో పాటు కన్నడ, తమిళ, సంస్కృతం, ప్రాకృతాది భాషల్లో ప్రావీణ్యం కలిగిన బహు భాషావేత్త. రకరకాల వృత్తులు చేసి, వివిధ అనుభవాలు సంపాదించి విస్తృత లోకానుభవ శాలి ఐన రామచంద్ర తనను తాను వినమ్రంగా భాషా సేవకుడు అని అభివర్ణించు కునేవారు.

బిరుదులు, అవార్డులు, గౌరవ డాక్టరేట్లు ఎన్ని వరించినా కలకత్తా సర్వభాషా పత్రకార్ సమ్మేళనంలో స్వీకరించిన "పత్రకార్ శిరోమణి" అనే బిరుదొక్కటే తమ పేరు ముందు రాసుకోడానికి ఇష్టపడేవారు.

లాహోర్ విశ్వవిద్యాలయ గ్రంథాలయంలో ఏడాదిపాటు పనిచేసి తెలుగు, కన్నడ, తమిళ, మళయాల తాళపత్ర గ్రంథాలు వెయ్యింటికి వివరణ సూచీ తయారు చేశారు.

అనంతపురం జిల్లా ధర్మవరం తాలూకా రేగటిపల్లె లో 1913, జూన్ 17న జన్మించిన రామచంద్ర హంపీ శిథిలాలలోని గ్రామమైన కమలాపురంలో తన బాల్యం గడిపారు. ఆయన విజయనగర సామ్రాజ్యంలో నివసించిన తాతాచార్యుల వంశీయులు. సంస్కృత భాష, శాస్త్రాలను గురు శుశ్రూష చేసి నేర్చుకోవడం ప్రారంభించాక కారణాంతరాల వల్ల తిరుపతిలోని కళాశాలలో చేరారు. తెలుగు, సంస్కృతాలలో విద్వాన్ గా, హిందీలో ప్రభాకరగా పట్టాలు పొందారు.

స్వాతంత్ర్య సమర యోధునిగా మద్రాసు కుట్ర కేసులో ముద్దాయిగా స్వాతంత్ర్య సమరంలో పాలుపంచు కున్నారు. తిరుపతిలో చదువు తున్నపుడు సత్యాగ్రహంలో పాల్గొని ఏడాది జైలు శిక్ష అనుభవించారు. సహాయ నిరాకరణ సభల కోసం మార్చింగ్ సాంగ్స్ రాశారు.

ద్వితీయ ప్రపంచ యుద్ధ కాలంలో సైన్యంలో హవల్దార్ గుమాస్తాగా ఆఫ్ఘనిస్థాన్, బెలూచిస్థాన్, సరిహద్దుల్లో పని చేశారు. ఆ ఉద్యోగాన్ని ఆత్మ గౌరవానికి భంగం కలిగిన కారణంగా విడిచి పెట్టిన రామచంద్ర ఆ సమయంలోనే ఉత్తర భారత దేశంలో విస్తృతమైన పర్యటన చేశారు. ఉమ్మడి పంజాబులో భాగమైన లాహోర్ పట్టణంలో కొందరు మహా పండితులను, పంజాబు పల్లెల్లో భారతీయ గ్రామీణ జీవితం, మొహెంజదారో, హరప్పా ప్రాంతాల్లో ప్రాచీన నాగరికతా చిహ్నాలను దర్శించారు.

వేటూరి ప్రభాకర శాస్త్రికి ఏకలవ్య శిష్యునిగా చెప్పుకున్న తిరుమల రామచంద్ర, విద్వాన్ విశ్వం వంటి సహాధ్యాయులతో పనిచేశారు. అనంతరం ఢిల్లీ వచ్చి డెయిలీ టెలిగ్రాఫ్ ఆంగ్ల పత్రికలో చేరి పాత్రికేయ వృత్తిలో స్థిరపడ్డారు. 1944 లో పత్రికా రంగంలో పనిచేశారు. తొలుత తెలంగాణ పత్రికలో పనిచేసి తర్వాత మీజాన్ లో చేరి ఆ పత్రిక సంపాదకుడు అడవి బాపిరాజు శిష్యరికంలో రాటుదేలారు. సురవరం ప్రతాపరెడ్డి, రావి నారాయణ రెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, ఆరుట్ల దంపతులతో ఏర్పడిన సాన్నిహిత్యంతో సోషలిష్టు భావజాలానికి దగ్గరయ్యారు. ఆంధ్రప్రభ, ఆంధ్రపత్రిక, ఆంధ్రభూమి, హిందుస్తాన్ సమాచార్ లలో వివిధ హెూదాలలో పనిచేశారు. భారతి మాసపత్రిక ఇన్ చార్జ్ ఎడిటర్ గా పనిచేసిన కాలంలో దేవరకొండ బాలగంగాధర తిలక్ వ్యాసం ప్రచురించిన కారణంగా తలెత్తిన భేదాభి ప్రాయాలతో రాజీనామా చేశారు. నార్ల వెంకటేశ్వరరావు తో విభేధించి ఆంధ్రప్రభలో ఉద్యోగం వదులు కున్నారు.

పరిశోధన అనే ద్వైమాస పత్రికకు సంపాదకత్వం వహించి 1953-1956 మధ్య కాలంలో ప్రచురించారు. రామచంద్ర కొన్ని వందల వ్యాసాలు సమీక్షలు రాశారు. "హైదరాబాద్ నోట్ బుక్" వంటి 15 శీర్షికలు నిర్వహించారు. సత్యాగ్రహ విజయం నాటకం, రణన్నినాదం గీతాన్ని సంస్కృతంలో రాశారు.

తిరుమల రామచంద్ర తన 84 ఏళ్ళ జీవితంలో అర్ధ శతాబ్ది పత్రికా రచనకే అంకితమైనారు. తెలుగు నాట, భారతావనిలో ప్రసిద్ధులైన కవిపండితులు, కళాకారులు, భాషావేత్తలు, తత్త్వ చింతకులు అయిన ప్రతిభా శాలురు అనేక మందిని ఆయన ఇంటర్వ్యూ చేశారు. సుమారు 50 పుస్తకాల దాకా ఆయన రచనలు అచ్చైనాయి. 'మన లిపి - పుట్టు పూర్వోత్తరాలు' భాషా చరిత్రకే తలమానికం. ఇతర భాషలలో కూడా ఇలాంటి రచన లేదని" ఆంధ్ర విశారద తాపీ ధర్మారావు కితాబు ఇచ్చారు. ఆయన ప్రకటించిన 'లలిత విస్తరం' బౌద్ధ వాఙ్మయం నుంచి ఆధునిక భారతీయ భాషలలో తొలి అనువాదం. మహాయాన బౌద్ధ సంప్రదాయానుసారం రాసిన బుద్ధుని జీవిత చరిత్ర ఇది. భారత దేశంలో మొట్టమొదటి లౌకిక వచనంగా దీన్ని పేర్కొన్నారు. క్షేమేంద్రుడి 'అవధాన కల్పలత'ను కూడా ఆయన అనువదించారు. తెలుగులో వీరిదే తొలి అనువాదం.

చిన్నతనం లోనే భారత దేశపు సాంస్కృతిక వైశాల్యాన్ని దర్శించిన రామచంద్ర ఆ కారణంగా తన దృక్పథంలో ఏర్పడ్డ సమ్యక్ దృష్టి, సంస్కృతి పట్ల ప్రేమను జీవితాంతం నిలబెట్టు కున్నారు. నార్ల వెంకటేశ్వరరావుతో విభేదాలు, "భారతి" పత్రికలో ఒక వ్యాసం గురించిన వివాదాలు వంటి సందర్భాల్లో రాజీనామాలు చేసి తన ఆత్మగౌరవాన్ని ప్రదర్శించారు. గాంధీని దర్శించారు. వారితో హరిజనోద్యమంలో పాల్గొన్నారు. ఖద్దరు దుస్తులు కట్టేవారు. నాస్తికునిగా, హేతువాదిగా ప్రకటించుకున్న ఆయనే దేవాలయంలో పూజ చేయడం, ఉన్నవ లక్ష్మీనారాయణ వద్ద సహాయకునిగా పౌరోహిత్యం వంటివి చేశారు. ప్రతి ఉత్తరంలోనూ "ఇట్లు భాషాసేవకుడు తిరుమల రామచంద్ర" అంటూ సంతకం చేసే రామచంద్ర భాషాసేవ లోనే జీవితాన్ని గడిపారు.

పత్రకార శిరోమణి, కళా సరస్వతి, మహా మహెూపాధ్యాయ తదితర బిరుదులు ఆయనను వరించాయి. 1991లో ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం, గుంటూరు జిల్లాశాఖ వారిచే అమరజీవి పులుపుల వెంకట శివయ్య సాహితీ సత్కారం, 1993లో తెలుగు విశ్వ విద్యాలయం నుండి సాంస్కృతిక రంగంలో విశిష్ట పురస్కారం పొందారు.

తెలుగు నుడికి బడికట్టి, తెలుగు అక్షర రమ్యతను జగతికి చాటిన పరిశోధన 'రాముడు', సారస్వత 'చంద్రుడు' తిరుమల రామచంద్ర 1997 అక్టోబరు 12న తమ 84వ ఏట హైదరాబాద్ లో చివరి శ్వాస వదిలారు.

# మానవతావాది చిలకమర్తి లక్ష్మనరసింహం

సాధారణంగా పుస్తకాలలో చదవడం కన్నా, దృశ్య శ్రవణ రూపంలో చూపిస్తే, వినిపిస్తే, అవలీలగా అందరికీ చేరి, ఎప్పటికీ గుర్తుండి పోతుంది. ఈ విషయాన్ని ఎప్పుడో గ్రహించిన పూర్వీకులు ప్రయోగాత్మకంగా చేసి సఫలీకృతులైనారు. నాటి నాటకాలు, వీధి భాగోతాలు, హరికథలు, బుర్రకథలు, ముఖ్యంగా మన పౌరాణికాలు, ప్రబంధాలు సామాన్య ప్రజలకు అతి సులువుగా అర్థమయ్యేటట్లు చేశారు. అలాంటి ప్రజానాడి తెలిసి తదనుగుణంగా సామెతలు, నుడికారాలు, లోకోక్తులను, జాతీ యాలను తన నాటక రచనలలో చొప్పించి, ఆయా పాత్రల ద్వారా సగటు ప్రేక్షకునికి ఎంతో అనుభూతిని అందచేసిన మహా రచయిత, మానవతా వాది, దాదాపు పాతిక వరకు నాటకాలను సృష్టించిన సంఘ సంస్కర్త, జాతీయ, అంతర్జాతీయ సాహితీ పండితుల మన్ననలను పొందిన మహనీయుడు చిలకమర్తి. చిలకమర్తి లక్ష్మీనరసింహం ( సెప్టెంబరు 26, 1867 - జూన్ 17, 1946) కవి, రచయిత, నాటక కర్త, పాత్రికేయుడు, సంఘ సంస్కరణ వాది, విద్యావేత్త. 19వ శతాబ్దం చివర, 20వ శతాబ్దం ఆరంభ కాలంలో తెలుగు సాహిత్యం అభివృద్ధికి, తెలుగు నాట ఆధునిక భావాల వికాసానికి పట్టుకొమ్మలైన వారిలో చిలకమర్తి ఒకరు. మహాకవి, కళాప్రపూర్ణ ఆయన బిరుదులు. ఇరవై రెండేళ్ళ వయస్సప్పుడు ఆయన రచించిన "గయోపాఖ్యానం" అనే నాటకం "ప్రతులు లక్ష"కి పైబడి అమ్ముడు పోవట మనేది తెలుగు సాహిత్య చరిత్రలో అరుదైన విషయం. లక్ష్మీ నరసింహం 1867 సెప్టెంబర్ 26 న పశ్చిమ గోదావరి జిల్లా, పెరవలి మండలము లోని ఖండవల్లి గ్రామములో ఒక బ్రాహ్మణ కుటుంబములో వెంకయ్య, రత్నమ్మ దంపతులకు జన్మించారు. ఆయన ప్రాథమిక విద్య వీరవాసరం, నరసాపురం పట్టణాలలో సాగింది. 1889లో రాజమండ్రి హైస్కూలులో పట్టం చేత పట్టుకొన్నారు. 1889 లో రాజమండ్రి ఆర్య పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా చేరారు. తరువాత ఇన్నీసు పేట స్కూలు లోనూ, మునిసిపల్ హైస్కూలు లోనూ విద్యాబోధన సాగించారు. తరువాత ఒక సంవత్సరం "సరస్వతి పత్రిక" సంపాదకునిగా పని చేశారు. ఆపై ఉద్యోగం విరమించి 1899లో హిందూ లోయర్ సెకండరీ స్కూల్ స్థాపించి 9 సంవత్సరాలు నడిపారు. తరువాత ఆ పాఠశాల వీరేశలింగం ఉన్నత పాఠశాలగా మార్చ బడింది. పాఠశాలలో ఉన్నపుడే పద్యాలు వ్రాయడం ప్రారంభించిన లక్ష్మీ నరసింహం ఎన్నో రచనలు చేశారు. "కీచక వధ" ఆయన మొదటి నాటకం. తరువాత ద్రౌపదీ పరిణయం, గయోపాఖ్యానం, శ్రీరామ జననం, సీతా కళ్యాణం, పారిజాతాపహరణం వంటి నాటికలు రచించారు. గయోపాఖ్యానం నాటకంలో "టంగుటూరి ప్రకాశం పంతులు అర్జునుడి వేషం" వేసేవారు. ఆయన వ్రాసిన నవలలలో రామచంద్ర విజయం, హేమలత, అహల్యాబాయి, సుధా శరచ్చంద్రము ముఖ్యమైనవి. సరస్వతి పత్రిక సంపాదకునిగా ఉన్నపుడు సౌందర్య తిలక, పార్వతీ పరిణయం వ్రాశారు. ఇంకా అనేక రచనలు చేశాడు.అటు తెనుగు సాహిత్య, నాటక రంగాలకు, ఇటు సంఘ సంస్కరణోద్యమానికి మహెూన్నత సేవలను అందించిన అపూర్వ వ్యక్తి కళా ప్రపూర్ణ చిలకమర్తి లక్ష్మీ నరసింహం. వీరు రచించిన "గయోపాఖ్యానం" నాటక పద్యాలు, "వందేళ్ళ" నుండి తెలుగు వారి నోట వినిపిస్తూ ఉన్నాయి. నాటక సమాజం ఉన్న ప్రతీ ఊరులోనూ ఈ నాటకాన్ని ప్రదర్శించారు. 1943 నాటికి లక్ష ప్రతులు (కాపీలు) అమ్ముడు పోయినాయి అంటే అది ఎంత గొప్ప రచనో చెప్పకనే తెలుస్తోంది.

1908లో ఒక ప్రెస్ స్థాపించారు. 1916 లో మనోరమ, పత్రిక అనే పత్రిక స్థాపించారు. దీని ద్వారా గణపతి, రాజరత్నము, రఘుకుల చరిత్ర (కాళిదాసు రచన రఘు వంశానికి అనువాదం), సిద్ధార్థ చరిత్ర వంటివి ప్రచురించారు. 21 అధ్యాయాల్లో రాసిన స్వీయ చరిత్రములో, ఆయన జీవిత కృషి మొత్తం వివరించ బడింది. బాల్యం, నర్సాపురంలో చదువు, రాజమండ్రిలో విద్యాభ్యాసం, ఉద్యోగం. గ్రంథరచన, నాటక సమాజం, వివాహం, మండల సభల్లో పాల్గొనడం, రామమోహన పాఠశాల ఏర్పాటు, నిర్వహణ, ఉన్నత పాఠశాల ప్రారంభం, కుటుంబ సమస్యలు, కష్టాలు, టంగుటూరి ప్రకాశం ఇంగ్లండ్ యాత్ర, హితకారిణి సమాజ స్థాపన, అచ్చు యంత్రాన్ని నెలకొల్పడం, భారత జాతీయ కాంగ్రెస్ సభకు హాజరవడం, పత్రికా సంపాదకత్వం, నిర్వహణ %-% యివన్నీ సవివరంగా రాశారు. చిలకమర్తి ఏకసంధాగ్రాహి మాత్రమే కాదు, అద్భుతమైన జ్ఞాపక శక్తి కలిగి, స్వీయ చరిత్రలో, తన జీవిత కాలంలో జరిగిన ఘటనలను, సూక్ష్మాంశాలతో సహా చిత్రించారు. చారిత్రక ఘటనలను సమతూకం తోనూ, వ్యక్తుల గూర్చి రాస్తున్నప్పుడు రాగద్వేషాల కతీతంగా, స్పష్టంగా, క్లుప్తంగా రాశాడు. నిత్యనైమిత్తకాల గూర్చి రాస్తున్నా, వాటినొక అంతర్ దృష్టితో పరికించారు. లక్ష్మీ నరసింహం మొదటి తరం సంఘ సంస్కర్త. 1909 లో సామాజికంగా వెనుక బడిన వర్గాలకోసం ఒక పాఠశాల (రామమోహన పాఠశాల) స్థాపించారు. నిమ్న జాతుల వారి గురించి ప్రత్యేకంగా ఒక పాఠశాలను స్థాపించిన ఘనత ఆంధ్ర దేశంలో చిలకమర్తి వారికి దక్కుతుంది. ఎందుకంటే అంతకు మునుపు ప్రభుత్వంచే నడుప బడుతున్న ఒకటి రెండు పాఠశాలలు తప్ప దళితుల కోసం ప్రత్యేకమైన పాఠశాలలను ఎవరూ స్థాపించ లేదు. కేవలం తన పుస్తకాల నుండి వచ్చిన రాబడితోనే, తన స్వంత ధనంతో ఆ రామమోహన పాఠశాలను 13 సంవత్సరాలు నడిపి హైయ్యర్ ఎలిమెంటరీ స్కూల్ గా చేసారు. బ్రహ్మసమాజం, హితకారిణీ సమాజం వంటి సంస్కరణ దృక్పథం గల సంఘాల కార్య కలాపాలలో పాలు పంచుకొన్నారు. దేశమాత అనే వారపత్రిక ద్వారా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా వ్యాసాలు వ్రాశారు. గాంధీజీ భారత రాజకీయ పటంలోకి రాక మునుపే హరిజన బాలులకు చదువు చెప్పేందుకు " రాజారామోహన రాయి పాఠశాలను " నడిపించి తనలో నిక్షిప్తమై ఉన్న సంస్కరణా భిమానాన్ని చాటి చెప్పారు. ఇన్ని సుగుణాల సమాహారం మన చిలకమర్తి లక్ష్మీనరసింహం. తనకు మార్గదర్శకుడైన వీరేశలింగం పంతులు గారితో కలసి, రాజమహేంద్ర వరంలో హితకారిణీ సంస్థ నడిపించారు. కనుచూపు కోల్పోయినా, పరిస్థితులకు ఎదురొడ్డి నిలచి, పోరాడి, జీవితాంతం తెలుగు సాహిత్య నాటక రంగాలకు, సాంఘిక సంస్కరణలకు తన జీవిత కాలం ధారపోశారు. ఓ సుప్రసిద్ధ నాటక కర్తగా, హాస్య రచయితగా, పద్య, గద్య రత్నాకరుడిగా, నవలా రచయితగా తన రచనలతో సామాజిక ప్రయోజనాన్ని ఆశించి సాధించారు. "గురజాడ వారి కన్యాశుల్కం, వేదం వారి ప్రతాప రుద్రీయం, శ్రీపాద గారి బొబ్బిలి యుద్ధం, చిలకమర్తి వారి గయోపాఖ్యానం" తెలుగు నాటక మణి రత్నాలు. అనేక తెలుగు పద్య, గద్య రచనలు కావించారు చిలకమర్తి. వీటిలో అత్యధికాధరణలు పొందినవి 'గయోపాఖ్యానం', 'గణపతి'. 1943లో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆయనను కళాప్రపూర్ణ పురస్కారంతో సత్కరించింది. 1946, జూన్ 17న లక్ష్మీనరసింహం మరణించారు.

## తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ తొలి మహిళ డ్రైవర్ గా సరిత నాయక్ కి శుభాకాంక్షలు

### పి.చంద్రిక ప్రసాద్ గౌడ్

### శేలింగంపల్లి కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు




తెలంగాణ ఆర్టీసీలో తొలిసారిగా మహిళా డ్రైవర్ వచ్చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం సీత్య తండాకు చెందిన సరిత విధుల్లోకి చేరారు. తొలి రోజు హైదరాబాద్ నుంచి మిర్యాలగూడకు బస్ నడపడం విశేషం.

ఆమెకు పలువురు మంత్రులతో పాటు ఆర్టీసీ అధికారులు అభినందనలు తెలిపారు.

దాదాపు ఐదేండ్ల పాటు ఆటోను నడిపిన తరువాత హైదరాబాద్ కు కారు డ్రైవింగ్, బస్సు డ్రైవింగ్ నేర్చుకున్నారు. ఈ క్రమంలోనే హెవీ వెహికిల్ డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్నారు.

దేశ రాజధాని ఢిల్లీ ఆర్.టి.సి.లో గత 10 సంవత్సరాలుగా విధులు నిర్వహించారు.

ఢిల్లీలోని సరోజినీ డిపోలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించారు. ఆమె సేవలకు గుర్తింపుగా 2018లో నాటి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా ప్రత్యేక పురస్కారం అందుకున్నారు.




మహిళా సాధికారత దిశగా తెలంగాణ సర్కార్ అడుగులు వేస్తూ కోటి మంది మహిళలను కూటీశ్వరులను చేస్తాన్నన మన ముఖ్యమంత్రి ఎస్‌హెచ్‌జీ గ్రూప్స్ కి బస్సులకు యజమానురాళ్లను చేయడమే కాకుండా ఈరోజు ఒక మహిళను మన రాష్ట్రంలో మొదటి ఆర్.టి.సి డ్రైవర్ గా అవకాశం ఇచ్చి మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానమే అని చాటిచెప్పిమ ఘనత మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిది.

మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షిస్తూ ముఖ్యమంత్రితోపాటు రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ ,మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కొనిఆడారు.

సరిత కి మన శేరిలింగంపల్లి మహిళలందరు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## ఆగని రేషన్ దందా

నిజామాబాద్, జూన్ 16, అక్రమ రేషన్ బియ్యం దందా కామారెడ్డి జిల్లాలోఆగడం లేదు. అక్రమార్కులు, రేషన్ డీలర్లు కొందరు కుమ్మక్కై రేషన్ దందా కొనసాగిస్తున్నారు. అక్రమ రేషన్ బియ్యం దందా నిర్వహించే వ్యాపారులకు మూడు నెలల రేషన్ ఒకేసారి రావడంతో వారికి వ్యాపారం కలిసి వచ్చింది.గతంలో నెల నెల రేషన్ బియ్యాన్ని సేకరించి అమ్మేసి ముఠా ఈసారి జూన్ నుంచి మూడు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ చేస్తుండడంతో రేషన్ డీలర్లకు, అక్రమ రేషన్ బియ్యం దందా నిర్వహించే ముఠాకు వ్యాపారం మరింత కలిసి వచ్చినట్లయినీది. రేషన్ షాప్ ల వద్ద బియ్యం సేకరణ చేపడుతున్నారు. ఒక్కరికి జూన్, జూలై, ఆగస్టు మూడు నెలల బియ్యం రావడంతో కొంతమంది తమకేందుకు అని రేషన్ బియ్యాన్ని రేషన్ డీలర్లకి అంటగడుతున్నారు.ఇదే అదను గా భావించి రేషన్ డీలర్ లు బియ్యం పంపిణీ చేసే చోటే ధర నిర్ణయించి కొనుగోలు చేస్తున్నారు. దొడ్డు బియ్యం పంపిణీ చేసినప్పుడు సాగిన దందా సన్న బియ్యం పంపిణీ కూడా దందాను కొనసాగిస్తున్నారు. మూడు నెలల బియ్యం ఒకే సారీ పంపిణీ చేస్తునీడడనీతో అక్రమ బియ్యం దందా కొనసాగించే వ్యాపారుల కు మరింత కలిసి వచ్చినట్లయినీ ది.గతంలో దొడ్డు బియ్యం అక్రమ దందా కొనసాగుతుందనే ఉద్దేశంతో ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తే ఆ సన్న బియ్యం కూడా ఆక్రమ ముగా కొనుగోలు చేస్తున్నారు. మిల్లర్లు మరికొందరు అక్రమ బియ్యం దందాను కొనసాగిస్తున్నారు. రేషన్ బియ్యం అమ్మేవారి సంఖ్య ఎక్కువ మొత్తంలో ఉండడంతో వారి వద్ద నుంచి మధ్య దళారులు కొనుగోలు చేసి రైస్ మిల్లర్లకు అమ్ముతున్నారు.నెలకు లక్షల్లో రేషన్ బియ్యం చేతులు మారుతుండగా ఈ నెలలో మరింత రేట్టింపు స్థాయిలో అక్రమ బియ్యం దందా ను కొన సాగిస్తున్నారు. రేషన్ అక్రమ బియ్యం దందా ఎదేచ్ఛగా కొనసాగుతున్న అధికారులకు ఫిర్యాదులు చేసిన నెలసరి మామూళ్లతో తమకు పట్టనట్లుగా విజిలెన్స్ రెవిన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుండడంతో మూడు పువ్వులు ఆరు కాయలు అనే సామెత లాగా అక్రమ రేషన్ బియ్యం దందా కొనసాగిస్తున్నారు. కామారెడ్డి జిల్లాలో 761 రేషన్ దుకాణాలు ఉండగా రేషన్ డీలర్లకు జూన్ మాసంలో మూడు నెలల బియ్యం కోట ఒకేసారి రావడంతో స్టాక్ ఉంచుకోలేక మధ్య దళారులకు అ క్రమంగా రేషన్ బియ్యాన్ని విక్రయిస్తున్నారు.రేషన్ అక్రమ బియ్యం దందాను అరికట్టాల్సిన రెవిన్యూ, పోలీస్, పౌర సరఫరాల శాఖల అధికారులకు నెలసరి మామూలు చెల్లించడం వల్లనే ఈ ఆక్రమ రేషన్ బియ్యం దందా కొనసాగిస్తున్నారు. కొంతమంది అధికారులు నామమాత్రపు తనిఖీలు చేసి మమ అనిపిస్తున్నారు. ఇటీవల కామారెడ్డి పట్టణంలో 500 క్వింటాల రేషన్ బియ్యం పట్టుబడడమే ఇందుకు నిదర్శనం.రేషన్ దందా వెనుక రైస్ మిల్లర్లు అక్రమ రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తూ దంపులు చేస్తున్నారు. మారుమూల గ్రామాలు అడ్డాలుగా చేసుకొని అక్రమ దంపులు చేసి రాత్రికి రాత్రి రేషన్ బియ్యం దందా కొనసాగిస్తున్నారురైస్ మిల్లర్లు ప్రభుత్వానికి అప్పగించాల్సిన బియ్యాన్ని గతంలో రేషన్ దొడ్డి బియ్యం రావడంతో రీసైక్లింగ్ చేయాల్సి వచ్చేది.

# రోజాకు వార్నింగ్ బెల్స్

## ఇక షోకు ప్యాక్ ప్

తిరుపతి, జూన్ 15, మాజీ మంత్రి ఆర్కే రోజా మళ్లీ రాజకీయంగా యాక్టివ్ అయ్యారు. నగరిలోనే కాకుండా ఆమె కూటమి ప్రభుత్వంపై పెద్దయెత్తున విమర్శలు చేస్తున్నారు. దీంతో ఆర్కే రోజాపై ఇప్పటికే నమోదయిన కేసులను పోలీసులు వేగంగా పరిశీలిస్తున్నారని సమాచారం. టీడీపీ నుంచి వైసీపీలోకి వచ్చిన ఆర్కే రోజా నగరి నియోజకవర్గంలో రెండు సార్లు విజయం సాధించారు. మూడోసారి మాత్రం 2024 ఎన్నికల్లో గాలి భాను ప్రకాష్ చేతిలో ఓటమి పాలయ్యారు. తర్వాత కొద్ది రోజులు రోజా మౌనంగానే ఉన్నారు. ఈ మధ్య కొన్ని బుల్లి తెర షోలలో కూడా ఆర్కే రోజా పాల్గొంటున్నారు. ఇదే సమయంలో వైసీపీకి వాయిస్ గా మారి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ లపై విమర్శలు చేస్తున్నారు. దీంతో ఆర్కే రోజా టీడీపీ హిట్ లిస్ట్ లో చేరిపోయారంటున్నారు.రోజా చేస్తున్న వ్యాఖ్యల పట్ల కూటమి సర్కార్ సీరియస్ గానే ఉందని తెలిసింది. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే ఆర్కే రోజాపై నమోదయిన కేసులను పరిశీలించాలని పోలీసులకు ఆదేశాలు పాలకుల నుంచి వెళ్లినట్లు తెలిసింది. మహిళ అయినంత మాత్రాన అవినీతి చేస్తే ఊరుకోవద్దని, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు వెళ్లడంతో ప్రస్తుతం ఆర్కే రోజా చుట్టూ ఉచ్చు బిగుసుకుంటున్నట్లు తెలిసింది. అందిన సమాచారం మేరకు ఆమెపై నమోదయిన కేసులను పరిశీలించి నోటీసులు ఇచ్చి విచారణకు కూడా పిలిచేందుకు పోలీసు అధికారులు సిద్ధమవుతున్నారని విశ్వసనీయంగా తెలుస్తోంది. ఆర్కే రోజా వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు తొలి రెండున్నరేళ్లు ఏపీఐఐసీ కార్పొరేషన్ ఛైర్మన్ గా పనిచేసి తర్వాత టూరిజం, క్రీడల శాఖ మంత్రిగా పదవి బాధ్యతలను చేపట్టారు. కార్పొరేషన్ ఛైర్మన్ గా ఆమె తీసుకున్న నిర్ణయాలు వివాదాలుగా ఉన్నాయని చెబుతున్నారు. అదే సమయంలో మంత్రిగా ఉన్న సమయంలో ఆడుదాం ఆంధ్ర పేరిట వైసీపీ ప్రభుత్వ హయంలో రాష్ట్రమంతటా క్రీడా సంబరాలను నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భారీగా నిధులు దుర్వినియోగం అయ్యాయని టీడీపీ నేతలు ఆరోపించారు. ఆడుదాం ఆంధ్రపేరిట వంద కోట్ల రూపాయల స్కామ్ జరిగిందని టీడీపీ నేతల సీఐడీ అధికారులకు ఫిర్యాదు కూడా చేశారుకూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే పాత్యా సంఘం, కబడ్డీ అసోసియేషన్ లు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై సీఐడీకి ఫిర్యాదు చేశాయి. వంద కోట్ల రూపాయల స్కాం జరిగిందని వారు ఆరోపించారు. ఆర్కే రోజా పై కేవలం ఇదే కాకుండా తిరుమలలో దర్శనం టిక్కెట్ల విషయంపై కూడా ఫిర్యాదులు చేసే అవకాశాలున్నాయి. ఆడుదాం ఆంధ్ర కేసులో బైరెడ్డి సిద్ధార్థరెడ్డి పేరు కూడా వినపడింది. పెద్దయెత్తున అవినీతి జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో సీఐడీ అధికారులు ఫైలు దుమ్ము దులుపుతున్నారని తెలిసింది. రెచ్చిపోతున్న రోజాను అడ్డుకట్ట వేయడానికి కేసు నమోదు చేసి విచారించడం మినహా మరొక మార్గం లేదని భావించి ఆ దిశగా చర్యలకు దిగుతున్నట్లు తెలిసింది. మరి ఆర్కే రోజా కేసులను తట్టుకుని ఎలా బయటపడతారన్నది చూడాల్సిందే.

# 20నే విశాఖకు మోడీ..



విశాఖపట్టణం, జూన్ 15, మోదీ విశాఖకు రానున్నారు. జూన్ 21వ తేదీన జరిగే యోగా వేడుకల్లో పాల్గొనేందుకు ఈనెల 20న విశాఖకు చేరుకుంటారు. ఆ రోజు విశాఖలోనే బస చేస్తారు. మరునాడు ఆర్కే బీచ్‌లో నిర్వహించే యోగా కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తర్వాత ఢిల్లీకి తిరుగు పయనమవుతారుప్రధానమంత్రి మోదీ విశాఖలో పర్యటించనున్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా? జూన్ 21న యోగా కార్యక్రమాల్లో పాల్గొనున్నారు. ఇందుకోసం జూన్ 20వ తేదీన విశాఖకు చేరుకోనున్నారు.జూన్ 20వ తేదీన భువనేశ్వర్ నుంచి విశాఖ చేరుకోనున్న ప్రధాని మోదీ? ఆ రోజు రాత్రి తూర్పు నౌకాదళ అతిథిగృహంలో బస చేయనున్నారు. మరునాడు ఉదయం 6.30 నుంచి 7.45 వరకు విశాఖలోని ఆర్కే బీచ్ లో జరిగే యోగా డేలో పాల్గొననున్నారు. రాష్ట్ర సీఎం చంద్రబాబు కూడా ఈ ఈవెంట్ లో భాగమవుతారు. మధ్యాహ్నం 12 గంటలకు ప్రధాని మోదీ తిరిగి ఢిల్లీకి వెళ్తారు.జూన్ 21 'యోగాంధ్ర' కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజును భారీ స్థాయిలో యోగా కార్యక్రమాలను చేపట్టనుంది. ఒక్క విశాఖలోనే ఒకే రోజు 5 లక్షల మంది యోగా చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆర్కే బీచ్ లో జరిగే కార్యక్రమంలో ప్రధాని మోదీతో పాటు సీఎం చంద్రబాబు, పలువురు మంత్రులు పాల్గొంటారు.మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మంది లక్ష కేంద్రాల్లో యోగా సాధన చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సృష్టించాలనే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం ఉంది. 25 లక్షల మందికి యోగా సర్టిఫికెట్లు అందజేయాలని భావిస్తోంది. ఇదే విషయాన్ని తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. లక్ష కేంద్రాల్లో యోగా సాధన చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు.యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా యోగా అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున కొనసాగిస్తున్నారు. విశాఖపట్నంలోని ఆర్‌కె బీచ్ నుండి భీమిలి బీచ్ వరకు జరిగే యోగా ప్రదర్శనలో భారీ ఎత్తున ప్రజలు భాగస్వాములవుతారని అధికారులు భావిస్తున్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగమయ్యేందుకు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. ఎనీఐజీనిటప్త్రతీజీ.జీజూ.ఐనీల.తిని వెబ్ సైట్ లోకి వెళ్లి ప్రాసెస్ పూర్తి చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోగా ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో ఒకేసారి 5 లక్షల మంది యోగా చేయడానికి వీలుగా? వేదికను సిద్ధం చేస్తున్నారు. ఉదయం 6:30 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుంది. అనేక ప్రముఖ యోగా గురువులు, యోగా అభ్యాసకులు వస్తారు. దీనితో పాటు 1000 యోగా పార్కులు నిర్మించాలని ప్రభుత్వం యోచిస్తోంది. యోగా దినోత్సవం సందర్భంగా 45 నిమిషాల ప్రోటోకాల్‌లో దాదాపు 20 ఆసనాలు ప్రధానమంత్రి చేస్తారు.

ఇవి మొదటిసారి యోగా చేసేవారు కూడా సులభంగా చేయగలిగే ఆసనాలుఈ కార్యక్రమంపై కేంద్ర మంత్రి ప్రతాప్ రావు జాధవ్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈసారి యోగా దినోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన అన్నారు. ప్రధాన కార్యక్రమం ఈసారి విశాఖపట్నంలో జరుగుతుంది. 5 లక్షల మందికిపైగా పాల్గొంటారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. అనేక దేశాల ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

# నాగాలమ్మ గుడి కూల్చివేతపై రచ్చ...

తిరుపతి, జూన్ 16, :ప్రజల సెంటిమెంట్ పై కొడితే రియాక్షన్ ఎలా ఉంటుందో చూపించారు. తాము భక్తితో కొలిచే ఆలయాన్ని తొలగించే ప్రయత్నం చేయగా ఓ టిడిపి నేతతో పాటు ఆయన అనుచరులను గ్రామస్తులు చితక్కొట్టారు. వెంటాడి, వెంబడించి మరి దాడి చేశారు. చివరకు పోలీసులు వచ్చి వారిని రక్షించాల్సిన పరిస్థితి వచ్చింది. భూ వివాదం నేపథ్యంలోనే ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. తిరుపతిలో జరిగిన ఈ ఘటనపై సోషల్ మీడియాలో విపరీతంగా ప్రచారం నడుస్తోంది. అందుకు సంబంధించి వీడియోలు వైరల్ అవుతున్నాయి.తిరుపతి రూరల్(మండలం దామినేడులో ఓ స్థలం విషయంలో వివాదం నడుస్తోంది. దీనిపై స్థానిక టిడిపి నేత కృష్ణమూర్తి నాయుడు కు గ్రామస్తులతో పంచాయితీ నడుస్తున్నట్లు సమాచారం. అయితే కృష్ణమూర్తి నాయుడు తో పాటు ఆయన అనుచరులు ఒక్కసారిగా వచ్చి ఆ స్థలంలో ఉన్న ఆలయాన్ని తొలగించే ప్రయత్నం చేశారు. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన గ్రామస్తులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. కానీ కృష్ణమూర్తి వర్గం తిరగబడడంతో ఒక్కసారిగా గ్రామస్తులు సైతం మూకుమ్మడి దాడి చేశారు. ఇరు వర్గాల మధ్య కర్రలు, రాళ్లతో పరస్పర దాడులు జరిగాయి. పోలీసులు రంగ ప్రవేశం చేశారు. గ్రామస్తులను అడ్డుకున్నారు. కృష్ణమూర్తి నాయుడుతో పాటు ఆయన అనుచరులను తిరుచానూరు పోలీస్ స్టేషన్ కు తరలించారు. గత కొద్దిరోజులుగా ఈ స్థలం వివాదం నలుగుతోంది. ఈ తరుణంలోనే ఈ ఘటన జరిగినట్లు సమాచారం.మరోవైపు ఈ ఘటనపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విపరీతంగా ప్రచారం చేస్తోంది. తెలుగుదేశం కూటమి హయాంలో జరుగుతున్న అరాచకం అంటూ ఈ వీడియోను సర్క్యులేట్ చేస్తోంది. దీంతో ఇది వైరల్ అంశం గా మారిపోయింది. అయితే టిడిపి శ్రేణులు దీనిని తప్పుపడుతున్నాయి. భూ వివాదాన్ని తీసుకొచ్చి రాజకీయం చేస్తున్నారని మండిపడుతున్నాయి. కాగా టిడిపి నేతల ఆదేశాలతో కృష్ణమూర్తి నాయుడుతో పాటు ఆయన అనుచరులపై కేసు నమోదైనట్లు తెలుస్తోంది.

## కుప్పడం పట్టుకు జాతీయ అవార్డు

గుంటూరు, జూన్ 15,బాపట్ల జిల్లాలోని చీరాలకు ప్రత్యేకమైన. "కుప్పడం పట్టు చీరల'కు జాతీయ అవార్డు లభించింది. ఒకే జిల్లా ఒకే ఉత్పత్తి (ఒడిఒపి)కింద కుప్పడం పట్టు చీరకు జాతీయ అవార్డును ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. జులై నెల 14వ తేదీన న్యూ ఢిల్లీలోని ప్రగతి మైదానం భారత్ మండపంలో జాతీయ అవార్డుల ప్రదానోత్సవం జరుగునుందని ఆ ఉత్తర్వులలో పేర్కొంది. చీరాల కుప్పడం పట్టు చీరకు ప్రకటించిన జాతీయ అవార్డును బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళిఅందుకోనున్నారుసంప్రదాయ మగ్గాలపై నేతన్నలు నేసిన చీరాల కుప్పడం చీరలకు మార్కెట్‌లో ఇప్పటికే కొంత డిమాండ్ ఉంది. కేంద్ర ప్రభుత్వం తాజాగా జాతీయ అవార్డు ప్రకటించడంతో మరింత ప్రాచుర్యం పొందనుంది. దీంతో చేనేతల కష్టం ఇక ఫలించనుంది. జాతీయ మార్కెట్ లోనూ కుప్పడం చీరలు ప్రత్యేకతను సంతరించుకోనుంది. కేంద్ర ప్రభుత్వం ప్రకటనతో చీరాల పట్టు వస్త్రాల వ్యాపారుల్లో ఆనందం నెలకొంది.చీరాలలో మాత్రమే దొరికే కుప్పడం పట్టు వస్త్రాలకు తనదైన ప్రత్యేకత ఉంది. వీటిని మగ్గాలపై మాత్రమే నేస్తారు. ఎంతో నాణ్యతగా కలర్ ఫుల్ గా ఉండే కుప్పడం పట్టు చీరలు లైట్ వెయిట్ గా ఉంటాయి. అందుకే వీటిని ధరించడానికి మహిళలు ఉత్సాహపడుతుంటారు. అయితే రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల్లో ఉండే ఉప్పాడ, ధర్మవరం లాంటి పట్టు వస్త్రాలతో పోలిస్తే కుప్పడం పట్టుకు ఇంతవరకు పాపులర్ కి అంతగా లభించలేదు. దానికోసం జిల్లా కలెక్టర్ ప్రత్యేకమైన చర్యలు చేపట్టారు. జనవరి 9న జరిగిన కేంద్ర బృంద పర్యటనలో ప్రత్యేకంగా కొప్పడం పట్టు వస్త్రాలతో ఒక చిన్న సైజు ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేశారు. కలెక్టరేట్లో జరిగిన ఈ కార్యక్రమంలో కుప్పడం పట్టు వ్యాపారస్తులు రకరకాల చీరలను ప్రదర్శించారు. కుప్పడం పట్టు క్వాలిటీ స్పెషాలిటీలతో సంతృప్తి చెందిన కేంద్ర బృందం ఇప్పుడు జాతీయ అవార్డుకు కుప్పం పట్టును సిఫార్సు చేసింది. దేశ వ్యాప్తంగా కుప్పడం పట్టు పాపులారిటీకి ఈ అవార్డు దోహదపడుతుందని బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఆనందం వ్యక్తం చేశారు.

# తోతాపురి మామిడి పంచాయితీ...

తిరుపతి, జూన్ 15, తోతాపురి ' మామిడి పండు.. 'హ' షేపులో ఆకర్షణీయం గా ఉండే ఈ రకం మామిడిని "కలెక్టర్ మామిడి " అని ఆంధ్రా ప్రాతంలో పిలుస్తారు. నార్త్‌లో బాగా ఫేమస్ అయిన ఈ పండు ఏపీలో రాయలసీమలో ముఖ్యంగా చిత్తూరులో ఎక్కువగా సాగులో ఉంది. ఆంధ్రా ప్రాంతంలో దీన్ని పెద్దగా తినరు. అక్కడ ఎక్కువగా బంగినపల్లి, రసాలు, పంచదార కల్తీ, పండూరు రకాలకు డిమాండ్. అయితే "కలెక్టర్ కాయ' రకం మామిడిని మ్యాంగో పల్ప్ (గుజ్జు ) తయారు చేయడంలో ఎక్కువగా వాడతారు. ఎక్కువకాలం నిలువ ఉండడంతపాటు గుజ్జు ఎక్కువగా ఉండడంతో 'తోతాపురి "ని ప్రాసెస్ చేసి ఎక్స్పోర్ట్ చేస్తూ ఉంటారు. అయితే ఇప్పుడు ఈ "తోతాపురి" మామిడి ఏకంగా మూడు రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టింది. ఆంధ్రా, కర్ణాటకతోపాటు తమిళనాడు మామిడి రైతులు, ప్రాసెసింగ్ వ్యాపారుల మధ్య ఇది వివాదం రేపింది. చివరకు ఇతర రాష్ట్రాల నుంచి ఏపీకి " తోతాపురి " మామిడి దిగుమతులను అధికారుల నిషేదించడంతో ఇది ప్రభుత్వాల స్థాయిలో వివాదం రేపే స్థాయికి చేరిపోయింది.ఏపీలోని కృష్ణా జిల్లాతో సమానంగా మామిడి సాగులో పోటీ పడేది చిత్తూరు జిల్లా. చిత్తూరు జిల్లాలో మామిడి గుజ్జు తీసి ఎగుమతి చేసే పరిశ్రమలు 47 ఉన్నాయి. వీటిలో చాలా వరకూ 2014-19 మధ్య కాలం లో తెరిచినవే. ఈ సీజన్‌లో వాటిలో 16 పరిశ్రమలను ఓపెన్ చేసి మామిడి గుజ్జు తయారుచేస్తున్నారు. దీనికోసం జిల్లా రైతుల నుంచి మామిడి పళ్ళను సేకరించడం మొదలు పెట్టారు. అయితే రైతులు కేజీ "తోతాపురి' మామిడి పళ్లకి కనీసం 12 రూపాయల మద్దతు ధర డిమాండ్ డిమాండ్ చేయడంతో ప్రభుత్వం వారికి పరిశ్రమలు 8 రూపాయలు ప్రభుత్వం తరపున 4 రూపాయలు కలిపి 12 రూపాయలు అందేలా నిర్ణయం తీసుకుంది. దీనిపై మామిడి గుజ్జు పరిశ్రమల యజమానులు అడ్డు చెప్పారు. ఓపెన్ మార్కెట్ లో "తోతా పురి " మామిడి రేటు కేజీ 5 రూపాయల కంటే ఎక్కువ లేదు. అలాంటప్పుడు తాము 8 రూపాయల చొప్పున ఎందుకు ఇవ్వాలనేది వారి అభ్యంతరం. పైపెచ్చు ఆంధ్రా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దులో ఉండే "గుడిపాల " మండలం ద్వారా ఏపీలోకి పక్క రాష్ట్రాల రైతులు తమ మామిడిపండ్లను తక్కువ రేటుకే చిత్తూరులోని పరిశ్రమలకు తరలిస్తున్నారు. దీనికి చిత్తూరు జిల్లా మామిడి రైతులు అడ్డు చెప్పడంతో చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా లోని పరిశ్రమ లు వేరే రాష్ట్రాల నుంచి మామిడి కొనకుండా పరిశ్రమలను ఆదేశించారు. పైగా షిఫ్టింగ్ పద్దతిలో పరిశ్రమల వద్ద ఉద్యోగులకు డ్యూటీ లు వేసి మామిడి పళ్ళని అమ్మడానికి వచ్చే రైతుల ఆధార్ కార్డులు, పాస్ బుక్ జిరాక్స్ లు, ఈ క్రాప్ బుకింగ్ వివరాలు, రాయితీ నమోదు వివరాలు చెక్ చేస్తున్నారు. స్థానిక రైతుల మంచి కోసమే ఈ ఆంక్షలు తెచ్చినట్టు అధికారులు చెబుతున్నారు.అయితే ఈ పరిణామంపై పక్క రాష్ట్రాలైన తమిళనాడు కర్ణాటక అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ఈ నిర్ణయంపై మరోసారి ఆలోచించాలని ఏపీ సీఎం చంద్రబాబుకు లేఖ రాశారు. ఇతర జిల్లాల్లో లేని ఆంక్షలు ఒక్క చిత్తూరులోని ఎందుకు అని ఆయన లేఖలో అడిగారు. ఇక కర్ణాటక చీఫ్ సెక్రటరీ శాలిని రాజనీష్ కూడా ఏపీ చీఫ్ సెక్రటరీకి లేఖ రాస్తూ నిర్ణయం " చిరకాల సెంటిమెంట్" లను దెబ్బతీసేలా ఉందని పేర్కొన్నట్టు తెలుస్తోంది. కోలార్ లోని మూడు గుజ్జు పరిశ్రమలు, తుముకూరు దగ్గర మరో పరిశ్రమ తెరవని కారణం వల్లనే వారు చిత్తూరు జిల్లాలోని గుజ్జు పరిశ్రమలకు తమ మామిడిపళ్ళను పంపించే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడు చిత్తూరు జిల్లాలో అలా పక్క రాష్ట్రం నుంచి వచ్చే మామిడిపండ్లపై బ్యాన్ విధించడం తో అక్కడ వివాదం రాజుకుంది. ఏషియాలోనే అతిపెద్ద టమాట మార్కెట్ లు తమిళనాడులోని కోయంబేడు, చిత్తూరులోని మదనపల్లి, కర్ణాటకలోని కోలార్ లలో ఉన్నాయి. ఇప్పుడు ఇలా పక్క రాష్ట్రం నుంచి వచ్చే మామిడి పళ్ళపై చిత్తూరు జిల్లాలో బ్యాన్ విధిస్తే రేపు దీని ప్రభావం జిల్లాలోని టమాట రైతులపై పడే ప్రభావం ఉందని వ్యాపారులు గుర్తు చేస్తున్నారు. మరి ఈ వివాదం రానున్న రోజుల్లో మరెన్ని పరిణామాలకు దారితీస్తుందో చూడాలి.

# అందుబాటులోకి మిర్చి విత్తనాలు

గుంటూరు, జూన్ 15, ప్రాంతీయ ఉద్యాన పరిశోధనా సంస్థ లాం ఫారంలో జూన్ నెల 16 వ తేది (సోమవారం) నుంచి ఎల్.సి ఎ?625, ఎల్.సి ఎ?657, ఎల్.సి.ఎ-643 మిరప రకాల ఫౌండేషన్ విత్తనం అమ్మనున్నట్లు ప్రాంతీయ ఉద్యాన పరిశోధనా స్థానం అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్. సి. వెంకట రమణ తెలియజేశారు. ఎల్. సి ఎ?643 రకం: పచ్చిమిర్చికి, ఎండు మిర్చికి అనువైన రకము. కాయలు లేత ఆకుపచ్చ రంగులో పొడవుగా (13-14 సెం.మీ) ఆకర్షణీయంగా ఉంటాయి. కాయలు ఎండిన తరువాత కొంచెం ముడత కలిగి ఆకర్షణీయమైన ఎరుపు రంగు కలిగి, బ్యాడగి రకం వలె ఉంటాయి. బాగా బెట్టను తట్టుకొంటుంది, కొంతవరకు జెమిని వైరస్ ను కూడా తట్టుకొంటుంది. అంతే కాక నల్లతామర పురుగు ఉధృతి ఉన్న కూడా కొద్ది పాటి పురుగు మందుల పిచికారితో, అధిక దిగుబడినివ్వ కలిగిన రకము. ఎల్.సి ఎ?625 రకం: ఎండు మిరపకు అనువైన ఈ రకం, మొక్కలు బలిష్టమైన కొమ్మలతో ఎత్తుగా పెరుగుతాయి. కణుపులు దగ్గరగా ఉండి, కాపు చిక్కగా ఉంటుంది. ప్రధాన పొలంలో నేరుగా ఎద పెట్టడానికి మిక్కిలి అనువైన రకం. కాయలు సన్నగా, మధ్యస్థ పొడవుతో (8-10 సెం. మీ ) ఉంటాయి. తేజ రకాన్ని పోలి ఉంటాయి. పచ్చి కాయలు ముదురు ఆకుపచ్చ రంగులో ఉంటాయి. సూటి రకాలలో కెల్లా అధిక ఘాటు (45000?50000 ఎస్.హెచ్.యు) మంచి ఆకర్షణీయమైన ఎరుపు రంగు (60-65 ఎ.ఎస్.టి.ఏ) కలిగిన రకం. కాయ తోలు పలచగా ఉండి, అధిక ఘాటు వలన కాయకుళ్ళు తెగులును కొంతవరకు తట్టుకొని, తాలు కాయలు చాలా తక్కువగా వస్తాయి.ఎల్. సి ఎ?657 రకం: తొలకరి తరువాత నేరుగా ఎద పెట్టుకోవడానికి అనువైన జెమిని వైరస్ ను తట్టుకునే రకం. మొక్కలు ఎత్తుగా, దృఢమైన కాండంతో నిటారైన కొమ్మలు కలిగి, బలమైన వేరు వ్యవస్థను కలిగి ఉంటాయి. కాయలు పొడవుగా (11-12 సెం.మీ), ముదురు ఆకుపచ్చ రంగులో ఉండి పండినప్పుడు ముదురు ఎరుపు రంగుతో తెల్లటి తొడిమ కలిగి ఆకర్షణీయంగా ఉంటాయి. కాయలు అధిక ఘాటు (50,000-55,000 ఎస్.హెచ్.యు), మంచి రంగును కలిగి ఉంటాయి. అధిక బెట్టను తట్టుకునే రకం. విత్తనాలు కొనదలచిన రైతులు నేరుగా ప్రాంతీయ ఉద్యాన పరిశోధనా సంస్థ లాం ఫారంలో, ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల లోపు విత్తనాలు అందిస్తారు. అయితే స్టాక్ ఉన్నంత వరకు మాత్రమే పంపిణీ చేస్తారు. రెండో శనివారం, ప్రతి ఆదివారం పంపిణీకి సెలవు ప్రకటించారు. కిలో విత్తనాల ధర 1,200 రూపాయలుగా నిర్ధారించారు. ప్రాంతీయ ఉద్యాన పరిశోధనా సంస్థ అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్. సి. వెంకట రమణ మాట్లాడుతూ, పైన తెలియజేసిన మిరప విత్తనాలు కేవలం ప్రాంతీయ ఉద్యాన పరిశోధనా స్థానం, లాం ఫారం నందు మాత్రమే పొందగలరని, అవే పేర్లతో బయట ఎవరైనా ఈ విత్తనాలు అమ్మజూపినట్లైతే రైతులు వాటిని ఖరీదు చేసి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. దీని కోసం 99898 09554 / 9440592982 ఫోన్ నెంబర్లను సంప్రదించి అనుమానాలు నివృత్తి చేసుకోవాలని సూచించారు.

# రాజధాని స్టాండ్ మారలేదా...

## వైసీపీలో మళ్లీ చర్చ

విజయవాడ, జూన్ 16,వైసీపీ అధినేత జగన్ తన నిర్ణయాన్ని మార్చుకుంటారా? అంటే లేదనే తెలుస్తుంది. రాష్ట్రం మరోసారి విభజన కాకుండా ఉండాలంటే మూడు రాజధానులు అవసరమని ఇప్పటికీ జగన్ నమ్ముతున్నారు. గత ఎన్నికలకు మూడు రాజధానుల నినాదంతోనే వైఎస్ జగన్ వెళ్లారు. అయితే మూడు ప్రాంతాల ప్రజలు జగన్ పార్టీని ఆదరించలేదు. దీంతో రాజధాని అమరావతి అంశం మూడు ప్రాంతాల్లో పనిచేసిందని వైసీపీ నేతలు కూడా నమ్ముతున్నారు. ముఖ్యంగా కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి, ప్రకాశం జిల్లాలకు చెందిన వైసీపీ నేతలు అమరావతిని రాజధానిగా కొనసాగిస్తే గెలిచే వారమని చెబుతున్నారు. మాజీ మంత్రి జోగి రమేష్ వంటి వారయితే మూడు రాజధానుల కథ ముగిసిందన్నట్లుగా మాట్లాడారు. అయితే గత ఎన్నికల్లో వైసీపీ దారుణంగా దెబ్బతినడానికి అమరావతి కారణం కాదని జగన్ అభిప్రాయపడుతున్నట్లు సమాచారం. అమరావతి రాజధాని అంశమే ప్రధానంగా మారితే ఇటు రాయలసీమ, అటు ఉత్తరాంధ్రలో ఎందుకు ఊడ్చుకుపోతామని ఎదురు ప్రశ్నిస్తున్నారట. అసలు గత ఎన్నికలలో ఓటమికి అమరావతి కారణం మాత్రం కాదని, ఓట్ల శాతం ఒక్కసారిగా పెరగడంతో పాటు ఈవీఎంల వల్లనేనని జగన్ ఇప్పటికీ అభిప్రాయపడుతున్నారని తెలిసింది. చంద్రబాబు నాయుడు కేవలం అమరావతి రాజధానికి మాత్రమే నిధులు ఖర్చు చేయడంతో పాటు సంక్షేమ పథకాలను కూడా అమలు చేయకపోవడం, ఇచ్చిన హామీలు కూడా అందచేయకపోవడం తమకు కలసి వస్తుందని అంటున్నారట. రాజధానిలో వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడమే కాకుండా, అక్కడ దశల వారీగా అభివృద్ధి చేయాల్సిన సమయంలో ఒక్కసారి అప్పులు చేసి నిధులు కుమ్మరించడాన్ని కూడా ఇతర ప్రాంతాల ప్రజలు తప్పుపడుతున్నారని జగన్ సీనియర్ నేతల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలిసింది. అందుకే వెన్నుపోటు దినం పిలుపు నిస్తే రాష్ట్రం నలుమూలల ఉత్తరాంధ్ర, రాయలసీమలోని అన్ని ప్రాంతాల్లో కార్యకర్తలు, ప్రజలు వెల్లువెత్తడానికి కూడా కారణం ప్రభుత్వం పెల్లుబుకుతున్న అసంతృప్తి మాత్రమేనని అంటున్నారట. వచ్చే ఎన్నికల్లో కూడా అమరావతి రాజధాని అని మ్యానిఫేస్టోలో పెట్టే అవకాశం మాత్రం కనిపించడం లేదు. అయితే అదే సమయంలో రాజధాని ప్రస్తావన లేకుండానే ఎన్నికలకు వెళ్లడం మంచిదన్న అభిప్రాయంలో ఉన్నారని తెలిసింది... రాజధాని అమరావతి నిర్మాణ పనులు ఎన్ని నిధులు వెచ్చించినా నాలుగేళ్లలో పనులు పూర్తి కావని, అయితే కొన్ని కీలక సంస్థలను మాత్రం ఇతర ప్రాంతాలకు తరలించడంతో పాటు రాజధానికి మరో నలభై వేల ఎకరాలను సేకరించడం కూడా అనవసరమన్న అభిప్రాయంలో వైఎస్ జగన్ ఉన్నారని చెబుతున్నారు. రాజధాని అంశంపై ఎవరూ మాట్లాడవద్దని కూడా సీనియర్ నేతలకు జగన్ సూచించినట్లు తెలిసింది. దీనిపై పార్టీ స్టాండ్ తాను మాత్రమే ప్రకటిస్తానని, అది అందరికీ ఆమోదయోగ్యంగానే ఉంటుందని చెబుతున్నారు. అంతే తప్ప ఇప్పుడు ప్రచారం జరుగుతున్నట్లు మూడు రాజధానుల నుంచి వెనక్కు మళ్లారని మాత్రం అనుకోవద్దని కూడా జగన్ చెబుతుండటం విశేషం.

## భారీ వర్షాల కారణంగా పంబ నది స్నానాలపై తాత్కాలిక నిషేధం

తిరువనంతపురంభారీ వర్షాల కారణంగా శబరిమల సన్నిధానం మరియు పంబ వద్ద పంబ నదిలో స్నానం చేయడాన్ని అధికారులు తాత్కాలికంగా నిషేధించారు. నీటి మట్టాలు పెరిగిన నేపథ్యంలో భద్రతా చర్యగా జిల్లా కలెక్టర్ ఈ నిషేధాన్ని పరిమితిని ప్రకటించారు, యాత్రికులు పంబ త్రివేణి వద్ద స్నానం చేయడం లేదా నదిలోకి ప్రవేశించవద్దని పేర్కొన్నారు.పంబ త్రివేణి వద్ద వాహనాల పార్కింగ్ కూడా తాత్కాలికంగా పరిమితం చేశారు. పంబ - సన్నిధానం మార్గంలో భారీ కురుస్తుండడంతో శబరిమల ఆలయానికి వస్తున్న యాత్రికులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# మరో ఏడాది పాటు ఆధార్ అప్ డేట్ ఫ్రీ

ముంబై, జూన్ 16, (న్యూస్ పల్స్) భారతదేశంలో నివసించడానికి, ప్రజలు అనేక పత్రాలను కలిగి ఉండాలి. ఈ పత్రాల గురించి మాట్లాడుకుంటే, వాటిలో రేషన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్ట్, పాన్ కార్డ్, ఆధార్ కార్డ్ వంటి పత్రాలు ఉన్నాయి. వీటన్నింటిలో తప్పనిసరిగా ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డ్ ఉండాల్సిందే. ఈ ఆధార్ వల్ల ప్రజలు చాలా పనులు చేయించుకుంటారు. ఏ పనిలో అయినా సరే ఆధార్ ను అడుగుతుంటారు అధికారులు. చిన్న చిన్న పనులకు కూడా ఈ ఆధార్ ను ఇవ్వాల్సి వస్తుంది. ఇక చాలా మందికి లేదు ఈ ఆధార్. కొందరు మాత్రం ఆధార్ అప్డేట్ చేయించుకోలేదు. అయితే ఇప్పుడు మీరు ఆధార్ అప్డేట్ చేయించుకునే అవకాశం వచ్చింది.భారతదేశంలో దాదాపు ప్రతి పనికీ ఇప్పుడు ఆధార్ కార్డు తప్పనిసరి. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందడం నుంచి పాఠశాల లేదా కళాశాలలో అడ్మిషన్ పొందడం వరకు, మీకు ఆధార్ కార్డు అవసరం. అది లేకుండా, చాలా పనులు నిలిచిపోతాయి. మీరు చాలా సంవత్సరాల క్రితం మీ ఆధార్ కార్డును తయారు చేసుకుని, అప్పటి నుంచి దానిలోని ఏ సమాచారాన్ని అప్డేట్ చేయించుకోకపోతే, దాన్ని మళ్ళీ తనిఖీ చేయాల్సిన సమయం ఆసన్నమైంది.అనేక ప్రభుత్వ పథకాలు, సేవల ప్రయోజనాలను పొందడానికి, మీ ఆధార్ వివరాలు సరిగ్గా ఉండాలి. అప్డేట్ చేయించి ఉండాలి.జఎఆంఎ అంటే భారత వి శిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ఎప్పటికప్పుడు ఆధార్ నవీకరణకోసం కొత్త సౌకర్యాలను ప్రవేశపెడుతుంది. ఈ సౌకర్యాలలో ఒకటి మీరు చిరునామా రుజువు వంటి మీ పత్రాలను ఉచితంగా అప్డేట్ చేయించుకోవచ్చు. కానీ చాలా మంది దీనిపై దృష్టి పెట్టరు. ఇక ఆధార్‌ను అప్‌డేట్ చేసుకోవడానికి జఎఆంఎ ఉచిత అవకాశాన్ని అందిస్తోంది. గతంలో దీనికి గడువు జూన్ 14, 2025గా నిర్ణయించారు. ఇప్పుడు దానిని మార్చారు. ఇప్పుడు ప్రజలకు మరో సంవత్సరం సమయం ఇస్తున్నారు.మీరు మీ ఆధార్ కార్డును ఇప్పుడు ఫ్రీగా జూన్ 14, 2026 వరకు అప్‌డేట్ చేసుకోవచ్చు. అయితే ఎక్కువ మంది ఆధార్ అప్డేడ్ చేయించుకోవాలని ఈ నిర్ణయం తీసుకుంది జఎఆంఎ. మీరు మీ ఆధార్ ను అప్డేడ్ చేయించుకోవాలి అనుకుంటే నా ఆధార్ పోర్టల్ ష్ట్రబిబిజూబ://ఎఎజీజీటష్ట్రజీజీతీ.బీతిటజీతి.ఇనీల.తిని ని సందర్శించడం ద్వారా చేయవచ్చు. కానీ మీరు ఆధార్ సేవా కేంద్రానికి వెళ్లి అప్‌డేట్ పొందితే, మీరు అక్కడ రుసుము చెల్లించాలి. కానీ ఈ సేవ పోర్టల్‌లో ఉచితంగానే మీరు చేసుకునే అవకాశం వచ్చింది.

# తల్లికి వందనం రికార్డ్...

నెల్లూరు, జూన్ 16, ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం.. ఎన్నికల వేళ హామీ ఇచ్చినట్లుగానే సూపర్ సిక్స్‌లో ప్రకటించిన పథకాలను అమలు చేస్తోంది. దీనిలో భాగంగా ఇప్పటికే తల్లికి వందనం పథకాన్ని ప్రారంభించి.. అర్హుల ఖాతాలో నిధులు జమ చేసింది. ఈపథకం కింద కుటుంబంలో ఎంత మంది అర్హులుంటే వారందరికి తల్లికి వందనం అమలు చేసింది. స్కూళ్లు తెరిచిన రోజున అనగా జూన్ 12నే దీన్ని ప్రారంభించగా.. సాంకేతిక కారణాల వల్ల ఒక్క రోజు ఆలస్యమైంది. దాదాపుగా లబ్ధిదారులందరి ఖాతాలో తల్లికి వందనం నిధులు జమ అయినట్లు తెలుస్తోంది. ఈక్రమంలో మంత్రి గొట్టిపాటి రవి తల్లికి వందనం పథకంపై కీలక వ్యాఖ్యలు చేశారు.గత ప్రభుత్వ హయాంలో రంగులు, బొమ్మల పిచ్చితో విద్యా వ్యవస్థను పూర్తిగా నాశనం చేశారని గొట్టిపాటి రవి ఆరోపించారు. కానీ కూటమి ప్రబుత్వం మాత్రం విద్యార్థుల భవిష్యత్తు, టీచర్ల నియామకంపై దృష్టి సారించిందని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే స్టూడెంట్స్‌కి మధ్యాహ్న భోజనంలో భాగంగా సన్నబియ్యం వడ్డించే కార్యక్రమాన్ని కూడా ప్రారంభించింది. దీనిపై విద్యార్థులు,తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం పథకం సరికొత్త రికార్డులు క్రియేట్ చేస్తోంది. దీనిలో భాగంగా కూటమి ప్రభుత్వం.. ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు.. ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్స్,కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు రూ.13 వేలు అందిస్తోంది. విద్యార్థుల తల్లుల బ్యాంక్ ఖాతాల్లోకి డబ్బులు జమ అవుతున్నాయి. తల్లికి వందనం ద్వారా ఒక్కొక్కరికీ రూ.15000 చొప్పున సాయం చేస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం.. పాఠశాలల అభివృద్ధికి అని చెప్పి.. ఈమొత్తం నుంచి రూ.2000 కట్ చేసి.. రూ.13000 విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నారు.ఇక అధిక సంతానం ఉన్న వారి ఖాతాల్లో భారీ ఎత్తున డబ్బులు జమ అయ్యాయి. అన్నమయ్య జిల్లాలోని ఓ కుటుంబానికి తల్లికి వందనం కింద ఏకంగా రూ.1.56 లక్షలు అకౌంట్లలోకి పడ్డాయి. లబ్ధిదారులది ఉమ్మడి కుటుంబం కావడం.. ఫ్యామిలిలో 12 మంది పిల్లలు ఉండటంతో ఇంత భారీ మొత్తంలో నిధులు జమ అయ్యాయి.

ఒకే తల్లికి అంత మంది పిల్లలా

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన తల్లికి వందనం పథకం అమల్లో.. అక్కడక్కడా పొరపాట్లు జరిగినట్లు తెలుస్తోంది. తల్లికి వందనం పథకం కింద అర్హులైన విద్యార్థులకు ఏటా రూ.15000 అందిస్తామని ఎన్నికల సమయంలో టీడీపీ కూటమి హామీ ఇచ్చింది. ఇక ఇచ్చిన మాట ప్రకారమే ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ తల్లికి వందనం పథకం అమలు ప్రారంభించింది. జూన్ 12వ తేదీ తల్లికి వందనం నిధులు విడుదల చేశారు. జూన్ 13 నుంచి అర్హులైన విద్యార్థుల తల్లుల బ్యాంక్ ఖాతాల్లోకి నగదు జమవుతోంది. ఈ క్రమంలోనే తమ కుటుంబంలో 12 మందికి తల్లికి వందనం వచ్చిందని, ఐదుగురికి తల్లికి వందనం డబ్బులు వచ్చాయంటూ విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వానికి, సీఎం నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నారుఅయితే తల్లికి వందనం పథకం అర్హుల తుది జాబితాలో పలుచోట్ల పొరబాట్లు జరిగినట్లు అధికారులు గుర్తించారు. వాటిని సరిచేసే పనిలో ఉన్నారు. అర్హులైనవారి వివరాలను గ్రామ, వార్డు సచివాలయాల్లో అధికారులు ప్రదర్శించారు. ఈ క్రమంలోనే నంద్యాల జిల్లాలో చాలా మంది విద్యార్థులకు ఒకటే తల్లి పేరు కనిపిస్తోంది. ప్యాపిలిలో 96 మంది విద్యార్థులకు ఒకటే తల్లి పేరు కనిపిస్తోంది. ఈ రకంగా ఇద్దరి విషయంలో జరిగింది. ప్యాపిలి సచివాలయం-3 పరిధిలో మౌనిక అనే మహిళ పేరును 96 మంది విద్యార్థులకు తల్లిగా చూపించారు. ప్యాపిలి సచివాలయం-4 పరిధిలో శోభ అనే మహిళను కూడా 96 మంది పిల్లలకు తల్లిగా చూపించారు.మరోవైపు తల్లికి వందనం పథకం అమలలో భారీగా అక్రమాలు జరిగాయంటూ కొంతమంది సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఒకే తల్లి పేరు మీద 340 పిల్లల పేర్లు తల్లికి వందనం పథకం కోసం నమోదు చేశారంటూ సోషల్ మీడియాలో చేసిన పోస్టు వైరల్ అవుతోంది. ప్రతి గ్రామంలోనూ ఇలాగే ఒకే తల్లి పేరుతో 10 నుంచి 30 మంది వరకూ విద్యార్థుల పేర్లు నమోదు చేశారని.. వీరంతా టీడీపీ కార్యకర్తలేనంటూ పోస్టులు పెడుతున్నారు. తల్లికి వందనం పథకం పేరుతో టీడీపీ కార్యకర్తలకు భారీగా ఆర్థిక లబ్ధి చేకూర్చడానికి ప్రయత్నిస్తున్నారంటూ ఆరోపిస్తున్నారు. అయితే ఆధార్ కార్డు నంబర్ ఆధారంగా మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సమయం తెలుగు పరీక్షించగా.. తల్లికి వందనం పథకం 2025 రికార్డులలో మీరు చేర్చబడలేదంటూ సమాధానం వచ్చింది. దీంతో ఈ పోస్టు తప్పుదోవ పట్టించేదిగా భావించవచ్చు.మరోవైపు వైరల్ ట్వీట్లపై ఏపీ ఫ్యాక్ట్ చెక్ విభాగం క్లారిటీ ఇచ్చింది. తల్లికి వందనం పథకం అర్హులు, అనర్హుల జాబితా సంబంధిత గ్రామ సచివాలయాల్లో ప్రచురించామని పాఠశాల విద్యాశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. అర్హులైన విద్యార్తులకు సంబంధించిన నగదును ఇప్పటికే వారి తల్లులకు విడుదల చేశామని.. అర్హులై ఉండి, జాబితాలో పేర్లు లేని వారు తమ వివరాలు గ్రామ సచివాలయ శాఖ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపింది.దరఖాస్తుదారుల ఫిర్యాదులను పరిశీలించి, అర్హులైతే వారికి కూడా లబ్ధి చేకూర్చుతామని.. తల్లిదండ్రులు లేని పిల్లలకు 'తల్లికి వందనం' నగదును సంబంధిత జిల్లా కలెక్టర్ అకౌంటుకు జమచేస్తున్నామని క్లారిటీ ఇచ్చింది. క్షేత్ర స్థాయి పరిశీలన తర్వాత కలెక్టర్ ద్వారా వారికి కూడా తల్లికి వందనం నగదు అందజేస్తామని క్లారిటీ ఇచ్చింది. ఆరుగురు లేదా అంతకంటే ఎక్కువమంది పిల్లలు కలిగిన తల్లుల జాబితానూ పున:పరిశీలించాక వారికి కూడా తల్లికి వందనం నగదు జమ చేస్తామని స్పష్టం చేసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హత గల ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం ద్వారా లబ్ధి చేకూర్చుతామని పాఠశాల విద్యాశాఖ క్లారిటీ ఇచ్చింది.

## సామాజిక వర్గం లక్ష్యంగా ప్రణాళికలు

ఏలూరు జూన్ 16, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఒక పద్ధతి ప్రకారం వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు కనపడుతుంది. వచ్చే ఎన్నికల్లోనూ హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ తో జనసేను గెలిపించాలన్న ఉద్దేశ్యంతో ఆయన ఉన్నారు. పవన్ కల్యాణ్ అందుకే ప్రస్తుతం మౌనంగా ఉంటున్నారు. కొన్ని కీలక విషయాల్లో మాత్రమే పవన్ స్పందిస్తున్నారు. అంతే తప్పించి ఆయన పాలన వ్యవహారాల్లో కూడా పెద్దగా జోక్యం చేసుకోవడం లేదు. ప్రభుత్వ నిర్ణయాలను కూడా ప్రశ్నించడం లేదు. పవన్ తనతో పాటు జనసేన ఎమ్మెల్యేలు గెలవాలంటే ఇటు టీడీపీ సహకారం అవసరం. అదే సమయంలో కాపు సామాజికవర్గం మద్దతు కూడా అంతే అవసరం. అభిమానులు ఎటూ వెళ్లరు. ఆ నమ్మకంతోనే పవన్ కల్యాణ్ ఉన్నారు. మరొకవైపు ఎక్కడికి వెళ్లినా సీఎం..సీఎం అంటూ అభిమానులు చేస్తున్న నినాదాలు నిజం చేయాలనుకుంటున్నారు. టీడీపీ విషయంలో పెద్దగా పట్టించుకోకపోవడమే మంచిదని ఆయన భావిస్తున్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకత తన పార్టీపై పడకూడదని ఆయన గట్టిగా భావిస్తున్నారు. అందుకే పెద్దగా హడావిడి చేయడం లేదని చెబుతున్నారు. ప్రభుత్వ నిర్ణయాలు, రాష్ట్రంలో జరిగే పరిణామాలకు తనకు సంబంధం లేనట్లే పవన్ కల్యాణ్ వ్యవహరించడం కూడా అదే కారణమని అంటున్నారు. ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా పట్టీపట్టనట్లు వ్యవహరిస్తుండటం అదే రీజన్ అని చెబుతున్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వంపై సహజంగా వెలువడే వ్యతిరేకత భాగస్వామి పార్టీగా తమపై పడకూడదనే పవన్ కల్యాణ్ అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్నారని కూడా పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. అదే సమయంలో తాను మాత్రం తనకు అప్పగించిన శాఖల విషయంలో మార్పులు చేసి చూపించి, ప్రజాభిమానాన్ని చూరగొనాలని పవన్ కల్యాణ్ భావిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న ఇరవై రెండు నియోజకవర్గాలతో పాటు మరో పది నుంచి ఇరవై నియోజకవర్గాల్లో పార్టీని బలోపేతం చేసుకోగలిగితే వచ్చే ఎన్నికల్లో జగన్ కు అధిక స్థానాలు వచ్చినా తాము కీలకంగా మారి ముఖ్యమంత్రి పదవి కూడా దక్కే అవకాశాలున్నాయన్న అంచనాలతో ఉన్నారు. అది బయటకు చెప్పకపోయినప్పటికీ జగన్ గట్టిపోటీ ఇచ్చి ఎక్కువ ఎమ్మెల్యే స్థానాలు సాధిస్తే అప్పుడు సీఎం పదవి కొన్నాళ్ల పాటయినా తనను వెతుక్కుంటూ వస్తుందని పవన్ కల్యాణ్ నమ్ముతున్నారు. అందుకే ఆయన ఆ స్ట్రాటజీతోనే వెళుతున్నారు. కాపు సామాజికవర్గం కూడా... చంద్రబాబు పదిహేనేళ్లు సీఎంగా ఉండాలని తాను కోరడం వెనక కూడా టీడీపీ ఓటు బ్యాంకు మళ్లకుండా ఉండేందుకేనంటున్నారు. మరోవైపు ఇప్పటి వరకూ కాపు సామాజికవర్గానికి ప్రత్యేకంగా చేసింది ఏమీ లేదు. కేవలం రాజకీయంగా మాత్రమే కాకుండా సంక్షేమ విషయాల్లో కాపులకు ప్రాధాన్యత ఇచ్చేలా ఎన్నికలకు ముందు చివరి రెండు సంవత్సరాలు గట్టిగా చంద్రబాబు పై వత్తిడి తెచ్చి అమలు చేయగలిగితే ఆ ఓటు బ్యాంకు కూడా ఎక్కడికీ పోకుండా, తనను అంటిపెట్టుకునే ఉంటుందని నమ్ముతున్నారు. ఇప్పటి వరకూ కాపు సామాజికవర్గానికి చేసిందేమీ లేదన్న అసంతృప్తి వారిలో ఉందని, ప్రధానంగా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలో అధికి సీట్లు గెలవాలంటే చివరి ఏడాది దానిపై ఫోకస్ పెట్టాలని పవన్ భావిస్తున్నట్లు సమాచారం. మొత్తం మీద పవన్ కల్యాణ్ ఆలోచనలు నిజమమైతే వచ్చే ఎన్నికల ఫలితాలు ఆయనను ముఖ్యమంత్రి గా చేసే అవకాశాలను కొట్టిపారేయలేమని సీనియర్ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.

# భారతీయ ధీర వనిత ఝాన్సీ లక్ష్మీబాయి -వీరోచిత పోరాటంలో వీరమరణం పొందిన రోజు




బ్రిటీష్ పరిపాలనాకాలంలో వారి ఆకృత్యాలను అణిచివేసి, దేశాన్ని స్వాతంత్ర్యం దిశగా తీసుకెళ్లిన స్వాతంత్ర్య సమరయోధులతోపాటు వీరవనితలు ఎందరో వున్నారు. ఓవైపు విదేశీ పాలకులతో పోరాడుతూనే.. మరోవైపు ప్రజారంజకంగా పాలించిన మహారాణులు మన దేశంలో జన్మించారు. అలాంటి వారిలో ధీరవనిత ఝాన్సీ లక్ష్మీబాయి ఒకరు. దేశ చరిత్రలోనే తొలిసారిగా మహిళా సైన్యాన్ని తయారుచేసిన ఘటన ఆమెది. ఈమె జీవించింది కేవలం 23 సంవత్సరాలే అయినప్పటికీ.. ఆమె అందించిన స్ఫూర్తి నేటికీ యువతలో ఉత్తేజాన్ని నింపుతోంది.

ఝాన్సీ లక్ష్మీబాయి' అసలు పేర మణికర్ణిక. ఆమె 1828వ సంవత్సరము నవంబరు నెల19 న మహారాష్ట్ర కు చెందిన సతారలో ఒక కర్హాడీ బ్రాహ్మణుల వంశంలో వారణాసిలో విక్రమ నామ సంవత్సరం బహుళ పంచమీ నాడు జన్మించింది. డీ.బీ పరాస్నిస్ అనే చరిత్రకారుడు రాణీ నవంబర్ 19, 1835 వసంవత్సరంలో జన్మించినట్లు ఆమె జీవిత చరిత్రలో పేర్కొన్నాడు. కానీ దీనికి వేరే చారిత్రక ఆధారాలు లేకపోవడం వలన 1828 అన్ని చోట్లా ఆమోదింపబడుతున్నది. దీనికి ఆధారం 1854లో జాన్ లాంగ్ అనే ఆంగ్లేయుడు రాణిని కలవడానికి వెళ్ళినపుడు ఆమె తరుపు గుమస్తా ఆయనకు రాణీ 26 ఏళ్ళ స్త్రీ అని చెప్పడం జరిగింది. ఈమె తల్లిదండ్రులు మోరోపంత్ తాంబే మరియు భాగీరథీబాయి లు. వీళ్ళది సాంప్రదాయ బ్రాహ్మణ కుటుంబం. ఆమె తల్లి చాలా తెలివైనది మరియు ఆధ్యాత్మిక దోరణి మెండుగా కలది. ఈమె పేరు మణికర్ణిక కాగా ఆమె ను ముద్దుగా మను అని పిలుచుకునేవారు. ఆమె తల్లి రాణి నాలుగేళ్ళ ప్రాయంలో ఉండగానే కన్ను మూసింది. దాంతో ఆమెను పెంచాల్సిన బాధ్యత తండ్రి మీద పడింది.

బాల్యంలోనే గుర్రపు స్వారీ, కత్తిసాముల్లో ఆరితేరింది. ఈమెకు 13 ఏళ్ళ వయసులోనే 1842లో ఝాన్సీ పట్టణానికి రాజైన గంగాధరరావు నెవల్కార్ తో వివాహమైంది. దీంతో ఆమె ఝాన్సీ పట్టణానికి మహారాణి అయింది. అప్పటి ఆచారాల ప్రకారం మహారాణి అయిన తర్వాత ఆమె పేరు లక్ష్మీబాయి అయింది. ఆ పెళ్ళి తర్వాత ఈమె జీవితం పూర్తిగా మలుపు తిరిగింది. ఈమె 17వ ఏటలో వున్నప్పుడు 1851లో ఓ కుమారునికి జన్మనివ్వగా.. నాలుగు నెలల వయసులోనే ఆ బాలుడు మరణించాడు. దీంతో లక్ష్మీబాయి దంపతులు 'దామోదరరావు' అనే అబ్బాయిని దత్తత తీసుకున్నారు. ఆ దత్తతను ఆమోదించాల్సిందిగా బ్రిటీష్ వారికి వారు అర్జీ కూడా పెట్టుకున్నారు. అంతా సవ్యంగా సాగుతుందనుకున్న తరుణంలో 1953నవంబర్ 21 లో గంగాధరరావు మరణించాడు. దీంతో రాజ్యపాలన మొత్తం లక్ష్మీబాయి మీదే పడింది. ఆ తర్వాత లక్ష్మీబాయికి కష్టాలు మరిన్ని ఎక్కువయ్యాయి.

ఆనాటి బ్రిటీష్ గవర్నర్ అయిన డల్హౌసి... లక్ష్మీబాయి భర్త గంగాధర మరణించడంతో దామోదరరావును దత్తత తీసుకోవడం చెల్లదని, రాజ్యాన్ని బ్రిటీష్ వారికి స్వాధీనం చేసి వెళ్లాలని ఆమెని ఆదేశించాడు. అందుకు ఆమె ఏమాత్రం ఒప్పుకోలేదు. దీంతో బ్రిటీష్ వారు తమదైన పన్నాగాలు పన్ని, ఝాన్సీ రాజ్యంపైకి సరిహద్దు రాజ్యపాలకులను రెచ్చగొట్టింది. ఈ విషయాన్ని పసిగట్టిన లక్ష్మీబాయి.. తన రాజ్య సంరక్షణ కోసం నడుం బిగించి పెద్దఎత్తున సైన్యాన్ని తయారుచేసింది. ఇందులో భాగంగానే మహిళలకు సైతం శిక్షణనిచ్చి వారిని సైన్యంలో చేర్చుకుంది. ఈ సమయంలోనే ఆమె భారత స్వాతంత్ర్యంపై చైతన్యం కల్పించింది. ఈ క్రమంలోనే ఆమె సిపాయి ఉద్యమంలో పాలుపంచుకుంటున్న నానాసాహెబ్, రావుసాహెబ్, తాంతియా తోపేలతో చేతులు కలిపింది. ఇంతలోనే బ్రిటీష్ సేనలు ఝాన్సీలో ప్రవేశించి ప్రజల్ని నానా ఇబ్బందులకు గురిచేయడం మొదలుపెట్టాయి.

ఝాన్సీకి స్వేచ్ఛ కలిగించి లక్ష్మీబాయి ని స్వతంత్రుపరురాలు చేయటానికి తిరుగుబాటు దార్ల నాయకుడైన తాత్యా తోపే ఆధ్వర్యములో 20,000 మంది సైన్యం పంపబడింది. అప్పుడు బ్రిటిష్ వాళ్ళ దగ్గర 1,540 సిపాయిలు మాత్రమే ఉన్నప్పటికీ.. వీళ్ళు చాలా శిక్షణ పొందినవాళ్ళు కావడంతో అనుభవం లేని తోపే సిపాయిలు పారిపోయారు. లక్ష్మీబాయి బలగాలు బలహీనమవడంతో మూడు రోజుల తరువాత బ్రిటిష్ వాళ్ళు నగర గోడలను చీల్చుకొని నగరాన్ని ఆక్రమించుకోగలిగాయి. ఆమె తన రక్షకులు చుట్టూ ఉండడంతో ఆ రాత్రి గోడ దూకి నగరం నుంచి పారిపోగలిగింది. బ్రిటిష్ సైన్యం క్రమంగా ఝాన్సీని ముట్టడించడం ప్రారంభించింది. రెండు వారాల పోరాటం తర్వాత ఆంగ్లేయులు నగరాన్ని చేజిక్కించుకోగలిగారు. కానీ రాణి మాత్రం మగ వేషంలో దత్తత తీసుకున్న చిన్న బిడ్డను వీపున తగిలించుకుని వారి కన్నుగప్పి పారిపోయింది. కల్పి అనే ప్రదేశానికి చేరుకుని తాంతియా తోపే అనే విప్లవ కారుణ్ణి కలుసుకోగలిగింది.

తాత్యా తోపే ఉండే తిరుగుబాటు దారులతో చేరింది. రాణి, తాత్యా తోపే గ్వాలియర్ కు వెళ్లి తమ తిరుగుబాటు బలగాలను ఒకటి చేసి గ్వాలియర్ మహారాజ సైన్యాన్ని ఓడించి తమ బలగాలతో వాళ్ళను పూర్తిగా నశించి పోయేలా చేసారు. తరువాత వాళ్ళు కపటోపాయముతో గ్వాలియర్ కోటను ఆక్రమించుకొన్నారు. కాని.. 1858 జూన్ 17వ తేదీన రెండో రోజు యుద్ధంలో రాణి మరణించింది. ఆమె బుల్లెట్ గాయాలు తగిలి మరణించిందని సమాచారం. ఇలా ఈ విధంగా రెండు వారాలపాటు విదేశీ సైన్యంతో వీరోచితంగా పోరాడి, వీరమరణం పొందింది.

# రామ్మోహననాయుడికి పరీక్ష... ఎలా నెగ్గుకొస్తారో...



హైదరాబాద్, జూన్ 16, పౌర విమానయాన శాఖ మంత్రిగా రామ్మోహన్ నాయుడు బాధ్యతలు తీసుకున్న తర్వాత ఆ శాఖలో చాలా రకాల మార్పులు వచ్చాయి. సరిగ్గా ఇటువంటి సమయంలోనే అహ్మదాబాద్ లో భారీ విమాన ప్రమాదం జరగడం ఆందోళన కలిగిస్తోంది. కేంద్ర క్యాబినెట్ లో ఏపీకి సముచిత స్థానం దక్కింది. ఉత్తరాంధ్రకు చెందిన యువ ఎంపి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు కేంద్ర పౌర విమానయాన శాఖ దక్కింది. నాలుగు పదుల వయసు దాటని ఆయనకు కీలక బాధ్యతలు అప్పగించారు. ప్రధాని నరేంద్ర మోడీ నుంచి సీఎం చంద్రబాబు వరకు రామ్మోహన్ నాయుడు పట్ల సానుకూలత ఉంది. పౌర విమానయాన శాఖలో కింజరాపు రామ్మోహన్ నాయుడు దూసుకుపోతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో భారీ విమాన ప్రమాదం జరగడం ఆ మంత్రిత్వ శాఖ నిర్వర్తిస్తున్న రామ్మోహన్ నాయుడుకు కాస్త ఇబ్బందికరమే. రామ్మోహన్ నాయుడు బాధ్యతలు తీసుకున్న తర్వాత పౌర విమానయాన శాఖ దూకుడు నిర్ణయాలు తీసుకుంటూ వస్తోంది. విమాన ప్రయాణికుల సౌకర్యాలను పెద్దపీట వేస్తూ పౌర విమానయాన శాఖ తన సేవలను విస్తరిస్తూ వస్తోంది. సరిగ్గా ఇటువంటి సమయంలో అహ్మదాబాద్ లో ఎయిర్ ఇండియా విమానానికి ప్రమాదం జరగడం విషాదం నింపింది.భారతదేశ పౌర విమానయాన చరిత్రలో ఇది అతి పెద్ద దుర్ఘటన. పౌర విమానయాన రంగంలో గణనీయమైన అభివృద్ధి సాధించినట్లు కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. ప్రైవేటు రంగంలో సైతం విమానాల ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు. దేశీయ అంతర్జాతీయ విమాన సేవలను అన్ని ప్రైవేటు రంగంలో సంస్థలు నిర్వహించగలుగుతున్నాయి. అయితే విమాన ప్రయాణికులకు సేవలందించడం కంటే లాభాలకు పెద్దపీట వేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఇటీవల విశాఖ నుంచి ఇతర ప్రాంతాలకు నడిచే విమాన సేవలను కొన్ని ప్రైవేటు సంస్థలు నిలిపివేశాయి. దీంతో ఉత్తరాంధ్రకు చెందిన విమాన ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ఆ సమయంలో కింజరాపు రామ్మోహన్ నాయుడు చొరవ చూపారు. ప్రైవేటు సంస్థలతో మాట్లాడడం ద్వారా కొన్ని విమాన సర్వీసులను పునరుద్ధరించగలిగారు.భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయ పనులను త్వరితగతిన పూర్తి చేయడంలో కింజరాపు రామ్మోహన్ నాయుడు కీలక పాత్ర పోషిస్తున్నారు. ఏపీకి పెద్ద ఎత్తున విమానాశ్రయాలను మంజూరు చేయడంలో కూడా విజయవంతం అయ్యారు. పర్యాటక రంగంలో విమానయాన సేవలను భాగస్వామ్యం చేయడంలో కూడా కీలకపాత్ర పోషిస్తున్నారు. పౌర విమానయాన శాఖ మంత్రిగా రామ్మోహన్ నాయుడు బాధ్యతలు తీసుకున్న తర్వాత ఆ శాఖలో చాలా రకాల మార్పులు వచ్చాయి. సరిగ్గా ఇటువంటి సమయంలోనే అహ్మదాబాద్ లో భారీ విమాన ప్రమాదం జరగడం ఆందోళన కలిగిస్తోంది. ఈ ఘటనతో ప్రైవేటు సంస్థలు భద్రతాపరమైన అంశాలలో పూర్తిస్థాయి శ్రద్ధ పెడుతున్నాయా? అన్న అనుమానాలు బలంగా కలుగుతున్నాయి. ముఖ్యంగా కాలం చెల్లిన విమానాలు, నిత్య తనిఖీలు లేవని స్పష్టమవుతోంది. పౌర విమానయాన శాఖకు ఇది సవాల్ గా మారుతుంది. సంబంధిత మంత్రిగా కింజరాపు రామ్మోహన్ నాయుడు పై ఒత్తిడి పెరుగుతోంది. అనేక రకాల సవాళ్లు ఎదురవుతున్నాయని తెలుస్తోంది.కింజరాపు రామ్మోహన్ నాయుడు దూకుడు కలిగిన నాయకుడు. మంచి వాగ్దాటి ఉన్న నేత. వరుసగా మూడుసార్లు శ్రీకాకుళం పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేశారు. తండ్రి ఎర్రం నాయుడు అకాల మరణంతో పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు. మూడుసార్లు గెలిచి జాతీయస్థాయిలో తన సత్తా చాటుకున్నారు. అంతర్జాతీయ వేదికల్లో సైతం ఆయన చురుగ్గా మాట్లాడేవారు. ఎర్రం నాయుడు కు జాతీయస్థాయిలో ఉన్న గుర్తింపు రామ్మోహన్ నాయుడుకు సైతం వర్తించింది. తండ్రికి మించిన తనయుడిగా గుర్తింపు పొందారు రామ్మోహన్ నాయుడు. అటువంటి యువనేత పౌర విమానయాన శాఖలో తనకు ఎదురవుతున్న సవాళ్లను ఎలా అధిగమిస్తారో చూడాలి.

# అన్నా... చెల్లెమ్మ ప్రేమ..



హైదరాబాద్, జూన్ 16, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు, ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మధ్య రాజకీయ విభేదాలు ఇటీవల బయటపడ్డాయి. కేటీఆర్‌ను పార్టీ వారసుడిగా ప్రకటించడం కవితకు నచ్చలేదు. దీంతో డీయర్ డాడీ.. అంటూ కేసీఆర్‌కు ఓ లేఖ రాసింది. పార్టీలోని లోపాలను బయటపెట్టింది. దీంతో విభేదాలు తారాస్థాయికి చేరాయి. ఇలాంటి సమయంలో కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులపై కవిత స్పందించడం చర్చనీయాంశమైంది.తెలంగాణ రాజకీయాల్లో కల్వకుంట్ల కవిత, కేటీ రామారావు (కేటీఆర్) మధ్య పార్టీ వ్యవహారాలపై విభేదాలున్నాయన్న ప్రచారం నేపథ్యంలో, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఎమ్మెల్సీ కవిత,ఫార్ములా?ఈ కేసులో కేటీఆర్‌కు యాంటీ కరప్షన్ బ్యూరో (ఏసీబీ) జారీ చేసిన తాజా నోటీసును తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన రాజకీయ ఉద్దేశంతో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కుట్రగా కవిత ఆరోపించారు. ఈ సంఘటన రాజకీయ వివాదాన్ని రేకెత్తించడమే కాకుండా, బీఆర్ఎస్?కాంగ్రెస్ మధ్య ఉద్రిక్తతను మరింత పెంచింది.కేటీఆర్ మంత్రిగా ఉన్న సమయంలో తెలంగాణలో నిర్వహించిన ఒక ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు. అయితే, ఈ ప్రాజెక్టులో అవినీతి జరిగిందన్న ఆరోపణలతో ఏసీబీ, కేటీఆర్‌తోపాటు సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌పై కేసు నమోదు చేసింది. ఈ కేసులో భాగంగా, ఏసీబీ ఈ ఏడాది జనవరిలో కేటీఆర్‌ను రెండుసార్లు విచారించింది. అలాగే, జనవరి 16న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ముందు కూడా కేటీఆర్ హాజరయ్యారు..తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత, మీడియాతో మాట్లాడుతూ, ఈ నోటీసును రాజకీయ ప్రతీకారంగా అభివర్ణించారు. "మా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ జారీ చేసిన నోటీసు, రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న రాజకీయ కుట్ర తప్ప మరొకటి కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నోటీసును మళ్లీ జారీ చేయడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. కాంగ్రెస్ ఎన్ని కుట్రలు పన్నినా, వారి వైఫల్యాలను ప్రజల ముందు బయటపెడతాం," అని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ స్పందన, కవిత?కేటీఆర్ మధ్య విభేదాల పుకార్లను తిప్పికొట్టడమే కాకుండా, బీఆర్ఎస్‌లో ఐక్యతను ప్రదర్శించే ప్రయత్నంగా కనిపిస్తుంది.బీఆర్ఎస్ కోణంలో.. కవిత ఆరోపించినట్లు, ఈ నోటీసు కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకత్వాన్ని లక్ష్యంగా చేసుకుని రాజకీయ ప్రతీకారం తీర్చుకోవడానికి జారీ చేసినదిగా భావిస్తున్నారు. ఫార్ములా?ఈ కేసు గతంలోనూ వివాదాస్పదమైన నేపథ్యంలో, ఈ నోటీసు బీఆర్ఎస్‌ను రాజకీయంగా బలహీనపరచడానికి ఉపయోగపడుతుందని వారు వాదిస్తున్నారు.ఏసీబీ కోణంలో.. ఫార్ములా?ఈ ప్రాజెక్టులో అవినీతి ఆరోపణలపై చట్టపరమైన విచారణ జరుపుతున్నట్లు పేర్కొంటోంది. కేటీఆర్, అరవింద్ కుమార్‌లపై నమోదైన కేసు ఆధారంగా, విచారణను ముందుకు తీసుకెళ్లడం తమ బాధ్యతగా ఏసీబీ భావిస్తుంది.ఈ నోటీసు, తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య ఇప్పటికే ఉన్న ఉద్రిక్తతలను మరింత పెంచింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను లేవనెత్తుతూ, ఈ నోటీసును రాజకీయ కుట్రగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తోంది. మరోవైపు, కాంగ్రెస్ ప్రభుత్వం, అవినీతిపై ఉక్కుపాదం మోపుతున్నామని, గత ప్రభుత్వ లోపాలను బయటపెడుతున్నామని వాదిస్తోంది. ఈ

వివాదం, రాబోయే రాజకీయ పరిణామాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.కేటీఆర్‌కు ఏసీబీ జారీ చేసిన తాజా నోటీసు, తెలంగాణ రాజకీయాల్లో మరో వివాదానికి తెరలేపింది. కవిత ఈ నోటీసును రాజకీయ కుట్రగా ఖండించడం, బీఆర్ఎస్?కాంగ్రెస్ మధ్య ఉద్రిక్తతలను మరింత ఉధృతం చేసింది. ఈ ఘటన, రాజకీయాల్లో చట్టపరమైన విచారణలు, రాజకీయ ఉద్దేశాల మధ్య సన్నని గీతను స్పష్టం చేస్తుంది. రాబోయే రోజుల్లో ఈ కేసు ఎలాంటి మలుపు తిరుగుతుందో చూడాలి.

# అమెరికా డిమాండ్లకు నో చెప్పిన భారత్

న్యూఢిల్లీ, జూన్ 16,(న్యూస్ పల్స్)అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌తో వాణిజ్య ఒప్పందం కోసం 'టేక్ ఇట్ లేదా లీవ్ ఇట్' విధానంతో ముందుకొచ్చినప్పటికీ, భారత్ ఒత్తిడి వ్యూహాన్ని తిరస్కరించి, రెండు దేశాలకూ సమాన ప్రయోజనం చేకూర్చే ఒప్పందం కోసం చర్చలను కొనసాగిస్తోంది. భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, వాణిజ్య చర్చలు సంక్లిష్టమైనవని, అన్నీ ఖరారు కాకముందే ఏదీ నిర్ణయించబడదని స్పష్టం చేశారు.డొనాల్డ్ ట్రంప్, అమెరికాతో వాణిజ్యంలో లోటును తగ్గించే లక్ష్యంతో, భారత్‌తో సహా అనేక దేశాలపై భారీ సుంకాలు విధించే వ్యూహాన్ని అనుసరిస్తున్నారు.

ఏప్రిల్ 2025లో భారత వస్తువులపై 27% వరకు సుంకాలు విధించిన ట్రంప్, ఈ సుంకాలను మరింత పెంచేందుకు 90 రోజుల గడువు ప్రకటించారు. ఈ గడువు లోపు వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాలని భారత్‌పై ఒత్తిడి తెచ్చారు. ట్రంప్, భారత్ అమెరికా వస్తువులపై సుంకాలను పూర్తిగా తొలగిస్తూ ఒప్పందం ప్రతిపాదించిందని పేర్కొన్నారు, కానీ ఈ వాదనను భారత్ ఖండించింది.విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్, వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయని, అయితే ఒప్పందం రెండు దేశాలకూ ప్రయోజనకరంగా ఉండాలని స్పష్టం చేశారు. 'అన్నీ ఖరారు కాకముందే ఏదీ నిర్ణయించబడదు,' అని తెలిపారు. ట్రంప్ 'జీరో టారిఫ్' వాదనను తిరస్కరిస్తూ. భారత్, వ్యవసాయం, డెయిరీ, ఆటోమొబైల్ వంటి సున్నితమైన రంగాలలో సుంకాలను తగ్గించడానికి వెనుకాడుతోంది, ఎందుకంటే ఈ రంగాలు దేశీయ రైతులు, పరిశ్రమలకు కీలకమైనవి. అయితే, విమానాలు, లగ్జరీ కార్లు, వైద్య పరికరాలు వంటి అమెరికా నుంచి దిగుమతి చేసుకునే కొన్నిఉత్పత్తులపై సుంకాల తగ్గింపును భారత్ పరిశీలిస్తోందని నివేదికలు సూచిస్తున్నాయి.అమెరికా, భారత్‌తో 45 బిలియన్ డాలర్ల వాణిజ్య లోటును ఎదుర్కొంటోంది. దీనిని తగ్గించేందుకు ట్రంప్ భారత్‌పై ఒత్తిడి పెంచుతున్నారు. 2024-25లో రెండు దేశాల మధ్య వాణిజ్యం 131.84 బిలియన్ డాలర్లకు చేరింది, అమెరికా భారత్‌కు ప్రధాన వాణిజ్య భాగస్వామిగా కొనసాగుతోంది. అయితే, భారత్ వ్యవసాయ రంగంలో సుంకాల తగ్గింపును వ్యతిరేకిస్తోంది, ఎందుకంటే ఇది దేశీయ రైతుల జీవనోపాధిని ప్రభావితం చేస్తుంది. అంతేకాక, ట్రంప్ యొక్క ఒత్తిడి వ్యూహం భారత్‌లో అసంతప్తిని కలిగిస్తోంది. ముఖ్యంగా ఆయన భారత్-పాకిస్తాన్ వివాదంలో జోక్యం చేసుకునే ప్రయత్నాలపై భారత్ అసంతృప్తి వ్యక్తం చేసింది.భారత్, అమెరికాతో వాణిజ్య చర్చల్లో తన వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని కాపాడుకోవడానికి కట్టుబడి ఉంది. గతంలో యూకే, యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్ (ఇఈఖం) వంటి దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్న భారత్, అమెరికాతో కూడా సమతుల్య ఒప్పందం కోసం ప్రయత్నిస్తోంది. భారత్, జన్యుపరంగా మార్పు చేసిన పంటలు, వైద్య పరికరాల ధరల నియంత్రణ, డేటా స్థానికీకరణ విధానాలపై అమెరికా డిమాండ్లను తిరస్కరించింది. అంతేకాక, అమెరికా సుంకాలకు ప్రతీకారంగా సుంకాలు విధించే బదులు, చర్చల ద్వారా పరిష్కారం కోసం భారత్ ఎంచుకుంది.జూలై 9న ట్రంప్ యొక్క 90 రోజుల సుంకాల విరామం ముగియనుంది, ఇది భారత్‌కు కీలకమైన గడువు. ఈ గడువులోపు ఒప్పందం కుదరకపోతే, భారత ఎగుమతులపై అధిక సుంకాలు విధించే అవకాశం ఉంది. ఇది వజ్రాలు, ఔషధాలు, ఆటో భాగాలు వంటి రంగాలను ప్రభావితం చేయవచ్చు. అయితే, భారత్ తన సుంకాల అంతరాన్ని 13% నుంచి 4%కు తగ్గించే ప్రతిపాదనను పరిశీలిస్తోందని, దీనికి బదులుగా

అమెరికా సుంకాల నుంచి మినహాయింపు కోరుతోందని నివేదికలు సూచిస్తున్నాయి. అంతేకాక, భారత్ అమెరికా నుంచి ఎల్ఎన్‌జీ, రక్షణ సామగ్రి దిగుమతులను పెంచే అవకాశాన్ని కూడా పరిశీలిస్తోంది.భారత్, ట్రంప్ యొక్క 'టేక్ ఇట్ లేదా లీవ్ ఇట్' వాణిజ్య డిమాండ్లను తిరస్కరించి, సమతుల్య, రెండు దేశాలకూ ప్రయోజనకరమైన ఒప్పందం కోసం చర్చలను కొనసాగిస్తోంది.

వ్యవసాయం వంటి సున్నితమైన రంగాలను రక్షిస్తూనే, అమెరికాతో వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి భారత్ వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది. జూలై 9 గడువు సమీపిస్తున్న నేపథ్యంలో, ఈ చర్చల ఫలితం భారత్-అమెరికా ఆర్థిక సంబంధాల భవిష్యత్తును నిర్ణయిస్తుంది.

# ఓల్డ్ సిటీలో ఏం జరుగుతోంది...

హైదరాబాద్, జూన్ 16,తెలంగాణలో హైదరాబాద్ అంటే విభిన్న మతాలు, సంస్కృతులు, జాతులు, కులాల కలయిక. గతంలో పాతబస్తీలో మతాల మధ్య ఘర్షణలు పీక్స్ లో ఉండేవి. ఒకరిపై ఒకరు దాడులు, ప్రతి దాడులతో ఉద్రక్త వాతావరణం నెలకొనేది. కానీ తరువాత కాలంలో ఆ పరిస్థితుల్లో క్రమంగా మార్పులు రావడం, మరీ ముఖ్యంగా మతం పేరుతో రెచ్చిగొట్టడం, హత్యలు, అత్యాచారలు చేయడం తగ్గడంతోపాటు రాజకీయ పార్టీలకు కూడా ఆ తరహా స్టఫ్ కూడా అంతగా దొరికేది కాదు. కానీ ప్రస్తుతం పాతబస్తీ చుట్టుప్రక్కల పరిస్థితులు చూస్తుంటే తిరిగి నిత్యం ఘర్షణల బాద్ గా హైదరాబాద్ ఓల్డ్ సిటీని మార్చేస్తారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.మతం అత్యంత సున్నితమైన అంశం. ఓ మతం మనోభావాలు దెబ్బతినేలా, మరో మతానికి చెందిన వారు వ్యవహరించకూడదు. అలా వ్యవహరిస్తే చట్టంతో కట్టడి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుంది. కానీ పాతబస్తీలో తాజా పరిణామాలు చూస్తుంటే, విమర్శించే నోళ్లు , ఫిర్యాదులు చేసే చేతులు లైట్ తీసుకుందాం అనేలా రేవంత్ రెడ్డి సర్కారు వ్యవహరిస్తోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల బక్రీద్ సందర్భంగా గోవధ భారీగా జరుగుతోందని, పాలిచ్చే ఆవులను సైతం దారుణంగా బలిచ్చేస్తున్నారంటూ విహెచ్‌పీ, హిందూ సంఘాలు లబోదిబోమన్నాయి. బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ సైతం బైక్ పై వెళుతూ చూడండి ఈ గోవధ దారుణం అంటూ వీడియో విడుదల చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని అభ్యర్ధించారు. కానీ జరగాల్సిన తంతులలో ఏ మార్పులేదు. గోవధను అడ్డుకోవడంలో ప్రభుత్వం విఫలమైయ్యిందనే విమర్శలు కూడగట్టుకుంది. హిందువులపై మరో మతస్తులు రాళ్లు రువ్వుతుంటే పోలీసులు చర్యలు తీసుకోలేదనే బిజెపి ఎంపీ కొండా విశ్వేశ్వర రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నన్నిరోజులు హిందువులపై దాడులు జరుగుతూనే ఉంటాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటే ఇంతేనంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.

అలా గోవధను తాకిన రాజకీయాలు మతం ఫ్లకార్డులను తగిలించి, మత రాజకీయాలను పీక్స్‌కు తీసుకెళ్తున్నాయి. తాజాగా మలక్ పేట్ ఘటన సైతం అగ్నికి ఆజ్యం పోసేలా మతాల మధ్య చిచ్చును పెట్టే మరో ఆయుధంగా మారింది. మలక్ పేట్, అస్మాన్ ఘాట్ లోని ఎలైట్ అపార్ట్మెంట్ లో నివసిస్తున్న బ్రహ్మానందం అనే వ్యక్తిపై కొందరు మైనార్టీ యువకులు దాడి చేశారు. బిల్డర్ మనుషులుగా చెప్పుకుంటూ విచక్షణా రహితంగా కొట్టారు. అడ్డుకోబోయిన మహిళలతో సైతం దురుసుగా ప్రవర్తించారు. సెల్లార్ లో అక్రమ నిర్మాణం అడ్డుకున్నందుకే ఓ హిందువును దారుణంగా కొట్టారని తెలయడంతో బిజెపి ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి స్పాట్ కు వెళ్లారు. కలిసుందామా.. కలిసుందాం.. లేదా చంపుకుందామా.. చంపుకుందాం.. అంటూ తీవ్రస్థాయిలో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.మైనార్టీలను ఉద్దేశించి రాకేష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు పెనుదుమారం రేపాయి. ఎమ్మెల్యే మాటలు మత సామరస్యం దెబ్బతినేలా ఉన్నాయనే విమర్శలు వెల్లువెత్తినా, డోన్ట్ కేర్ అంటూ హిందువుల గొంతుగా బిజెపి నేతలు మాటల తూటాలు విసురుతున్నారు. ఇదే ఘటనపై తాజాగా బిజెపి నాయకురాలు మాధవిలత మరో అడుగు ముందుకేసి ఏకంగా గొడవ జరిగిన అపార్ట్మెంట్ ముందు గణపతి విగ్రహంతో చిన్న గుడి కట్టేశారు. ఇప్పుడు ఈ గుడి కూల్చండి చూద్దామంటూ సవాలు విసిరారు. హిందువులపై దాడులు చేస్తే ఖబడ్దార్ అంటూ వార్నింగ్ ఇచ్చారు.ఇలా ఇటీవల కాలంలో రాష్ట్ర బిజెపిలో కీలక నేతలు చేస్తున్న వివాదాస్పద వ్యాఖ్యలు మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉన్నాయనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ దాడులపై మాత్రం ఎంఐఎం నేతలు ఎక్కడా నోరు విప్పడంలేదు. మరోవైపు బిఆర్ఎస్ కూడా మౌనమే నా భాష ఓ మూగ మనసా అంటూ చూస్తూ పోతోంది.పరిస్థితి చేయదాటక ముందే అదుపు చేయాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం చోద్యం చూస్తోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మతం ముసుగులో దాడులు చేస్తే అది ఎవరైనా, చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామనే సంకేతాలు ఇచ్చిన ధాఖలాలు లేవనే అపవాదు మూటగట్టుకుంటోంది రేవంత్ సర్కార్. ఇదే అవకాశంగా తగ్గేదే లేదంటూ బిజెపి నేతలు హిందు పాలిటిక్స్‌తో ముందుకెళ్తున్నారు. ఈ మత చిచ్చు రాజకీయాలు చేస్తున్నది ఎవరు, ఎవరు అలా చేసినా ప్రభుత్వం చర్యలు తీసుకుని.. ఇక్కడితో ఆపకపోతే సామాన్య జనం బలవ్వాల్సిన పరిస్థితి వస్తుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

# మేఘాలయ హనీమూన్ కేసు..

## షాకింగ్ నిజాలు

భోపాల్, జూన్ 16, (న్యూస్ పల్స్) దేశవ్యాప్తంగా మేఘాలయ ఘటన సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. అయితే ఈ కేసులో పోలీసులు దర్యాప్తు చేస్తున్న క్రమంలో మరిన్ని సంచలన విషయాలు వెలుగు చూస్తున్నాయి. దీంతో అవాక్కవడం పోలీసుల వంతవుతున్నదిఅప్పట్లో బాలీవుడ్లో ఓ సినిమా వచ్చింది. పెద్దలు మాత్రమే చూసే విధంగా ఆ చిత్రాన్ని రూపొందించారు. అందులో వివాహేతర సంబంధం పెట్టుకున్న ఓ మహిళ.. తన ప్రియుడు సహాయంతో భర్తను అంతం చేయడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తుంది. చివరికి దొరికిపోతుంది. ఆ సినిమా మాదిరిగానే సోనం వ్యవహరించినట్టు కేసు దర్యాప్తులో వెల్లడైన నిజాల ద్వారా తెలుస్తోంది. రఘు వంశీ తో వివాహం చేరడానికి అంటే ముందే సోనం ప్రేమలో ఉంది. అయితే ఆమె ప్రేమను ఇంట్లో కుటుంబ సభ్యులు ఒప్పుకోలేదు. పైగా అతనితో వివాహం జరిపించడానికి ఏమాత్రం అంగీకరించలేదు. కుటుంబ సభ్యులు ఒత్తిడి తీసుకురావడంతో రఘువంశీని వివాహం చేసుకుంది. వివాహం చేసుకున్న తర్వాత అతడిని భర్తగా అంగీకరించలేకపోయింది. అంతేకాదు అతడిని అంతం చేస్తే ప్రియుడితో కలిసి జీవితాన్ని కొనసాగించవచ్చని తప్పుడు అంచనా వేసింది. ఇందులో భాగంగానే తన భర్తను హనీమూన్ నిమిత్తం మేఘాలయ తీసుకెళ్లింది. అక్కడ శారీరకంగా కలవడానికి ఒప్పుకోలేదు. పైగా కామాఖ్య దేవి ఆలయంలో పూజలు చేసిన తర్వాతే శారీరకంగా ఒక్కటవుదామని అతని ముందు ప్రతిపాదన ఉంచింది.. దీంతో అతడు ఆమె చెప్పినట్టు విన్నాడు. కామాఖ్య ఆలయానికి వెళ్ళినప్పుడు.. అక్కడే అతని అంతం చేయాలని భావించింది.. ఆ తర్వాత కూడా సోహ్రా అనే ప్రాంతంలో అంతం చేయడానికి ప్రయత్నించింది. దానికంటే ముందు గుహవాటి ప్రాంతంలోనే తొలిసారి అతని అంతం చేయాలని ప్రయత్నించింది. ఇలా మూడుసార్లు ఆమె ప్రయత్నాలకుఫలమయ్యాయి.రఘువంశని అంతం చేయడానికి మూడుసార్లు ప్రయత్నాలు చేయడం.. అవి విఫలం కావడంతో సోనం నాలుగోసారి గట్టి ప్రణాళిక రూపొందించింది. తన ప్రియుడిని మేఘాలయకు రప్పించుకుంది. అంతకుముందు నుంచి అతడు అక్కడ ఉంటున్నప్పటికీ.. నాలుగో సారి మాత్రం గట్టి ప్రణాళిక రూపొందించారు. రఘు వంశీని కావాలని కొండ ప్రాంతానికి తీసుకెళ్లిన సోనం.. ఆ తర్వాత అతడిని అక్కడే అంతం చేయించింది. ప్రియుడు, ఇతర నిందితులు రఘువంశీని అంతం చేస్తుండగా.. సోనం దగ్గరుండి చూసింది. అతడు చనిపోయాడు అని నిర్ధారించుకున్న తర్వాత.. మేఘాలయ నుంచి వెళ్లిపోయింది. రకరకాల ప్రాంతాలు తిరిగింది. తన ఫోన్ కూడా పగలగొట్టింది.తనను ఎవరో అపహరించారు అనే నాటకం కూడా ఆడింది. అయితే పోలీసులు అత్యంత లోతుగా దర్యాప్తు చేస్తున్న నేపథ్యంలో సోనం అసలు వ్యవహారం బయటికి వచ్చింది. ఇక ప్రస్తుతం కస్టడీలో ఉన్న సోనం ను పోలీసులు విచారిస్తుండగా సంచలన నిజాలు వెలుగుచూస్తున్నాయి. కాగా సోనం ఈ స్థాయిలో దారుణానికి పాల్పడిన నేపథ్యంలో ఆమెపై ఎంత కఠినమైన చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు డిమాండ్చేస్తున్నారు. అంతేకాదు రఘువంశీ కుటుంబాన్ని వారు పరామర్శించారు.. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## 18 ప్లాట్లు 142 కోట్లు...

### కాసులే.. కాసులు

తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత, హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ మందగించిందనే రాజకీయ కథనం వెలుగులోకి వచ్చింది. అయితే, ఐఖఊః వంటి కీలక ప్రాంతాల్లో ఇటీవలి లావాదేవీలు ఈ కథనాన్ని ఖండిస్తున్నాయి. తెలంగాణ హౌసింగ్ బోర్డు నిర్వహించిన తాజా వేలం ఫలితాలు, నగరంలో రియల్ ఎస్టేట్ డిమాండ్ ఇప్పటికీ బలంగా ఉందని స్పష్టం చేస్తున్నాయి.కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ ఫేజ్ 7లో 18 ఓపెన్ ప్లాట్‌ల వేలం ద్వారా తెలంగాణ హౌసింగ్ బోర్డు రూ.142.78 కోట్ల ఆదాయాన్ని సాధించింది. ఈ వేలంలో చదరపు గజానికి సగటు ధర రూ.2.38 లక్షలుగా నమోదైంది, అత్యధిక బిడ్ రూ.2.98 లక్షల చొప్పున ప్లాట్ నంబర్ 22కి లభించింది. 84 మంది బిడ్డర్లు పాల్గొనడం, ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్‌పై ఆసక్తి ఎంత ఉందో తెలియజేస్తోంది. 198 నుంచి 987 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఈ ప్లాట్‌లు, హైదరాబాద్‌లో భూమి ధరలు ఇప్పటికీ గణనీయమైన డిమాండ్‌లో ఉన్నాయని సూచిస్తున్నాయి.కేపీహెచ్‌బీతోపాటు, కోకాపేట, శంకర్‌పల్లి, తెల్లాపూర్ వంటి హైదరాబాద్ శివారు ప్రాంతాల్లోనూ గణనీయమైన రియల్ ఎస్టేట్ లావాదేవీలు జరుగుతున్నాయి. ఈ ప్రాంతాల్లో కొత్త ప్రాజెక్టులు, పెట్టుబడులు, కొనుగోళ్లు మార్కెట్ బలాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఈ డేటా ఆధారంగా, హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ మందగించినట్లు చెప్పే కథనం నిజానికి ఆధార రహితంగా కనిపిస్తోంది.అధిక డిమాండ్, పోటీ: ఐఖఊః వేలంలో 84 మంది బిడ్డర్ల భాగస్వామ్యం, నగరంలో భూమి కోసం ఉన్న డిమాండ్‌ను స్పష్టం చేస్తుంది. చదరపు గజానికి రూ.2.98 లక్షల వంటి రికార్డు ధరలు, హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్‌ను పెట్టుబడిగా చూసే ఆసక్తిని సూచిస్తున్నాయి.శివారు ప్రాంతాల అభివృద్ధి: కోకాపేట, తెల్లాపూర్ వంటి ప్రాంతాలు ఐటీ హబ్‌లు, వాణిజ్య కేంద్రాలకు సమీపంలో ఉండటం వల్ల ఆకర్షణీయంగా మారాయి. ఈ ప్రాంతాల్లో కొత్త రెసిడెన్షియల్, కమర్షియల్ ప్రాజెక్టులు మార్కెట్‌ను మరింత బలోపేతం చేస్తున్నాయి.రాజకీయ కథనాలపై అనుమానం: రియల్ ఎస్టేట్ మందగించిందనే వాదనలు రాజకీయ ఉద్దేశాలతో కూడినవిగా కనిపిస్తున్నాయి. కేపీహెచ్‌బీ వంటి లావాదేవీలు, ఈ కథనాలను తోసిపుచ్చే ఆధారాలను అందిస్తున్నాయి.కేపీహెచ్‌బీలో జరిగిన రికార్డు స్థాయి వేలం, ఇతర ప్రాంతాల్లో కొనసాగుతున్న లావాదేవీలు హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ ఇప్పటికీ బలమైన డిమాండ్‌లో ఉందని స్పష్టం చేస్తున్నాయి. రాజకీయ మార్పులు లేదా కథనాలు మార్కెట్‌ను గణనీయంగా ప్రభావితం చేయలేదని ఈ డేటా సూచిస్తోంది. పెట్టుబడిదారులు, కొనుగోలుదారులు హైదరాబాద్‌ను ఇప్పటికీ లాభదాయకమైన రియల్ ఎస్టేట్ గమ్యస్థానంగా చూస్తున్నారు.

# 20న తెలంగాణ బంద్...

వరంగల్, జూన్ 16, భారతదేశంలో మావోయిస్టుల ఉనికిని పూర్తిగా అంతమొందించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం వివిధ రాష్ట్రాలతో సమన్వయంతో ముందుకు సాగుతోంది. ఈ వ్యూహంలో భాగంగా.. ఇటీవల కాలంలో 'ఆపరేషన్ కగార్'పేరుతో అటవీ ప్రాంతాల్లో తీవ్రమైన గాలింపు చర్యలు చేపట్టి, మావోయిస్టులను అణచివేసే ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఈ ఆపరేషన్‌లో ఇప్పటికే వందల సంఖ్యలో మావోయిస్టులు ఎన్‌కౌంటర్లలో మరణించారు.వీరిలో దశాబ్దాలుగా పార్టీలో కీలక భూమిక పోషించిన నాయకులు కూడా ఉన్నారు. కేంద్ర బలగాల ఈ చర్యలను మానవ హక్కుల సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. శాంతియుత చర్చలకు పిలుపునిస్తున్నాయి.అయినప్పటికీ.. కేంద్ర ప్రభుత్వం మాత్రం ఏ మాత్రం వెనకడుగు వేయకుండా.. మావోయిస్టుల ఏరివేతనే తమ ప్రధాన లక్ష్యంగా కొనసాగిస్తోంది.'ఆపరేషన్ కగార్' అనేది మావోయిస్టుల ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో వారినిబలహీనపరచడానికి, వారి కార్యకలాపాలను పూర్తిగా నిలిపివేయడానికి కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నేతృత్వంలో చేపట్టిన ఒక సమగ్ర సైనిక చర్య. ఈ ఆపరేషన్‌లో సీఆర్‌పీఎఫ్, గ్రేహౌండ్స్ వంటి ప్రత్యేక బలగాలు, రాష్ట్రపోలీసు దళాలు కలిసి పనిచేస్తాయి. దట్టమైన అటవీ ప్రాంతాలు, ఏజెన్సీ ప్రాంతాలను జల్లెడ పట్టి, మావోయిస్టుల స్థావరాలను ధ్వంసం చేయడం, వారి సరఫరా మార్గాలను తెగ్గొట్టడం ఈ ఆపరేషన్ ముఖ్యలక్ష్యాలు.మావోయిస్టుల వ్యూహాలకు అనుగుణంగా, గెరిల్లా తరహా పోరాటంలో నిష్ణాతులైన బలగాలతో ఈ ఆపరేషన్ చేపడతారు. మావోయిస్టుల హింసాత్మక చర్యల వల్ల సాధారణ ప్రజలు, గిరిజనులు పడుతున్నకష్టాలకు ముగింపు పలకడమే ఈ ఆపరేషన్ వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం. అయితే.. ఈ ఆపరేషన్ల సమయంలో అమాయకులు కూడా బలవుతున్నారని.. సరైన న్యాయ ప్రక్రియ పాటించడం లేదని మానవ హక్కులసంఘాలు విమర్శిస్తున్నాయి.. శాంతియుత పరిష్కారం కోసం ప్రయత్నాలు చేయాలని కోరుతున్నాయి.'ఆపరేషన్ కగార్'ను తీవ్రంగా ఖండిస్తూ.. దానికి నిరసనగా మావోయిస్టులు ప్రతిస్పందించారు. ఈ నెల 20వ తేదీన తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా బంద్‌కు పిలుపునిచ్చారు. 'తెలుగు రాష్ట్రాల బంద్‌కు ప్రజలు సహకారం అందించి, విజయవంతం చేయాలని' కోరుతూ మావోయిస్టు నేత జగన్ పేరుతో ఒక లేఖనువిడుదల చేశారు. ఈ లేఖలో తమ డిమాండ్లను, ఆపరేషన్‌పై తమ వ్యతిరేకతను తెలియజేశారు.మావోయిస్టు నేతలు బంద్‌కు పిలుపునివ్వడంతో.. భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి. ఏఓబీ (ఆంధ్ర-ఒడిశాసరిహద్దు), తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులతో పాటు అటవీ, ఏజెన్సీ ప్రాంతాల్లో భద్రతను గణనీయంగా ముమ్మరం చేశారు. ప్రధాన రహదారులపై, సరిహద్దు చెక్‌పోస్ట్‌ల వద్ద ఇరువైపులా వెళ్లే వాహనాలను క్షుణ్ణంగాతనిఖీ చేస్తున్నారు. మావోయిస్టులు బంద్ సమయంలో విధ్వంసక చర్యలకు పాల్పడే అవకాశం ఉందని నిఘా వర్గాలు హెచ్చరించిన నేపథ్యంలో.. బలగాలు హై అలర్ట్‌లో ఉన్నాయి. దీంతో సరిహద్దు ప్రాంతాల్లో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. ప్రజల రాకపోకలపై తీవ్ర ప్రభావం పడింది. ఇది స్థానిక జనజీవనంపై, వ్యాపార కార్యకలాపాలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది

# తెలంగాణ ప్రయోజనాల కోసం వందసార్లైనా జైలుకు పోతాను-కేటీఆర్

**బీఆర్ఎస్ నేతలను వేధిస్తూ రేవంత్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నాడు**

**ఫార్ములా ఈ రేసుతో ప్రపంచానికి తెలంగాణ సత్తాను బీఆర్ఎస్ చాటితే, అందాల పోటీలతో రాష్ట్రం పరువును కాంగ్రెస్ తీసింది**

**42శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండానే లోకల్ బాడీ ఎలక్షన్స్ కు పోతున్న కాంగ్రెస్ కపట నైజాన్ని బీసీలు గమనిస్తున్నారు**

**కేసులు, వేధింపులతో ప్రశ్నించడం ఆపేస్తామనుకుంటే అది కాంగ్రెస్ ప్రభుత్వ అజ్ఞానమే**

**ప్రజలందరి ముందు లై డిటెక్టర్ పరీక్షకు రమ్మంటే రాని పిరికిపంద రేవంత్ రెడ్డి**

**ఫార్ములా కేసులో వంద సార్లు పిలిచినా వెళతాను. వంద సార్లు నిజమే చెపుతాను- కేటీఆర్**



**జూబ్లీహిల్స్ ప్రజాబలం ప్రతినిధి:** ఫార్ములా ఈ రేసు కేసులో తనను అరెస్ట్ చేయించే ఆలోచనలో రేవంత్ రెడ్డి ఉన్నాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారకరామారావు సంచలన ఆరోపణలు చేశారు.

హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచడం కోసం తీసుకున్న నిర్ణయం కారణంగా ఒకసారి కాదు వందసార్లు జైలుకు వెళ్లడానికి కూడా తాను సిద్దమే అని స్పష్టం చేశారు. ఏసీబీ విచారణకు హాజరయ్యే ముందు తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడిన కేటీఆర్, ఫార్ములా ఈ రేసు ను హైదరాబాద్ తీసుకొచ్చి నగర ప్రతిష్టను ఇనుమడింపచేసింది కేసీఆర్ ప్రభుత్వం అయితే అందాల పోటీలతో ప్రపంచం ముందు తెలంగాణ పరువు తీసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని విరుచుకుపడ్డారు. కాళేశ్వరం కమిషన్ ముందు కేసీఆర్, హరీష్ రావు లను కూర్చోబెట్టి, తనను ఏసీబీ విచారణకు పిలిపించి రేవంత్ రెడ్డి రాక్షసానందం పొందుతున్నాడని విమర్శించారు. తమ మీద అక్రమ కేసులు బనాయించి వేధించినంత మాత్రాన ప్రజల తరఫున ప్రశ్నించడం ఆపేస్తామనుకుంటే అది కాంగ్రెస్ ప్రభుత్వ అవివేకం, అజ్ఞానం అవుతుందన్నారు. ఒక్క కేసు కాదు 1000 కేసులు పెట్టినా ప్రశ్నించడం మానమన్న కేటీఆర్, కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై ప్రజల తరుపున నిలదీస్తూనే ఉంటామన్నారు. వేధింపులతో, కేసులతో ఏదో సాధిస్తామన్న భ్రమలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్న కేటీఆర్, తెలంగాణ ఉద్యమంలోనే జైలుకు వెళ్లిన తాము అన్నిటికీ తెగించే రేవంత్ రెడ్డి అరాచకాలపై కొట్లాడుతున్నామన్నారు. దేశంలోని న్యాయస్థానాలు, చట్టాల మీద తమకు అపార గౌరవం ఉందని కేటీఆర్ తెలిపారు. నిజం నిలకడ మీదనే తెలుస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఫార్ములా ఈ కేసులో విచారణకు రమ్మనడం ఇది మూడోసారి అన్న కేటీఆర్, ఇంకో వంద సార్లు పిలిచినా పోతానని, వంద సార్లు నిజమే చెపుతానని కేటీఆర్ అన్నారు. ఫార్ములా ఈ రేసు వ్యవహారాన్ని శాసనసభ సమావేశాల్లో చర్చిద్దామంటే కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోయిందని గుర్తుచేశారు.రేవంత్ రెడ్డి కూడా ఏసీబీ కేసు ఎదుర్కుంటున్న నేపథ్యంలో దమ్ముంటే లై డిటెక్టర్ పరీక్షకు రమ్మంటే ఇంతవరకు పిరికిపంద రేవంత్ నుంచి స్పందన రాలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని కామారెడ్డి డిక్లరేషన్ లో చెప్పిన కాంగ్రెస్ పార్టీ, ఆ విషయాన్ని పక్కకుపెట్టి లోకల్ బాడీ ఎన్నికలకు సిద్ధమవుతున్నదని కేటీఆర్ చెప్పారు. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వకుండానే స్థానిక సంస్థల ఎన్నికలకు పోతున్న కాంగ్రెస్, రేవంత్ కపట నైజాన్ని బీసీలు గమనిస్తున్నారని తెలిపారు. ఎలక్షన్లు వచ్చినప్పుడు మాత్రమే రైతుబంధు వేస్తున్న విషయాన్ని రైతులు, నెలకు 2500 ఎగ్గొట్టిన మోసాన్ని ఆడబిడ్డలు, 2 లక్షల ఉద్యోగాలు అని చెప్పి తప్పించుకుంటున్న తీరును యువత గమనించి నిలదీస్తున్నారు కాబట్టే డైవర్షన్ కోసం కమీషన్లు, ఎంక్వైరీలని రేవంత్ రెడ్డి హంగామా చేస్తున్నాడని కేటీఆర్ ఆరోపించారు. అధికారం కోసం అడ్డమైన హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి చెప్పుకోవడానికి, చూపించుకోవడానికి ఒక్క మంచి పని లేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

కాంగ్రెస్ దున్నపోతు ఈనింది అనగానే దుడ్డెను కట్టేయమని బిజెపి అంటున్నదని కేటీఆర్ విమర్శించారు.

ఈ రెండు పార్టీల అక్రమ సంబంధం, దొంగ నాటకాలు తెలంగాణ ప్రజలకు అర్థమయ్యాయని చెప్పారు.

తెలంగాణ ప్రయోజనాలను కాపాడడం కోసం, ప్రజల రక్షణ కోసం ఆనాడైనా ఈనాడైనా ఏనాడైనా ఉండేది బీఆర్ఎస్సే అని కేటీఆర్ స్పష్టం చేశారు. స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అన్నారు. ఒకరిద్దరిని మాత్రమే జైల్లో పెట్టే కాంగ్రెస్ ప్రభుత్వానికి లక్షలాది కేసీఆర్ సైనికులను టచ్ చేసే ధైర్యం లేదన్నారు కేటీఆర్.

## జగిత్యాలలోని నవాదుర్గ ఆలయం రెండో వార్షికోత్సవం సందర్భంగా స్థానిక మహిళలతో కలిసి కుంకుమ పూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

### సంప్రదాయబద్దంగా స్వాగతం పలికిన ఆలయ అర్చకులు

### ఎమ్మెల్సీ కవితలో ప్రత్యేక పూజలు చేయించిన అధికారులు



**జగిత్యాలప్రజాబలం ప్రతినిధి:** అనంతరం కవిత మీడియాతో మాట్లాడుతూ.. మా ఎంపీ దామోదర్ రావు గారు ఎంపీ లాడ్స్ నుంచి రూ.90 లక్షలు ఆలయ అభివృద్ధి కోసం ఇచ్చారు.. జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దావ వసంత సురేష్ గారు మరో రూ.10 లక్షలు ఇచ్చారు

వానాకాలం పంట సీజన్ మొదలైంది.. రైతులు రైతు భరోసా సాయం కోసం ఎదురుచేసుతున్నారు

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకసారి మాత్రమేరైతు భరోసా ఇచ్చింది.. అది కూడా 60 శాతం మంది రైతులకే ఇచ్చింది..

మిగిలిన 40 శాతం మందికి ఎప్పుడు రైతు భరోసా ఇస్తారో ప్రభుత్వం చెప్పాలి

నిరుడు యాసంగిలో ఇచ్చినట్టు మూడు ఎకరాల భూమి ఉన్న రైతులకే భరోసా ఇస్తారా. రైతులందరికీ ఇస్తారా అనే దానిపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలి

అసెంబ్లీ ఎన్నికలకు ముందు రైతులకు, ప్రజలకి ఎన్నో హామీలిచ్చి అందరినీ మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది

రైతు భరోసా సహా అన్ని హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం మోసం చేసింది.

పింఛన్లు పెంచలేదు.. మహిళలకు రూ.2,500 ఇవ్వలేదు.. ఇలా అన్ని హామీలను కాంగ్రెస్ ఎగవేసింది

హామీల అమలు పై, సర్కారు చేస్తోన్న అక్రమాలపై ప్రశ్నిస్తున్నామని మా పార్టీ అధినేత కేసీఆర్ గారు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్ రావు లకు నోటీసులు ఇచ్చి ఈ ప్రభుత్వం వేధింపులకు గురి చేస్తోంది

మొన్ననే కాళేశ్వరం కమిషన్ పేరుతో కేసీఆర్ గారిని విచారణ చేసింది

ఈ రోజు కేటీఆర్ గారిని ఏసీబీ విచారిస్తోంది

మేం వేధింపులకు భయపడే వాళ్ళం కాదు..

కేటీఆర్ గారు విచారణకు హాజరయ్యారు

కేటీఆర్ విచారణ సందర్భంగా ఈ ప్రభుత్వం తెలంగాణ భవన్ తాళం వేయడం దుర్మార్గం

మా కార్యకర్తలు, నాయకులను బయటికి రానివ్వకుండా అడ్డుకోవడం దారుణం

మా పార్టీ లోపాలను సవరించుకుంటాం.. మా మీద ఎవరైనా దాడికి వస్తే కలిసికట్టుగా ఎదుర్కొంటాం

## మళ్లీ వెయిటింగ్...

హైదరబాద్, జూన్ 16, తెలంగాణ మంత్రి వర్గ విస్తరణ జరిగిన తర్వాత ఏదో జరుగుతుందని అందరూ అనుకున్నారు. అలా ఆశించిన వారికి నిరాశ మిగిలింది. కానీ గతం కంటే భిన్నంగా ఈసారి మంత్రివర్గ విస్తరణ జరిగి వారం రోజుల గడుస్తున్నా అసంతృప్తి పెద్దగా లేదు. దాదాపు రెండేళ్ల తర్వాత జరిగిన మంత్రి వర్గ విస్తరణ జరిగితే పెద్దయెత్తున అసంతృప్తి చెలరేగుతుందని అందరూ భావించారు. మంత్రి పదవులు కోరుకునే వారి సంఖ్య ఎక్కువగా ఉండటంతో పాటు ఇంకా ఆరు మంత్రి పదవులు భర్తీ చేయాల్సి ఉండటంతో అందరూ ఆశలు పెంచుకున్నారు. సామాజిక కోణంలోనూ, ప్రాంతాల వారీగా, జిల్లాల వారీగా తమకు అవకాశం లభిస్తుందని చాలా మంది అనుకున్నారు. విస్తరణ జరిపితే అసంతృప్తి జ్వాలలు పెరుగుతాయని అంచాన వేసారంటున్నారు. అందుకే హైకమాండ్ కూడా ఇంతకాలం వాయిదా వేసుకుంటూ వస్తుంది. అయితే హైకమాండ్ తెలివిగా మూడు పోస్టులను మాత్రమే భర్తీ చేసింది.అదీ రెండు సామాజికవర్గాలకు చెందిన వారిని మాత్రమే ఎంపిక చేసింది. ఎస్సీ మాల సామాజికవర్గం నుంచి గడ్డం వెంకటస్వామిని ఎంపిక చేసింది. ఈయనతో పాటు అదే జిల్లాకు చెందిన సీనియర్ నేత ప్రేమ్ సాగర్ రావు తనకు మంత్రి పదవి ఇవ్వాలని కోరుకున్నప్పటికీ ఆయనకు లభించలేదు. కానీ ప్రేమ్ సాగర్ రావును తర్వాత కాంగ్రెస్ అగ్రనేతలు మాట్లాడి ఆయనకు నచ్చ చెప్పారు. తన నియోజకవర్గానికి తానే రాజు.. తానే మంత్రి అనిచెప్పి కార్యకర్తలకు సర్దిచెప్పారు. దీంతో తాను పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉన్నానని ప్రకటించారు. హైకమాండ్ నిర్ణయాన్ని శిరసావహిస్తామని ప్రేమ్ సాగర్ రావు ప్రకటించి ప్రత్యర్థుల ఆశలపై ఆయన నీళ్లు చల్లారు.దీంతో ఆదిలాబాద్ జిల్లాలో అసంతృప్తి లేనట్లే అనుకోవాలి.

# ఇక స్థానిక పోరు..

హైదరాబాద్, జూన్ 16,తెలంగాణలో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల సందడి మొదలైంది. తాజాగా మంత్రి పొంగులేటి ఎన్నికల షెడ్యూలుపై కీలక అప్డేట్ ఇచ్చారు. జూన్ నెలాఖరులోగా నోటిఫికేషన్ విడుదలవుతుందని చెప్పారు. రేపు జరగబోయే కేబినెట్ భేటీలో ఎన్నికల నిర్వహణ తేదీపై స్పష్టత వస్తుందన్నారు. ముందుగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఆ తర్వాత సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్నట్లు చెప్పారు.తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి మొదలైంది. మంత్రుల వరుస ప్రకటనలతో రాష్ట్రంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. క్షేత్రస్థాయిలో రాజకీయ నాయకులు, ఆశావహులలో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు, ప్రతిపక్ష పార్టీలు కూడా ఎన్నికల సన్నాహాల్లో నిమగ్నమయ్యాయి. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన షెడ్యూలుపై తాజాగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక అప్డేట్ ఇచ్చారు.జూన్ నెలాఖరులో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుందని చెప్పారు. రేపు జరగబోయే కేబినెట్ భేటీలో చర్చించి ఎన్నికల తేదీపై స్పష్టత ఇస్తామని ప్రకటించారు. ముందుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరుగుతాయాని.. ఆ తర్వాత సర్పంచ్ (గ్రామ పంచాయతీ), మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికే గ్రామాల్లో, పంచాయతీల్లో వార్డుల విభజన, ఓటరు జాబితా తయారీ పనులను పూర్తి చేసిందన్నారు. ఎంపీటీసీల విభజన, ఓటరు జాబితాను కూడా సిద్ధం చేసి ఎన్నికలకు సన్నద్ధమవుతోందని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరుగుతున్న తొలి స్థానిక సంస్థల ఎన్నికలు ఇవి. గత ఏడాదే ఎన్నికలు నిర్వహించాలనుకున్నా వాయిదా పడుతూ వస్తున్నాయి. ఈ ఎన్నికలను ఇప్పుడు నిర్వహించడం ద్వారా క్షేత్రస్థాయిలో తమ పట్టును బలోపేతం చేసుకోవాలని కాంగ్రెస్ భావిస్తోంది. ఇటీవల అమలు చేసిన రైతు భరోసా, మహాలక్ష్మి వంటి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి లబ్ధి పొందాలని చూస్తోంది. మరోవైపు ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ కూడా ఈ ఎన్నికలను తమ బలాన్ని తిరిగి నిరూపించుకునే అవకాశంగా చూస్తోంది.గ్రామస్థాయిలో తమ కార్యకర్తలను, నాయకులను క్రియాశీలం చేసేందుకు ఈ ఎన్నికలను వినియోగించుకోవాలని యోచిస్తోంది. బీజేపీ కూడా లోక్‌సభ ఎన్నికల విజయం తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ మెరుగైన ఫలితాలు సాధించి రాష్ట్రంలో తమ ఉనికిని మరింత పటిష్టం చేసుకోవాలని చూస్తోంది.మంత్రుల ప్రకటనల నేపథ్యంలో త్వరలోనే ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. దీంతో రాష్ట్రంలో రాజకీయ వేడి మరింత రాజుకోనుంది. అన్ని పార్టీలు తమ అభ్యర్థుల ఎంపిక, ప్రచార వ్యూహాలపై దృష్టి సారించనున్నాయి. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు పోటీకి సిద్ధమవుతున్నారు. గ్రామాల్లో పాగా వేసి ఓటరు దేవుళ్లను తమవైపు తిప్పుకునే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.

రాష్ట్ర ఎన్నికల సంఘం జూన్ 2025 చివరి నాటికి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనుంది. మొదటగా ఓఖుఅ, జిఖుఅ ఎన్నికలు, ఆ తర్వాత సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది.జూలై లేదా ఆగస్టు 2025లో ఎన్నికలు జరగవచ్చు. పోలింగ్ కేంద్రాలు, బూత్‌లు, బ్యాలెట్ బాక్స్‌ల ఏర్పాటు, మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.

రాజకీయ పార్టీల వ్యూహాలు

కాంగ్రెస్: అధికార పార్టీగా, గ్రామీణ ప్రాంతాల్లో తమ పట్టు బలోపేతం చేసుకోవడానికి ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం, భూభారతి వంటి పథకాలపై దృష్టి సారించింది.

ఃఖీః: ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ గత ఎన్నికల్లో తమ ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు కసరత్తు చేస్తోంది

.బీజేపీ: రాష్ట్రంలో తమ ఉనికిని పెంచేందుకు ఈ ఎన్నికలను కీలక అవకాశంగా భావిస్తోంది.

రిజర్వేషన్‌పై చర్చ

బీసీ రిజర్వేషన్‌ను 42%కి పెంచాలనే ప్రతిపాదనపై చర్చ జరుగుతోంది. రాష్ట్ర బీసీ కమిషన్ దీనిపై నివేదిక సిద్ధం చేస్తున్నప్పటికీ, బీజేపీ ఎంపీ ఆర్. కృష్ణయ్య ఈ ప్రతిపాదనపై విమర్శలు వ్యక్తం చేశారు. ఈ అంశం ఎన్నికల సన్నాహాల్లో ముఖ్యమైన సవాలుగా మారింది.

## జూబ్లీ బై పోల్ కోసం పార్టీల కసరత్తు

హైదరాబాద్, జూన్ 16, తెలంగాణ రాజకీయాల్లో ఓ వెలుగు వెలిగిన బీఆర్ఎస్ పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. తెలంగాణ రాజకీయాల్లో ఇప్పటి వరకూ సిట్టింగ్ ఎమ్మెల్యే మరణిస్తే, తిరిగి ఆ కుటుంబంలోని వ్యక్తులకే ఎమ్మెల్యే సీటు కేటాయించడంతోపాటు, మిగతా పార్టీలు కూడా పోటీకి దూరంగా ఉండేవి. కానీ తాజా రాజకీయాల్లో అటువంటి ఆనవాయితీకి చెక్ పెట్టేశాయి ప్రధానపార్టీలు. ఈ క్రమంలో 6 నెలల్లోపే జూబ్లిహిల్స్ నియోజకవర్గానికి ఉపఎన్నికలు నిర్వహించే అవకాశాలున్నాయి. సిట్టింగ్ సీటును తిరిగి దక్కించుకునే వ్యూహంతో బీఆర్ఎస్ , ఈసారైనా సత్తా చాటేందుకు అధికార కాంగ్రెస్, తామేం తక్కువ కాదంటూ బిజెపి.. ఇలా మూడు పార్టీలు టార్గెట్ జూబ్లీహిల్స్ అంటూ ఇప్పటి నుండే ఎమ్మెల్యే అభ్యర్థుల వేటలో బిజీగా ఉన్నాయి.బిఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న మాగంటి గోపీనాథ్ స్థానంలో తిరిగి బిఆర్ఎస్ అభ్యర్థి మాత్రమే విజయం సాధించాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ జూబ్లిహిల్స్ సీటు వదులుకోకూడదనే ఉద్దేశంతో బీఆర్ఎస్ ఉంది. 2014లో టీడీపీ నుండి ఎమ్మెల్యేగా గెలిచిన గోపీనాథ్, ఆ తరువాత బీఆర్ఎస్ లో చేరడం 2018, 2023 ఎన్నికల్లో వరుసగా రెండుసార్లు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా గెలవడంతోపాటు, ఇన్నాళ్లు పార్టీకి నమ్మిన బంటులా ఉన్నారు. మాగంటి గోపీనాథ్ కు కేసీఆర్ కుటుంబంతో మంచి సాన్నిహిత్యం ఉంది. ఇటీవలగోపీనాథ్ పార్థివదేహం వద్ద కేసీఆర్ కంటతడి పెట్టుకున్నారంటే సెంటిమెంట్ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. కష్టకాలంలో పార్టీని నమ్ముకోవడంతోపాటు, అధికార పార్టీ ప్రలోభాలకు లొంగకుండా తన విధేయతనుచాటుకున్న మాగంటి గోపీనాథ్ కుటుంబంలో ఆసక్తి ఉన్నవారికే ఎమ్మెల్యే సీటు కేటాయించాలని బీఆర్ఎస్ భావిస్తోంది. ఒకవేళ పోటీకి మాగంటి గోపీనాథ్ కుటుంబ సభ్యులకు ఆసక్తి లేకపోతే, పీజేఆర్ కుమారుడువిష్ణువర్ధన్ రెడ్డి ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. బిఆర్ఎస్ లో మాగంటి కుటుంబమే బరిలోకి దిగుతుందా, లేక పిజేఆర్ వారసత్వం పోటీ ఇస్తుందా అనే ఆసక్తి నెలకొందిజూబ్లీహిల్స్నియోజకర్గంపై కాంగ్రెస్ లెక్కలు మరోలా ఉన్నాయి. హైదరాబాద్ లో జూబ్లీహిల్స్ కీలకమైన నియోజకవర్గం కావడంతో ఈసారి హస్తం జెండా ఎగురవేయాలని కాంగ్రెస్ భావిస్తోంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేఅభ్యర్థిగా మాజీ క్రికెటర్ మహ్మద్ అజారుద్దీన్ పోటీచేశారు. అప్పటి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ కు గట్టి పోటీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ లో మైనారిటి ఓట్లు అభ్యర్దుల గెలుపోటములు ప్రభావితం చేస్తాయి. ఈక్రమంలో ఈసారి బైపోల్ ఎన్నికల్లోనూ అజారుద్దీన్ కు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలనే భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే కాంగ్రెస్ లో అజార్ కు పోటీగా గట్టి లాబియింగ్ జరుగుతోంది. జూబ్లీహిల్స్ బరిలో నేనూఉన్నానంటూ పీజేఆర్ కూతరు విజయారెడ్డి సైతం ఇప్పటికే నియోజకవర్గం ప్రజలను ఆకట్టుకునేలా ప్రచారం మొదలుపెట్టారు. ఇలా అధికార పార్టీ నుండి ఎమ్మెల్యే టిక్కెట్ ఎవరికి కేటాయిస్తారనే ఉత్కంఠకొనసాగుతోంది.గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి పుంజుకుంది. అదే జోరు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలోనూ చూపించాలని కమలం నేతలు భావిస్తున్నారు. 2023 ఎన్నికల్లో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా లంకలదీపక్ రెడ్డి పోటీచేశారు. 25 వేల ఓట్లు సాధించి తామేం తక్కువ కాదంటూ నిరూపించారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బంధువైన దీపక్ రెడ్డి ప్రస్తుతం సికింద్రాబాద్ బిజెపి డివిజన్ ప్రెసిండెంట్ గాఎంపికై పార్టీలో యాక్టివ్‌గా ఉన్నారు. జూబ్లీహిల్స్ బైపోల్ లో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా తిరిగి దీపక్ రెడ్డిని నిలబెట్టే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఒకవేళ నిర్ణయం మారితే మరో ఇద్దరు మహిళా నేతలు బిజెపి నుండిఎమ్మెల్యే టిక్కెట్ కోసం పోటీపడుతున్నారు. గతంలో బిజెపి సీటు కోసం చివరి వరకూ ప్రయత్నం చేసి కీర్తిరెడ్డి, కిమ్స్ డైరెక్టర్ డాక్టర్ పద్మ కూడా బిజెపి జూబ్లీహిల్స్ టిక్కెట్ ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. ఇలా బిజెపిలోత్రిముఖ పోటీ హీటు పుట్టిస్తోంది.

## తెలంగాణ టీడీపీకి కాలం కలిసొస్తుందా...

హైదరబాద్, జూన్ 16, తెలంగాణలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తారా? ఇతర పార్టీల నుంచి నాయకులు చేరుతారా? ముఖ్యంగా బీఆర్ఎస్ నుంచి నేతలు తిరుగు ముఖం పడతారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఇటీవల ఓ మీడియా ఇంటర్వ్యూలో చంద్రబాబు సంచలన అంశాలు బయటపెట్టారు. తెలుగుదేశం జాతీయ పార్టీగా అవతరించనుందని జోస్యం చెప్పారు. ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు అండమాన్ నికోబార్ దీవుల్లోతెలుగుదేశం పార్టీ ఉనికి చాటుకున్న విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణలో పూర్వ వైభవం దిశగా అడుగులు వేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. దీంతో తెలంగాణ తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో ఒక రకమైన ఆశ కనిపిస్తోంది.తెలంగాణలో ఏర్పడిన రాజకీయ శూన్యతను తెలుగుదేశం పార్టీ భర్తీ చేస్తుందని వారంతా ఆశాభావంతో ఉన్నారు.1999 ఎన్నికల వరకు తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలమైన శక్తిగా ఉండేది. అప్పటి ఉమ్మడిరాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో కూడా తెలుగుదేశం పార్టీ బలమైన ఉనికి చాటుకుంటూ వచ్చింది. టిడిపి ఆవిర్భావం నుంచి ఏపీ కంటే తెలంగాణలోనే ఆ పార్టీకి ఎక్కువ సీట్లు వచ్చేవి. తెలంగాణలో అణగారిన వర్గాలకు,బీసీలకు ఎన్టీఆర్ ఎంతో ప్రాధాన్యం ఇచ్చేవారు. ఆ వర్గాల నుంచి నాయకత్వాన్ని కూడా తెప్పించింది ఎన్టీఆర్. దీంతో తెలంగాణలో టిడిపి బలమైన ముద్ర చాటుకోవడం వెనుక ఆ నేతల కృషి ఉంది. అయితే ఎప్పుడైతే తెలంగాణ సెంటిమెంట్ ప్రభావం ప్రారంభం అయ్యిందో.. అప్పటినుంచి తెలుగుదేశం పార్టీ క్రమేపి బలహీనపడుతూ వస్తోంది. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత 2014లో జరిగిన ఎన్నికల్లో ఆశించిన స్థాయిలో సీట్లు దక్కించుకుంది తెలుగుదేశం పార్టీ. కానీ కెసిఆర్ రాజకీయ దెబ్బకు టిడిపి పునాదులతో సహా కదిలిపోయింది. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో జత కలిసి దారుణంగా దెబ్బతింది తెలుగుదేశం పార్టీ. 2023 ఎన్నికల్లో పూర్తిగా పోటీ చేయలేదు. పక్కా రాజకీయ వ్యూహంతో ఏ రాజకీయ పార్టీకి మద్దతు ప్రకటించకుండా సైలెంట్ అయింది. అదే కెసిఆర్ నేతృత్వంలోని టిఆర్ఎస్ కు దారుణంగా దెబ్బతీసింది ఆ నిర్ణయం.తెలుగుదేశం పార్టీకి తెలంగాణలో బలమైన క్యాడర్ ఉంది. రాష్ట్ర విభజన తర్వాత ఆ పార్టీ కీలక నేతలంతా ఇతర పార్టీల వైపు వెళ్లారు. చివరకు ఇప్పుడు కాంగ్రెస్ సీఎంగా ఉన్న రేవంత్ రెడ్డి సైతం టిడిపిలో యాక్టివ్ గా పని చేసిన వారే. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉంటూ కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఆయన ఏకంగా ఈ రాష్ట్రానికి సీఎం అయ్యారు. అయితే టిడిపి క్యాడర్ ఉన్న వారిని సమన్వయ పరిచే నాయకత్వం లేదు. 2023 ఎన్నికలకు ముందు బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్ టిడిపి నాయకత్వ బాధ్యతలు తీసుకున్నారు. పార్టీకి ఒక ఊపు తెచ్చారు. అయితే ఇంతలో ఏపీలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం అధినేత చంద్రబాబును అవినీతి కేసుల్లో జైల్లో పెట్టింది. ఆ సమయంలో తెలంగాణకు ఎన్నికలు జరగడంతో పార్టీ పోటీ చేయడానికి ముందుకు రాలేదు. ఈ నిర్ణయంతో విభేదించిన కాసాని జ్ఞానేశ్వర్ పార్టీకి రాజీనామా చేసి కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ లో చేరారు. అయితే చంద్రబాబు తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయంతో టిడిపి శ్రేణులు.. పరోక్షంగా కాంగ్రెస్ వైపు మళ్లాయి. అక్కడ రేవంత్ రూపంలో ఒకప్పటి టిడిపి నేత కనిపించడంతో ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశాయి టిడిపి శ్రేణులు.తద్వారా ఒక్కప్పటి టిడిపి నేత రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు. టిడిపిని దారుణంగా దెబ్బతీసిన కేసిఆర్ మాజీ అయ్యారు.అయితే తెలంగాణలో టిడిపి బలోపేతం కావడానికి ఓ మంచి అవకాశం వచ్చింది. ప్రస్తుతం అక్కడ టిడిపికి కేడర్ ఉంది. ఆపై బిజెపి సైతం ఉనికి చాటుకుంటూ వస్తోంది. ఆ పార్టీకి క్షేత్రస్థాయిలో బలం లేదు. టిడిపికి ఇప్పటికీ గ్రామస్థాయి క్యాడర్ ఉంది. ఒకవేళ బిజెపితో పొత్తు పెట్టుకుంటే.. రెండు పార్టీలు సమన్వయంతో వ్యవహరిస్తే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంది.

# అంబర్ పేట లో వి. హనుమంతరావు జన్మదిన వేడుకలు ..






వి.హనుమంతరావు జన్మదినం సందర్భంగా వారి నివాసం వద్ద ఏర్పాటు చేసి వేడుకల్లో పాల్గొని హనుమంతరావు కి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్..

హనుమంతరావుతో కలిసి జీహెచ్ఎంసీ కార్మికులు , విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,మేయర్ గద్వాల విజయ లక్ష్మీ, ఎమ్మెల్యే దానం నాగేందర్ , వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి ఇతర ముఖ్య నేతలు

మంత్రి పొన్నం ప్రభాకర్

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమంతరావు కి శుభాకాంక్షలు..

ఆయన జన్మదినం సందర్భంగా హైదరాబాద్ పారిశుద్ధ్య కార్మికులతో సహపంక్తి భోజనం చేస్తూ కాంగ్రెస్ పార్టీ విధానాలను బలహీన వర్గాల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న అభిమానాన్ని చూపెడుతున్నాం

మా ప్రభుత్వం మరోసారి బలహీన వర్గాల అంశంపై చాలా స్పష్టంగా ఉంది

బలహీన వర్గాలకు సంబంధించిన రిజర్వేషన్లు వారి సంక్షేమం పై మా ప్రభుత్వం కట్టుబడి ఉంది

బలహీన వర్గాలకు ఏదైనా న్యాయం జరిగింది అంటే అది కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే జరిగింది

అధికారంలో 10 సంవత్సరాలు ఉన్న వారు బలహీన వర్గాల గురించి మాట్లాడితే అవివేకం.. దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది..

మా నాయకుడు రాహుల్ గాంధీ గారి సూచన మేరకు తెలంగాణ ప్రభుత్వం బలహీన వర్గాల అభివృద్ధికి వారి సంక్షేమానికి రాజకీయ విద్యా, ఉపాధి కల్పనల లో తీసుకుంటుంది..

***అంబర్‌పేట హనుమంతరావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్***

అంబర్‌పేటలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ శ్రీ వి. హనుమంతరావు జన్మదినం సందర్భంగా వారి నివాసం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా హనుమంతరావు గారికి కేక్ తినిపించి టీపిసిసి చీఫ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పార్టీకి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేష్ కుమార్ గౌడ్ గారిని, హనుమంతరావు గారిని పార్టీ శ్రేణులు భారీ గజమాలతో సన్మానించారు

ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొని ఉత్సాహంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.

***మాజీ ఎంపీ వి. హనుమంతరావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయనను అంబర్ పేట తన నివాసంలో కలిసి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి***

## జూన్ 27 నుండి రాష్ట్ర ప్రీమియర్ ఇండస్ట్రియల్ ఇన్నొవేషన్ టెక్నాలజీ ఎక్స్‌పో

హైదరాబాద్, జూన్ 16,తెలంగాణ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఈఖఅఅఎ), 108 సంవత్సరాల ప్రాచీన వాణిజ్య సంస్థ, జూన్ 27 నుండి 29 వరకు హిటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్, హైదరాబాద్‌లో ఇండస్ట్రియల్ ఇన్నొవేషన్ అండ్ టెక్నాలజీ ఎక్స్‌పో (ఎమిఇచీ 2025) రెండవ ఎడిషన్‌ను నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ ధమ్మకుంట శ్రీధర్ బాబు గారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించనున్నారు. ఈఖఅఅఎ అధ్యక్షుడు డా. సురేష్ సింగాల్మాట్లాడుతూ, "సాంకేతికతను ప్రోత్సహించడం ద్వారా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచి, ఆత్మనిర్భర్ భారత్ దిశగా అడుగులు వేయడమే ఈ ఎక్స్‌పో యొక్క ముఖ్య ఉద్దేశం" అన్నారు

ఇందులో ప్రధాన ఆకర్షణలు:

దేశమంతటినుంచి 110 స్టాల్స్, ముఖ్యంగా మొబిలిటీ, రిన్యూవబుల్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, స్మార్ట్ టెక్నాలజీ, ప్యాకేజింగ్, కోల్డ్ స్టోరేజ్, మెషీన్ టూల్స్, ఆటోమేషన్ టెక్నాలజీస్ ప్రదర్శన. 15,000 మందికి పైగా సందర్శకులు రానున్నట్లు అంచనా. ఉచిత ప్రవేశం, ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రవేశం కలదు. ఈఖఅఅఎ అధ్యక్షుడు డా. సురేష్ సింగాల్ మాట్లాడుతూ, "ఈ ఏడాది ఎడిషన్ మరింత విస్తృతంగా, ప్రభావవంతంగా జరగనుంది. ఇది భారత పరిశ్రమ భవిష్యత్‌కు వీక్షణం అందించే వేదికగా నిలవనుంది" అన్నారు. ఈ ఎక్స్‌పోను భారత ఓఓఇ మంత్రిత్వ శాఖ (ఖఓ స్కీమ్ ద్వారా), తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఇన్వెస్ట్ ఇండియా (నీతి ఆయోగ్), నాస్కామ్, టీ-హబ్, ఔఎఅ, ం-చినీతీఎబ, ంఉఖీఇఆఅూ, ంఎఅ, ఖీఎఅఉ వంటి ప్రముఖ సంస్థలు మద్దతు ఇస్తున్నాయి. ఎక్స్‌పో కన్వీనర్ విమ్లేష్ గుప్తా మాట్లాడుతూ, "ఎమిఇచీ ఎగ్జిబిషన్ మాత్రమే కాకుండా, పరిశ్రమల రూపాంతరం కోసం వ్యూహాత్మక వేదిక. ఇది సంప్రదాయ పరిశ్రమల బలం మరియు స్టార్టప్స్ సృష్టించగల శక్తిని కలుపుతుంది" అని వివరించారు. నాస్కామ్ మరియు టీ-హబ్ కోసం ప్రత్యేకంగా 20 స్టాల్స్ కలిగిన విడి ప్యావిలియన్‌లు ఏర్పాటు చేయబడతాయి. ఇది కొత్త ఆవిష్కరణలు, వ్యాపార మోడళ్లకు వేదికగా నిలుస్తుంది. ఈఖఅఅఎ వైస్ ప్రెసిడెంట్ కేకే మహేశ్వరి మాట్లాడుతూ, "ఇన్నొవేషన్ మరియు స్టార్టప్‌లను ప్రోత్సహించడం పరిశ్రమల ఎదుగుదలకు కీలకం. ఈ ఎగ్జిబిషన్‌ను ప్రతి సంవత్సరం నిర్వహించేలా మారుస్తాం" అని చెప్పారు. ఈ ఎక్స్‌పోకు ట్రూజాన్ సోలార్ (సన్‌టెక్), మార్గదర్శి చిత్ర ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ తదితర సంస్థలు ప్రాయోజకులుగా మద్దతు ఇస్తున్నాయి.

## మన్నవరానికి బిజెపి తెదేపా గ్రహణం



శ్రీకాళహస్తి జూన్ 16 శ్రీకాళహస్తి : మన్నవరంలో ఎన్టిపిసి బెల్ సంయుక్తంగా నిర్మింప తలపెట్టిన ఎన్బిపిపిఎల్ విద్యుత్ ఉపకరణాల తయారీ ప్రాజెక్టు భారతీయ జనతా పార్టీ తెలుగుదేశం పార్టీల కుట్ర కారణంగానే మధ్యం తరంగా ఆగిపోయిందని తిరుపతి మాజీ ఎంపీ చింతా మోహన్ అన్నారు. శ్రీకాళహస్తిలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాల్లో 20వేల మందికి పైగా ప్రత్యక్షంగాను పరోక్షంగాను ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సదుద్దేశంతో నాటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మన్నవరం సమీపంలో ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. కేంద్రంలో బిజెపి అధికారం లోకి రాగానే ప్రాజెక్టులో ఉత్పత్తులను ఆపేయడంతోపాటు తదుపరి నిర్మాణాలను పూర్తిగా ఆపేసినట్లు పేర్కొన్నారు. దీంతో శ్రీకాళహస్తి ప్రాంతంలోని నిరుద్యోగులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కూటమిలో బిజెపి భాగస్వాములుగా ఉన్నందున కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి ప్రాజెక్ట్ చూడాలని డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో తాత్కాలిక ప్రజాప్రతిన పనిచేస్తున్న ఉద్యోగ గ్రంథాన్ని పెర్మనెంట్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## ఇజ్రాయెల్‌పై అణుదాడి హామీ ఇవ్వలేదు.. ఇరాన్ ప్రకటనను ఖండించిన పాకిస్థాన్

న్యూ ఢిల్లీ జూన్ 16 ;ఇజ్రాయెల్-ఇరాన్ దేశాల మధ్య జరుగుతున్న దాడులు, ప్రతిదాడులతో ప్రస్తుతం పశ్చిమాసియా ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ క్రమంలో ఇరాన్‌కు చెందిన ఐఆర్‌జీసీ జనరల్ మొహసిన్ రెజాయి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయెల్ తమపై అణుబాంబును ప్రయోగిస్తే.. పాకిస్థాన్ రంగంలోకి దిగి దానిపై న్యూక్లియర్ అటాక్ చేస్తుందని వ్యాఖ్యానించారు. రెజాయి వ్యాఖ్యలు ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలపై ఇస్లామాబాద్ తాజాగా స్పందించింది. రెజాయి వ్యాఖ్యలను పాక్ కొట్టిపారేసింది. ఈ మేరకు పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ స్పష్టతనిచ్చారు. అణు దాడికి సంబంధించి ఇరాన్‌కు ఎలాంటి హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. అయినప్పటికీ.. ఇజ్రాయెల్‌తో జరుగుతున్న విస్తృత వివాదంలో ఇరాన్‌కు తమ మద్దతు ఉంటుందని తెలిపారు. 'ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ఇరాన్‌కు మా మద్దతు తెలిపాం. అణుదాడి మామీ ఇవ్వలేదు. అణు ఆయుధాలను కేవలం మా ప్రజలు, మా దేశ రక్షణ కోసం మాత్రమే ఉపయోగిస్తాం' అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ అప్రకటిత అణ్వాయుధాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇది విస్తృత ప్రాంతీయ సంఘర్షణను మరింత పెంచుతుందని వ్యాఖ్యానించారు. ఇరాన్ ప్రభుత్వం అధీనంలోని ఓ టెలివిజన్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రెజాయి మాట్లాడుతూ.. 'ఇజ్రాయెల్ మాపై అణుదాడి చేస్తే.. పాకిస్థాన్ ఇజ్రాయెల్‌పై అణుబాంబును ప్రయోగిస్తుంది. ఈ మేరకు పాకిస్థాన్ నుంచి మాకు హామీ ఉంది' అని మొహసిన్ వ్యాఖ్యానించారు. టర్కీ, సౌదీ అరేబియా, పాకిస్థాన్ తదితర దేశాలతో కలిసి ఇస్లామిక్ ఆర్మీని ఏర్పాటు చేయాలని మొహసిన్ ప్రతిపాదించారు. కానీ ఆయా దేశాలు ఇరాన్ యూనిఫామ్ వేసుకోవడానికి సిద్ధంగా లేవని వ్యాఖ్యానించారు. ఒక్క ఇస్లామిక్ దేశమైనా ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపితే రాత్రికి రాత్రే ప్రాంతీయ బలాబలాలు మారిపోతాయన్నారు. కాగా ప్రపంచంలో ప్రస్తుతం అణ్వాయుధాలున్న దేశాల జాబితాలో ఇజ్రాయెల్, పాకిస్థాన్ దేశాలు స్థానం దక్కించుకొన్నాయి. ఈ జాబితాలో ఇప్పటికే అమెరికా, రష్యా, ఫ్రాన్స్, భారత్, ఉత్తర కొరియా ఉన్నాయి.

## బిఎస్ఎన్ఎల్ చౌకైన రీఛార్జ్ ప్లాన్..రోజుకు 2జీబీ డేటా, 80 రోజుల వ్యాలిడిటీ..




హైదరాబాద్ జూన్ 16 ;ప్రైవేట్ టెలికాం కంపెనీలతో పోటీ పడటానికి ప్రభుత్వ టెలికాం సంస్థ ఖాఔఒ ఒకదాని తర్వాత ఒకటి చౌకైన, ఎక్కువ ప్రయోజనాలతో కూడిన ప్రీపెయిడ్ ప్లాన్‌లను ప్రవేశపెడుతోంది. ఈ క్రమంలోనే కంపెనీ ఇప్పుడు మరో కొత్త ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. ఈ ప్లాన్ లో కాలింగ్, డేటా ప్రయోజనాలు ఉంటాయి. అంతేకాకుండా దాదాపు 80 రోజుల దీర్ఘకాల చెల్లుబాటుతో వస్తుంది. ఇప్పుడు ఈ బిఎస్ఎన్ఎల్ ప్లాన్ గురించి పూర్తిగా చూద్దాం. బిఎస్ఎన్ఎల్ కంపెనీ రూ. 485 ప్లాన్‌ను తీసుకొచ్చింది. ఈ ప్లాన్ లో ప్రతిరోజూ 2ఉః హై-స్పీడ్ డేటాను పొందొచ్చు. అంతేకాకుండా ఈ ప్లాన్ అపరిమిత కాలింగ్ సౌకర్యాన్ని కూడా అందిస్తోంది. అంటే రోజంతా కావలసినంత మాట్లాడవచ్చు. దీనితో పాటు బిఎస్ఎన్ఎల్ ఈ ప్లాన్ 100 ఉచిత ాఒటలను కూడా అందిస్తోంది. అంటే.. డేటా, కాలింగ్‌తో పాటు సాధారణ ాఒటలను కూడా పంపవచ్చు. ఈ బిఎస్ఎన్ఎల్ ప్లాన్ ఎక్కువ డేటాను ఉపయోగించేవారికి, రీఛార్జ్ ప్లాన్ చేసుకోవడానికి బడ్జెట్ దాదాపు రూ. 500 మాత్రమే ఉంటె ఈ ప్లాన్ ఉత్తమ ఎంపిక కావచ్చు. ప్రైవేట్ టెలికాం కంపెనీల ప్లాన్‌లో ఈ ప్రయోజనాలన్నింటినీ కోరుకుంటే కనీసం రూ. 600 ఖర్చు చేయాల్సి ఉంటుంది.

# దర్జాగా ప్రభుత్వ భూమి కబ్జా.

## చోద్యం చూస్తున్న గ్రామ కార్యదర్శి.

## ఉలుకు పలుకు లేని ప్రభుత్వ అధికారులు.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఇల్లంతకుంట, ( ప్రజాబలం),** ఇల్లంతకుంట మండలం వంతడుపుల గ్రామపంచాయతీ తెనుగు వానిపల్లె గ్రామంలో దర్జాగా ప్రభుత్వ భూమిని ఆక్రమించిన పట్టించుకోని అధికారులు. గతంలో ప్రభుత్వం తెనుగు వాని పల్లె గ్రామంలో ప్రభుత్వం కేటాయించిన నిర్ణీత స్థలంలో ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగింది. అట్టి నిర్ణీత స్థలంతో పాటు గ్రామానికి మధ్యలో పిల్లల ఆట మైదానం కొరకు ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని కొంతమంది నిర్భయంగా ఆక్రమిస్తున్నారు. మూడు నెలల క్రితం గ్రామ కార్యదర్శి గ్రామంలో ప్రభుత్వ భూమి కబ్జా జరుగుతుందని రాతపూర్వకమైన వినతిపత్రాన్ని అందించినప్పటికీ గ్రామ కార్యదర్శి ఇంతవరకు దానిపై స్పందించడం లేదని, గ్రామ కార్యదర్శికి చరవాణి ద్వారా చాలాసార్లు అట్టి విషయమై సంప్రదించగా కబ్జా జరిగిన భూమి విషయం మాట్లాడకుండా దాటవేసే ప్రయత్నం చేస్తున్నాడు. ప్రజలు నిత్యం వడుకునే రోడ్డుపై అక్రమ నిర్మాణం కోసం ఏర్పాటు చేసుకున్న ఇసుక, ఇటుకను, మరియు రాళ్లను రోడ్డుపై వేసి నెలలు గడుస్తున్నా, గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నప్పటికీ ఇట్టి విషయాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శి తెలుపగా, ఉంటే ఉండనివ్వండి మీకు ఏమి ఇబ్బంది అవుతుందని మాట్లాడటం గ్రామ ప్రజలకు నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం గ్రామ కార్యదర్శి అవినీతికి అద్దం పడుతుంది అని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఇట్టి విషయమై సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి కబ్జా చేయబడిన భూమిని తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, లేనియెడల ఇట్టి విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని గ్రామస్తులు తెలియజేస్తున్నారు.

# ఏసీబీ వలలో పంచాయతీ కార్యదర్శి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 16(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా:మునిపల్లి/మండలం ప్రాంతంలోని బుధేర గ్రామంలో ఒక వ్యక్తి నుండి లంచం తీసుకుంటూ ఏసీబీ చిక్కిన పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి,తన సొంత స్థలంలో వాటర్ సర్వీసింగ్ సెంటర్, ఓపెన్ ప్లాట్ కు కొత్త ఇంటి నెంబర్ కేటాయింపు కొరకు అనుమతి కోరగా,పంచాయతీ కార్యదర్శి పలు మార్లు పంచాయతీ కార్యాలయం చుట్టూ తిరగగా 10 వేల రూపాయలు ఇస్తేనే అనుమతి ఇస్తాను డిమాండ్ చేయగా సదరు వ్యక్తి 8వేల రూపాయలకు ఒప్పుకొని ఏసీబీ అధికారులను సంప్రదించగా ఏసీబీ అధికారులు సోమవారం నాడు పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి ని నేరుగా పట్టుకున్నారు,అనంతరం పంచాయతీ కార్యదర్శిని విచారించగా చేసిన తప్పు ఒప్పుకోవటంతో ఏసీబీ అధికారులు పంచాయతీ కార్యదర్శిని అరెస్ట్ చేసి హైదరాబాద్లోని నాంపల్లి లో గల స్పెషల్ ఏసీబీ కేసుల కోర్టు విచారణ కోసం అదనపు ప్రత్యేక న్యాయమూర్తి ముందు హాజరు పరిచినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఏసిబి డిఎస్పి సుదర్శన్ మాట్లాడుతూ ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు లంచం అడిగినట్టు తెలిస్తే తమకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. వివరాలకు 1064 టోల్ ఫ్రీ నెంబర్, 9440446106 గల నంబర్లను బాధితులు సాంప్రదించవచ్చని సూచించారు,బాధితుల పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు.

# రైతులందరికీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుంది

**ప్రభుత్వం పంట సాగు చేసే సమయానికి రైతు భరోసా నిధులు విడుదల చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు**

**గత టిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు10 సంవత్సరాలలో చేయలేని రుణమాఫీ ఒక సంవత్సరంలో చేసి చూపించాం**

**ఆత్మకూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గారితో కలిసి పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**



**పరకాల నియోజకవర్గ ప్రతినిధి (ప్రజాబలం) జూన్ 16 :** సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గారు, అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు పాల్గొన్నారు.అనంతరం ముఖ్యమంత్రి గారి సందేశాన్ని స్థానిక రైతులతో కలిసి ఎమ్మెల్యే వీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, అధికారంలోకి వచ్చిన ఒకటిన్నర సంవత్సరంలోపే దాదాపు 78 వేల కోట్లు రైతుల సంక్షేమానికి ఖర్చు చేశామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పాలనలో రైతాంగం సుభిక్షంగా ఉండేందుకు ఏ రాష్ట్ర ప్రభుత్వ అమలు చేయని పథకాలను ఇప్పటికే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేసి వివిధ రాష్ట్రాలకు దశ దిశ చూపించింది అన్నారు. రైతు రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్, అన్ని రకాల పంటలను మద్దతు ధర కొనుగోలు, సబ్సిడీపై సూక్ష్మ సేంద్రియ పరికరాల సరఫరా చూస్తున్నామన్నారు. ప్రభుత్వం పంట సాగు చేసే సమయానికి రైతు భరోసా నిధులు విడుదల చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.ఆత్మకూరు మండలంలోని రైతులకు 11201 మంది రైతులకు 10కోట్ల12 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, రైతు బీమా పథకం ద్వారా 44 మంది రైతులకు 2కోట్ల 20 లక్షలు పంపిణీ చేశామన్నారు.అలాగే దేశ చరిత్రలో 2 లక్షల లోపు రుణమాఫీ చేసి చారిత్రక నిర్మాణాన్ని సృష్టించామని అన్నారు. రైతు రుణమాఫీ ద్వారా సంగెం మండలంలోని 4799మంది లబ్ధిదారులకు 23కోట్ల77లక్షల రూపాయల రుణమాఫీ జరిగిందన్నారు.సన్న వడ్లకు రూ 500 బోనస్ ద్వారా 837 మంది రైతులకు 137.83 లక్షల రూ,అలాగే సబ్సిడీ ద్వారా జీలుగా విత్తనాలను పంపిణీ చేశామన్నారు.వ్యవసాయ రైతుల యొక్క ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.రైతు భరోసా పథకానికి నిధులు విడుదల చేసిన సందర్భంగా పరకాల నియోజకవర్గ ప్రజల తరఫున ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# రేణుక మాత గౌడ సంక్షేమ సంఘం కార్యవర్గానికి ఘన సన్మానం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ పట్టణంలో నూతనంగా ఎన్నుకున్న రేణుక మాత గౌరవ సంక్షేమ సంఘం అధ్యక్షులు బత్తిని ఎల్లా గౌడ్, గౌరవ అధ్యక్షులు పులి రాజు గౌడ్, ఉపాధ్యక్షులు బైర గోని మల్లేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి వెంగళ శ్రీకాంత్ గౌడ్, కోశాధికారి అంజయ్య గౌడ్, కార్యదర్శి సార నరసయ్య గౌడ్ లను కాంగ్రెస్ పార్టీ వేములవాడ రూరల్ నాయకులు మరియు స్నేహితులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రేణుక మాత గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎల్లా గౌడ్ మాట్లాడుతూ గౌడ సంక్షేమ సంఘం అభివృద్ధికి పాటుపడతానని, ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉండి కష్టసుఖాలు పాలుపంచుకుంటానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు మిత్రులకు సన్మానం చేసిన వాళ్ళందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ అధ్యక్షులు వంగపల్లి మల్లేశం, మాజీ సర్పంచులు సోయినేని కరుణాకర్, బండ శ్రీనివాస్ యాదవ్, అడ్డికే జయపాల్ రెడ్డి, దానే కొమురయ్య, మాజీ ఎంపీటీసీ బొడ్డు రాములు, చింతలకోటి రవి, సోషల్ మీడియా చిలుక ప్రభాకర్, డైరెక్టర్ మానుపాటి పరశురాములు, మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ ఆదిల్ పాషా, ఎస్సీ సెల్ జిల్లా సెక్రెటరీ ఎడపెల్లి అనిల్, అశీల శేఖర్, దాని వేణు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనంపై ఒరిస్సా నుండి గంజాయి తరలిస్తున్న ముగ్గురు అరెస్ట్.

## నాగయ్య పల్లి, వట్టి మల్ల, వేములవాడ అర్బన్ కాలనీ యువకుల అరెస్టు.

## కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ సిఐ సదన్ కుమార్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** గంజాయి కి బానిసైన ముగ్గురు యువకులు కష్టం లేకుండా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఒరిస్సాకు వెళ్లి గంజాయిని కొనుగోలు చేసి తిరిగి వస్తుండగా కొత్తపల్లి ఎక్స్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీలు చేస్తుండగా పట్టుకున్నట్లు సీఐ తెలిపారు.

వేములవాడ రూరల్ మండలం నాగయ్య పల్లికి చెందిన గుంటి నగేష్, కోనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామానికి చెందిన చెప్యాల సాత్విక్, వేములవాడ అర్బన్ కాలనీకి చెందిన కూతాడి భరత్ కుమార్ ( చింటూ) ముగ్గురు కెటిఎమ్ బైక్ పై ఒరిస్సాకు వెళ్లి 5 కిలోల గంజాయిని కొనుగోలు చేసి తిరిగి వస్తుండగా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో పట్టుబడినట్లు సిఐ తెలిపారు. గంజాయి తాగుడుకు బానిస అయిన ముగ్గురు నాలుగు రోజుల క్రితం ద్విచక్ర వాహనంపై ఒరిస్సా వెళ్లి తిరిగి వస్తుండగా పోలీసులకు పట్టుబడగా 1,25,000/- రూపాయల విలువ గల ఐదు కేజీల గంజాయి తో పాటు ద్విచక్ర వాహనాన్ని, మొబైల్ ని స్వాధీనం చేసుకొని ముగ్గురిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరుస్తున్నట్లు సిఐ తెలిపారు. వాహన తనిఖీలలో ఎల్ఎండి ఎస్సై శ్రీకాంత్ గౌడ్ పోలీసులు పాల్గొన్నారు. పక్క సమాచారం మేరకు గంజాయి తరలిస్తున్న ముగ్గురిని పట్టుకున్న పోలీసులను సిఐ సదన్ కుమార్ అభినందించారు.

# వ్యాయామం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం .

## వ్యాయామం శక్తిని పెంచుతుంది.

**దశల వారిగా ప్రతి పేదవాడికి ఇళ్లు కట్టించి ఇచ్చే బాధ్యత మాది .**
**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి,**
**గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాబలం) జూన్ 16 :** క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు, ఆందోళనలను నివారించవచ్చనీ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.

సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని తోపు కుంట లో తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ సెంటర్ ను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లా కేంద్రం లో రెండు ఓపెన్ జిమ్ సెంటర్లు లు ఉన్నాయని జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని,ఆత్మగౌరవాన్ని మెరుగుపరుస్తుందని, వ్యాయామం అధిక బరువు పెరగకుండా నిరోధించడంలో, బరువు తగ్గకుండా ఉండటానికి సహాయపడుతుందని అన్నారు. ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు పొంది డబ్బు సంపాదించడమే ముఖ్యం కాదని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ప్రతి మండలంలో ఒక జిమ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

జిల్లా లో ఇళ్లు లేని నిరుపేదలకు మొదటి విడత గా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందచేయడం జరిగినదని అన్నారు. ఇళ్ళు లేని నిరుపేదలు ఆందోళన చెందవద్దనీ స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు.

ఇందిరమ్మ ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదవారికి

సొంత ఇంటి నిర్మాణం కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిందని, రాష్ట్రవ్యాప్తంగా ఇండ్ల మంజూరు నిర్మాణాలు కొనసాగుతున్నాయని, దశలవారీగా ప్రతి ఒక్కరికి సొంత ఇంటిని నిర్మించి ఇవ్వడం కోసం ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి సీతక్క తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా వివిధ సంక్షేమ పథకాలు సన్న బియ్యం, రైతు బంధు, రైతు భరోసా, బోనస్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, తదితర పేదల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని మంత్రి అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం

## ఫిర్యాది సమస్య తక్షణ పరిష్కారానికి యస్.హెచ్.ఓ లకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 16(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/సోమవారం నాడు సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను ఓపిగకగా విని,వారి ఫిర్యాదులను స్వీకరించారు,ఫిర్యాది సమస్య తక్షణ పరిష్కారం కోసం సంబంధిత యస్.హెచ్.ఓ.లకు ఫోన్ ద్వారా మాట్లాడి, వారి సమస్య స్థితిని అడిగి తెలుసుకున్నారు,చట్టప్రకారం కేసులను పరిష్కరించాల్సిందిగా యస్.హెచ్.ఓ. లకు సూచనలు చేయడం జరిగింది,జిల్లా ప్రజలు తమ సమస్యకు పరిష్కారం దొరకని సందర్భంలో నిర్భయంగా,మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా,ఎలాంటి పైరవీలకు తావు లేకుండా స్వచ్ఛంధంగా జిల్లా పోలీసు కార్యాలయ సేవలను వినియోగించుకోవాలని,సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించేందుకు, పోలీసు శాఖ ప్రజలకు మరింత దగ్గరయ్యేలా ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని,జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలసిందిగా ఎస్పీ సూచించారు.

## ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా జూన్ 16:** ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను సంబంధిత శాఖల అధికారలకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి అధికారులను ఆదేశించారు.

సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలతో కలిసి కలెక్టరు (86) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం ఉండకూడదని కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే ధరఖాస్తుల గురించి అర్జీదారులకు ఎందుకు తిరస్కరిస్తున్నామనే విషయాన్ని తప్పనిసరిగా వివరంగా తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంటనే నమోదు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యల పరిష్కారంపై అధికారుల సమన్వయంతో చర్యలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 16 :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మందమర్రి మండలం పొన్నారం గ్రామానికి చెందిన చింతకుంట్ల పోషం సారంగపల్లి గ్రామ శివారులో తన తండ్రి పేరిట గల భూమిని సర్వే చేయించి భూ భారతి ఆన్ లైన్ రికార్డులలో తన పేరు నమోదు చేసి పట్టాదారు వాస పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.దండేపల్లి మండలం నెల్కి వెంకటాపూర్ గ్రామానికి చెందిన నీరటి మల్లేష్ తన తల్లి లేబర్ కార్డు కలిగి ఉండి అనారోగ్య కారణంగా మరణించిందని,తన తల్లికి సంబంధించిన ఉపాధి కూలీ డబ్బులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం పొనకల్ గ్రామానికి చెందిన ముల్కల్ల ప్రభాకర్ కొనకల్ గ్రామ శివారులోని ఊర చెరువు భూమిని కొందరు అక్రమంగా కబ్జా చేశారని,ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.జైపూర్ మండలం రామారావు పేట గ్రామానికి చెందిన నూతి శ్రీహరి తనకు సదరం మెడికల్ సర్టిఫికెట్ ఇప్పించి పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.హాజీపూర్ మండలం గుడిపేట గ్రామానికి చెందిన లగిశెట్టి కమలాకర్ తనకు వారసత్వంగా సంక్రమించిన గ్రామ శివారులోని భూమిని ఒక వ్యక్తి అక్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నందున భూమి కొలతలు చేసి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.కాసిపేట మండలం దుబ్బగూడెం గ్రామానికి చెందిన పరకాల అపర్ణ కె. కె. ఓపెన్ కాస్ట్ లో ఆర్ అండ్ ఆర్ దుబ్బగూడెం, పెద్దనపల్లి శివారులో నిర్వాసితులకు కేటాయించిన ప్లాటు, ప్యాకేజీలో అర్హత గల తనకు వర్తింపజేయలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.బెల్లంపల్లి మండలం బూదకుర్దు గ్రామానికి చెందిన మేడం వజ్రమ్మ ఒంటరి మహిళ అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంజాబ్ నేషనల్ బ్యాంక్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ 7వ బ్రాంచ్ నూతన ప్రారంభించిన.. సత్యం శ్రీరంగం



**కూకట్పల్లి (ప్రజబలం) జూన్ 16 :**పంజాబ్ నేషనల్ బ్యాంక్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ బాచుపల్లి 7వ బ్రాంచ్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన టీపీసీసీ అధికార ప్రతినిధి, నేరేడ్కో తెలంగాణ ఉపాధ్యక్షుడు డా. సత్యం శ్రీరంగం బాచుపల్లి లో పంజాబ్ నేషనల్ బ్యాంక్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ 7వ బ్రాంచ్ నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి కార్యలయాన్ని ప్రారంభించి, జ్యోతి ప్రజ్వల చేసిన టీపీసీసీ అధికార ప్రతినిధి, నేరేడ్కో తెలంగాణ ఉపాధ్యక్షుడు డా. సత్యం శ్రీరంగం , ప్రాంతీయ వ్యాపార అధిపతి మేరీ విక్టోరియా జార్జ్, బ్రాంచ్ హెడ్ సంతోష్ రెడ్డి, బ్రాంచ్ క్రెడిట్ మేనేజర్ శ్రీమతి గంట శ్వేత, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కొత్త శాఖ మంచి సేవలతో వినియోగదారులకు నమ్మకమైన సేవలందిస్తూ వ్యాపార అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. బాచుపల్లి బ్రాంచ్ విజయవంతంగా ముందుకెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పీఎన్‌బీ హౌసింగ్ ఫైనాన్స్ సంస్థ, హైదరాబాదు నగరం బాహ్య రింగ్ రోడ్ ( ఓ ఆర్ ఆర్) పరిధిలోకి వచ్చే ప్రాంతాలకు గృహ గృహేతర రుణాలు అందించేందుకు ఎమర్జింగ్ మార్కెట్లు అనే కొత్త విభాగాన్ని ప్రారంభించిందని, ఇందులో భాగంగా ఎల్‌బి నగర్, నర్సింగి, శేరిలింగంపల్లి, బాచుపల్లి, కోంపల్లి, ఘట్‌కేసర్ శంషాబాద్ ప్రాంతాల్లో కొత్త శాఖలు ప్రారంభించబడ్డాయి. ఈ శాఖల ద్వారా15 లక్షల నుండి 15 కోట్ల వరకు ప్రారంభమయ్యే రుణాలు ఇచ్చి ప్రోత్సహిస్తారు అని, ప్రతి శాఖ చుట్టూ 50 కి.మీ. పరిధిలోని ప్రాపర్టీలకు అందుబాటులో ఉంటాయి అన్నారు. ఈ విస్తరణ, తెలంగాణలో హౌసింగ్ ఫైనాన్స్‌ను మరింత అందుబాటులోకి తీసుకురావాలన్న పీఎన్‌బీ హౌసింగ్ ఫైనాన్స్ లక్ష్యాన్ని ప్రతిబింబిస్తోంది అన్నారు. భారత దేశంలో బ్యాంకింగ్ రంగం పటిష్ఠంగా ఉందని, తెలంగాణ రైసింగ్ స్టేట్ మన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి 2047 వరకు విజన్ పెట్టుకున్నారని, ఈ రాష్ఠంలో ప్రతి వ్యాపారవేత్తలకు మంచి ప్రోత్సహాలు ఉంటాయి అని అన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (జూన్16 ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా, అందోల్ నియోజకవర్గం పుల్కల్ మండల పరిధిలో గల,

సూర్ రెడ్డి ఇటిక్యాల, గ్రామంలో ఇందిరమ్మ, ఇండ్ల లబ్ధిదారుల ఇండ్లకు ముగ్గు పోసి భూమి పూజ చేసిన పంచాయతీ సెక్రెటరీ అరవింద్, ఇందిరమ్మ,ఇండ్ల భూమిపూజ, కార్యక్రమానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు హాజరు కాకపోవడం పలు అనుమానాలకు దారితీస్తుంది, ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ అరవింద్ తో పాటు, జాతీయ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ సూర్ రెడ్డి, గ్రామస్తులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు....

# దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 16 :** ప్రతి ఒక్కరు తమ దైనందిన జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని,యోగాను కొంత సమయం కేటాయించుకోవాలని, ఆరోగ్యాన్ని,పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.సోమవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాసరావు, హరికృష్ణ, అధికారులతో కలిసి ఈ నెల 21న నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఆరోగ్యానికి మించిన సంపద లేదని,ప్రతి ఒక్కరు నిత్యం యోగా కొరకు కొంత సమయం కేటాయించుకొని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు.ఇందులో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని 100 ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,వైద్య శాలలు, ఆసుపత్రులలో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సంవత్సరం "ఒక భూమి, ఒక ఆరోగ్యం కోసం యోగా" అనే నినాదంతో ప్రపంచ వ్యాప్తంగా యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని,జిల్లాలో నిర్వహించే యోగా దినోత్సవంలో స్వచ్ఛంద సంస్థలు,ప్రజలు భాగస్వాములు కావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయుష్ శాఖ వైద్యాధికారి డాక్టర్ పద్మజ,వైద్యాధికారులు,డాక్టర్ మేఘన,ప్రోగ్రాం అధికారి కృపాబాయి,మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వట్టెంల అంగన్వాడీ కేంద్రం -1 లో అమ్మ మాట - అంగన్వాడి బాట.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్, సిడిపిఓ సౌందర్య, సూపర్వైజర్ నిర్మల ఆదేశాల మేరకు అమ్మ మాట - అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. దీనికి దాతలు బొల్లం కమలాకర్ రెడ్డి, రమ్యలు పలుకలు, పెన్సిళ్లను పిల్లలకు బహుకరించడం జరిగింది. ఎనిమిది మంది పిల్లలను కొత్తగా అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వట్టెంల గ్రామ కార్యదర్శి కృష్ణ మోహన్, స్కూల్ హెచ్ఎం ఉమా, అంగన్వాడీ టీచర్ జ్యోతి, భాగ్య, ఐకెపి వివో లు పిల్లలు, తల్లులు, ఆయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ లో రహదారి విస్తరణ పనులను పరిశీలించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** ప్రసిద్ధ శైవ క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్న లక్ష్యంతో రాజన్న ఆలయం నుండి మూల వాగు బ్రిడ్జి వరకు ప్రధాన రహదారి విస్తరణ పనులు చేపడుతున్నారు.

ఈ పనులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సోమవారం రోజున క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆలయం ప్రధాన ద్వారం నుంచి రోడ్డు విస్తరణ జరుగుతున్న ప్రాంతాలను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూల్చివేతలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఆర్డీవో రాజా బాయ్, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తదితర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# లింగన్నపేటలో హత్య. నిందితులను రిమాండ్ కు తరలింపు.

### ఒక బీరు బాటిల్, ఒక ద్విచక్ర వాహనం, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం.

### నిందితుల వివరాలు తెలిపిన సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, గంభీరావుపేట, ( ప్రజాబలం ),** గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో ఈనెల 13వ తేదీన హత్య జరిగిన కేసులో నిందితులను రిమాండ్ కు తరలించినట్లు ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ వివరాల ప్రకారం లింగాన్నపేట గ్రామానికి చెందిన మండే సతీష్, భీమయ్య గారి రాజశేఖర్, నర్మాల పవన్ కుమార్ లు కలిసి కూలి పని చేసుకునేవారు. పవన్ కుమార్ కు సంబంధించినటువంటి వ్యక్తులను సతీష్ అసభ్యకరంగా మాట్లాడడాని, పవన్ కుమార్, రాజశేఖర్ కు ఫోన్ ద్వారా తెలిపాడు. గతంలో కూడా ఇంస్టాగ్రామ్ లో రిల్స్ విషయంలో వీరి ముగ్గురికి పలుమార్లు గొడవలు జరిగాయి. దీంతో ఇద్దరు కోపద్రికులై ఎలాగైనా సరే సతీష్ ను చంపాలని ప్లాన్ వేశారు. లింగన్నపేట నుంచి మల్లారెడ్డికి వెళ్లే దారిలో కెనాల్ ప్రక్కన వీరు ముగ్గురు కలిసి మద్యం సేవించారు. పవన్ కుమార్ కు సంబంధించిన వ్యక్తులపై అసభ్యంగా ఎందుకు మాట్లాడావని ప్రశ్నిస్తూ బీరు సీసాతో తలపై, మెడ పై దాడి చేశారు. సతీష్ తీవ్ర రక్తస్రావంతో పడిపోయారు. గమనించిన వీరిద్దరూ అక్కడ నుంచి పరారయ్యారు. గాయాలయ్యే సమయంలో అందుబాటులో ఎవరు లేకపోవడంతో రక్తస్రావం ఎక్కువై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న గంభీరావుపేట ఎస్సై ప్రేమ నందు సంఘటన స్థలానికి చేరుకొని పరిసర ప్రాంతాలను పరిశీలించి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా పై ఇద్దరి వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా సతీష్ ను చంపింది రాజశేఖర్, పవన్ కుమారులుగా నిర్ధారణయ్యారు. వీరిని సోమవారం రిమాండ్ కు తరలించినట్లు సీఐ తెలిపారు. వీరి వద్ద ఒక బీరు బాటిల్, ఒక ద్విచక్ర వాహనం, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. చాకచక్యంగా వ్యవహరించి 24 గంటల్లో నిందితులను పట్టుకున్నందుకు గంభీరావుపేట ఎస్సై ప్రేమానంద్, ఎల్లారెడ్డిపేట ఎస్సై రమాకాంత్, పోలీస్ సిబ్బందిని సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ అభినందించారు.

# తెలంగాణ ఉద్యమ కళాకారులకు ఉద్యోగ, ఉపాధి కల్పించాలి. రాష్ట్ర కన్వీనర్ ఎల్లా పోశెట్టి.



**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** తేదీ15-06-2025 ఆదివారం రోజున కరీంనగర్ కళాభారతి నందు 12 గంటల పాటు, పాటల పల్లకి కార్యక్రమం ఉదయం 10:00 నుండి రాత్రి 10 గంటల వరకు జరిగినది. ఈ కార్యక్రమం రథసారధి కవి, గాయకులు నేర్నాల కిషోర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ ఎల్ల పోశెట్టి, ఉత్తర తెలంగాణ కళాకారుల కోఆర్డినేటర్ బొడ్డు రాములు, పాటల పల్లకి కార్యక్రమాన్ని నిర్వాహకులు చక్రాల రఘు, గోనెల సమ్మయ్య తెలంగాణ జిల్లాల బాధ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్ల పోశెట్టి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం పక్షాన ఉద్యమ కళాకారులను అందరికీ పేరుపేరునా కళాభివందనములు అలాగే పాటల పల్లకి కార్యక్రమానికి మా యొక్క సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్య భూమిక పోషించిన తెలంగాణ ఉద్యమ కళాకారులను ఆయన గుర్తు చేశారు.



గోచి, గొంగడి, డప్పు, కాళ్లకు గజ్జలు కట్టి ధూమ్ దాం కార్యక్రమం చేసి కుటుంబాలను వదిలి తెలంగాణ రాష్ట్రం సాధించేవరకు రాత్రి, పగలనక, ఎండనక, వాననక సంస్కృతిక కార్యక్రమాలు చేస్తే కళాకారులకు మిగిలింది దుక్కాల తెలంగాణ అని అన్నారు గత ప్రభుత్వం ఉద్యమ కళాకారులకు తీరని అన్యాయం చేసిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు . ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమ కళాకారులను గుర్తించడం కొరకు ఒక కమిటీని వేసి అర్హులైన ఉద్యమ కళాకారులను గుర్తించి సాంస్కృతిక సారధిలో 1000 మంది కళాకారులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, కళాకారుల కుటుంబాల నాదుకోవాలని. అలాగే వృద్ధ ఉద్యమ కళాకారులను రాష్ట్ర సాధకులుగా గుర్తించి వారికి నెలకు25000/- రూపాయల గౌరవ వేతనం ఇవ్వాలని కళాకారుల ప్రక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లాలోని శ్రీ తపాల లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం నందు మహా చండీయాగ ముగింపు కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి తెలంగాణ ఉద్యమ కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని స్వామివారిని వేడుకున్నామని అన్నారు.

# లింగంపల్లి పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** ఈ నూతన విద్యా సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఎంపీపీ ఎస్ లింగంపల్లి పాఠశాల ఆవరణలో గ్రామ ప్రజల సమక్షంలో, పిల్లల తల్లిదండ్రులతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలల పిల్లల తల్లిదండ్రులు అందరితో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంచే విధంగా తల్లిదండ్రులు అందర్నీ మోటివేట్ చేయడం జరిగింది. మా మోటివేషన్ కు ప్రైవేట్ పాఠశాలలకు పంపించే పిల్లల తల్లిదండ్రులు అందరు స్పందించి ప్రాథమిక పాఠశాల లింగంపల్లి పాఠశాలలో పిల్లలను చేర్పించడానికి ముందుకు వచ్చారు. గత సంవత్సరం 8 మంది విద్యార్థులు, అటు తరువాత 18 మంది విద్యార్థులు, ఈ సంవత్సరం నూతనంగా 36 మంది పిల్లలు లింగంపల్లి ప్రాథమిక పాఠశాలలో చేరడం జరిగింది. పిల్లల తల్లిదండ్రులకు భరోసా కల్పించడానికి సోమవారం రోజున ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వేములవాడ రూరల్ మండల ఎంపీడీవో, వేములవాడ రూరల్ డైరెక్టర్ ఆకుల దేవరాజం, హనుమాజీపేట కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శ్రీకాంత్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉరడి రవి, లింగంపల్లి పంచాయతీ కార్యదర్శి ప్రేమ్ కుమార్, వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెరుకు శంకర్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు అబ్బగోని రవీందర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ జ్యోతి రాణి, అంగన్వాడీ టీచర్ వాణిశ్రీ, లింగంపల్లి గ్రామస్తులు వెంకన్న, నరసన్న, పుల్లూరి రాజేందర్, మహేందర్, ప్రవీణ్ మరియు పాఠశాల పిల్లల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ విప్ తో కలిసి రాజన్నను దర్శించుకున్న ఎస్సీ, ఎస్టీ సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.





**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా మంత్రి పదవి చేపట్టిన ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఆదివారం రాత్రి వేములవాడ పట్టణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి చేరుకొని రాత్రి అక్కడే బస చేసి, సోమవారం రోజు ఉదయం వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో కలిసి రాజన్నను దర్శించుకున్నారు.


మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు, విప్ ఆది శ్రీనివాసలకు ఆలయ సాంప్రదాయ ప్రకారం అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

స్వామివారికి కోడె మొక్కు చెల్లించుకున్న అనంతరం స్వామివారికి అభిషేకం నిర్వహించారు.

కళ్యాణమండపంలో మంత్రి, విప్ లకు ఆలయ అర్చకులు వేదొక్త ఆశీర్వచనం అందించారు. అనంతరం ఆలయ ఈవో రాధాబాయి శేష వస్త్రం అందించి లడ్డు ప్రసాదంతో పాటుగా స్వామివారి చిత్రపటాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకుల తో పాటు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడ పట్టణంలో 144 సెక్షన్ అమలు.

### ఆలయ ప్రధాన రహదారి రోడ్డు వెడల్పులో భాగంగా భవనాల కూల్చివేతలు.



PROCEEDINGS OF THE TAHSILADAR & EXECUTIVE MAGISTRATE,VEMULAWADA

Proc.No.B/311/2025 Date: 15.06.2025

Present: - Sri K. Vijayaprakash Rao

Sub:- Land Acquisition - Rajanna Sircilla District - Vemulawada Town & Mandal - Land Acquisition of 8066.00 Sq.Yrds along with (246) Structures for 80 fts road widening work between Sri. Raja Rajeshwara Temple to Mulavagu Bridge in the limits of Vemulawada Village & Mandal - Award Passed - Taking Possession over the land and demolish the acquired structures - Promulgation of Section 163 (3) of BNSS (Sec.144 Cr.P.C.) at Vemulawada Town - Orders - Issued

Ref:- 1. District Collector, Rajanna Sircilla Proc. No. G2/77/2024, Dt: 06.05.2025, 07.05.2025 & 09.05.2025.
2. This Office Lr.No. B/476/2024, Dt: 13.06.2025

ORDER

Through the reference cited, the District Collector, Rajanna Sircilla has approved General Award under Rule 26 of Telangana State RFCTLARR Rules, 2014 and U/s 23 & 30 of RFCTLARR Act, 2013 (Act No.30 of 2013) for acquisition of lands/Structures for 80 fts road widening work between Sri. Raja Rajeshwara Temple to Mulavagu Bridge in Rajanna Sircilla District in the limits of Vemulawada Village & Mandal. Notices were issued to the concerned awardees to vacate the acquired land. Taking the physical possession of land and removal of the Structures scheduled from 16.06.2025 from 6.00 am to till completion.

2. To ensure smooth and Peaceful demolition of structures, and in exercise of the powers conferred under section 163(3) of BNSS, the undersigned do here by promulgate order under section 163 (3) of BNSS (Sec.144 Cr.Pc.) against the Public in general at Vemulawada Town from 16.06.2025, 6.00 am until completion of work and this order prohibits assembly of public within a radius of (100) meters from the periphery of Vemulawada Town Premises.

3. The Station House Officer, Vemulawada Urban Instructed to take necessary action.

4. This order shall be effective from 16.06.2025 from 6.00 am to until completion of work

Tahsildar & Executive Magistrate, Vemulawada.

Copy submitted to the Collector, Rajanna Sircilla for kind information.
Copy submitted to the Superintendent of Police, Rajanna Sircilla for kind information
Copy submitted to the Revenue Divisional Officer, Vemulawada for kind information.

**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ పట్టణంలో రాజన్న ఆలయం నుండి మూల వాగు బ్రిడ్జి వరకు ప్రధాన రహదారి రోడ్డు వెడల్పు కార్యక్రమం సందర్భంగా శాంతి భద్రత చర్యలలో భాగంగా జిల్లా అధికారులు, పోలీస్ శాఖ కీలక చర్యలకు శ్రీకరం చుట్టింది. మూల వాగు బ్రిడ్జి నుండి రాజన్న ఆలయ వరకు కూల్చివేతల కార్యక్రమాన్ని శాంతియుతంగా, అడ్డంకులు లేకుండా చేపట్టేందుకు బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ 163(3), సెక్షన్ 144 సి ఆర్ పి సి అమలులోకి తీసుకువచ్చారు.

ఈ మేరకు జూన్ 16వ తేదీ సోమవారం ఉదయం 6 గంటల నుంచి భవనాల కూల్చివేతల పనులు పూర్తయ్యే వరకు ఈ నిబంధనలు అమలులో ఉంటాయని అధికారులు స్పష్టం చేశారు. కూల్చివేతల ప్రాంతమైన ఆలయ ప్రాంగణం నుండి 100 మీటర్ల పరిధిలో ప్రజలు గూమి గూడడం పూర్తిగా నిషేధించబడినట్లు పేర్కొన్నారు. అధికారుల సూచన మేరకు ప్రజలు సహకరించాలని, శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు తమ వంతు పాత్ర పోషించాలని కోరారు.

# ప్రజావాణిలో పాల్గొని వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే.

వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సోమవారం వనపర్తి జిల్లా కలెక్టర్. కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి. కార్యక్రమంలో పాల్గొని ప్రజా వినతులను స్వీకరించారు. ప్రజావాణికి వచ్చే ప్రజా వినుతులను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆయన సూచించారు. ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని నిజమైన లబ్ధిదారులను గుర్తించి పథకాల ఫలాలను అందించేందుకు కృషి చేయాలి అన్నారు. ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, గృహ జ్యోతి, లాంటి పథకాలలో అర్హులైన లబ్ధిదారులకు అందరికి లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

# వేములవాడలో అభివృద్ధి పనులు మొదలైనాయి.

## వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి కొలువైన వేములవాడ పట్టణంలో రాజన్న ఆలయం ముందు నుండి మూల వాగు బ్రిడ్జి వరకు ఆదివారం నుండి ప్రధాన రహదారికి ఇరువైపులా రోడ్డు వెడల్పు పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ వేములవాడ రాజన్న సన్నిధిలో అభివృద్ధికి స్వీకారం చుట్టడం జరిగిందన్నారు. ఆదివారం నుండి పట్టణంలో ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు, భక్తులు ఎదురుచూస్తున్న రోడ్డు వెడల్పు పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. 80 ఫీట్ల రోడ్డు వెడల్పు పనులు కొనసాగుతున్నాయి అన్నారు.

నవంబర్ 20వ తేదీ 2024 రోజున తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 8 మంది మంత్రుల సమక్షంలో 76 కోట్లతో ఆలయ విస్తరణ, 47 కోట్ల రూపాయలతో రోడ్డు వెడల్పు కోసం, 35 కోట్ల రూపాయలతో అన్న సత్ర నిర్మాణం కోసం శంకుస్థాపన చేయడం జరిగింది అన్నారు.

2024-25 ఆర్థిక సంవత్సరంలో 50 కోట్ల రూపాయలు,2025-26 బడ్జెట్లో 100 కోట్ల రూపాయలు రాజన్న ఆలయ, పట్టణ అభివృద్ధికి నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఆలయ అభివృద్ధిని, వేములవాడ పట్టణ అభివృద్ధిని సమాంతరంగా చేస్తున్నామని తెలిపారు.

పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా పట్టణ అభివృద్ధిని చేస్తామని ఆయన పేర్కొన్నారు.

30 సంవత్సరాలుగా ప్రజలు కోరుకుంటున్న రోడ్డు వెడల్పు, ఆలయ అభివృద్ధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు తీసుకుపోతున్నాం అన్నారు. గత ప్రభుత్వం లాగా కేవలం శంకుస్థాపనకు పరిమితం కాకుండా ప్రారంభిస్తున్నామన్నారు.

వేములవాడ ఆలయాన్ని నాలుగు ఎకరాల విస్తీర్ణంలో అభివృద్ధి చేయడం కోసం శృంగేరి పీఠానికి నాలుగు సార్లు వెళ్లి వారి సూచనలు, సలహాలు తీసుకొని ఆలయ అభివృద్ధిపై ముందుకు పోతున్నాం అన్నారు.

భవిష్యత్తులో కూడా రాజన్న ఆలయ అభివృద్ధికి మరిన్ని నిధులు వెచ్చిస్తామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి వచ్చే రాజన్న భక్తులకు మెరుగైన వసతులు, శీఘ్ర దర్శనం కలిగేలా ఏర్పాటు చేస్తున్నామన్నారు.

కెసిఆర్ గతంలో రాజన్న ఆలయ తంతేల మీద ఇచ్చిన మాట తప్పదు అన్నారు.

కెసిఆర్ నా లగ్గం ఇక్కడే అయింది అని, నా అత్తగారు కొదురుపాక అని ప్రజలను మభ్యపెట్టి తక్షణమే 100 కోట్లు విడుదల చేస్తానని హామీ ఇచ్చి ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని ఆయన ఎద్దేవా చేశారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు రాజన్న ఆలయం ఎలా ఉందో ప్రస్తుతం కూడా అలానే ఉంది అన్నారు. ఒక్క ఇటుక తీసి పెట్టలేదు, వారు రంగురంగుల బ్రోచర్లలో మాత్రమే అభివృద్ధి చూపెట్టారన్నారు.

మూడవ బ్రిడ్జి లేకున్నా ఉన్నట్లు వారు వీడియోలో చూపెట్టారన్నారు. నేడు ప్రజా ప్రభుత్వంలో క్షేత్రస్థాయిలో అభివృద్ధి జరుగుతుందన్నారు. రోడ్డు వెడల్పులో భూములు కోల్పోతున్న వారికి 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం ఇవ్వడం జరిగిందన్నారు. భూ నిర్వాసితుల త్యాగాన్ని ఎట్టి పరిస్థితుల్లో మరువమన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఉన్న దుకాణదారులకు ప్రభుత్వం చేదోడు వాదోడుగా ఉంటుందన్నారు. భక్తులకు పట్టణ వాసులకు ఇబ్బంది కలగకుండా ముందుకు పోతున్నాం అన్నారు. ఆనాడు పిసిసి అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటలకు నేడు అడుగులు పడుతున్నాయి అన్నారు. భవిష్యత్తులో మన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని ఆయన పేర్కొన్నారు.

## జి.ఎం కార్యాలయంలో యోగా ప్రారంభం



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూన్ 16:**అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సింగరేణిలో అంతర్జాతీయ యోగ డే కార్యక్రమాలను సోమవారం నుండి నుండి ఈనెల 21 వరకు మందమర్రి ఏరియాలోని గనులలో,డిపార్ట్మెంట్లలోజనరల్ మేనేజర్ కార్యాలయంలో యోగ కార్యక్రమాలను నిర్వహించినారు. జనరల్ మేనేజర్ కార్యాలయంలో మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి .దేవేందర్ యోగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముందస్తుగా అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు ఉద్యోగులకు, అధికారులకు, నాయకులకు తెలియజేశారు.
అందరు కూడా ప్రతి రోజూ ఒక గంట సమయాన్ని కేటాయించి యోగ చేసినట్లయితే మీ ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుంది.
ప్రస్తుత కాలంలో ఆరోగ్యంగా ఉంటేనే ఇమ్యూనిటీ పెరగడంతోపాటు ఇన్ఫెక్షన్స్ కూడా రాకుండా ఆరోగ్యంగా ఉంటామన్నారు.
కనుక ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే సింగరేణి సంస్థ మూడుపువ్వులు, ఆరుకాయలుగా ఉత్పత్తి ఉత్పాదకత, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్
ఎస్. శ్యాంసుందర్, ఏ.ఐ.టీ.యూ.సి స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సి.వి రమణ, డీజీఎం, సివిల్ రాము, ఐ. ఈ.డి, ఎస్.ఈ (ఐ.ఈ) కె. కిరణ్ కుమార్, డి.వై.పి.ఎం ఆసిఫ్, ఫారెస్ట్ అధికారి రమణారెడ్డి, ఐ.టి, డి.వై మేనేజర్ రవి, జి ఎం ఆఫీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కోల్ బెల్ట్ లో జర్నలిస్ట్ మునీర్ విగ్రహం ఏర్పాటు చేయాలి

### -సింగరేణి సి అండ్ ఎండిని కలిసిన రివల్యూషన్ యూత్




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూన్ 16:**కోల్ బెల్ట్ ప్రాంతంలో సీనియర్ జర్నలిస్ట్ ఎం.డి మునీర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ మందమర్రి రివల్యూషన్ యువజన స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు అనిల్ భగత్ ఆధ్వర్యంలో సింగరేణి సి అండ్ ఎండీ ఎన్ బలరాం ను హైదారాబాద్ లోని సింగరేణి కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని అందజేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు అందించే అవార్డులను మునీర్ పేరిట అందించాలనీ కోరారు. కోల్ బెల్ట్ లో సింగరేణి సంస్థ నిర్వహిస్తున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమాలతో నల్ల నేలలో నెలకొన్న సామాజిక సమస్యలపై అక్షర రూపం ఇస్తున్న జర్నలిస్టులకు మునీర్ పేరిట ఉత్తమ జర్నలిస్ట్ అవార్డులు ప్రతి సంవత్సరం అందించాలని కోరారు. మునీర్ మృతి సమాజానికి తీరని లోటు అని, మునీర్ విగ్రహం ఏర్పాటు కోసం త్వరలో కోల్ బెల్ట్ లో మునీర్ అబిమానులతో కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు అనిల్ భగత్, ఉపాధ్యక్షుడు అక్బర్ లు తెలిపారు. ఈవిషయమై స్పందించిన సింగరేణి సంస్థ సీ అండ్ ఎండీ ఎన్ బలరాం మాట్లాడుతూ బండ కింద బ్రతుకులకు బరోసా ఇచ్చిన సీనియర్ జర్నలిస్ట్ ఎం.డి మునీర్ మృతి నల్ల నేలకు తీరని లోటు అని అన్నారు. సింగరేణి చరిత్రలో మునీర్ ప్రజల హృదయాలో సజీవంగా ఉంటారని, సీనియర్ పాత్రికేయులు మునీర్ జర్నలిస్టులకు ఆదర్శం అని కొనియాడారు. వీరి వెంట ప్రవీణ్, సాయి, దీపక్, జాఫర్ తదితరులు ఉన్నారు.

## పోస్టు భర్తీ కొరకు దరఖాస్తుల స్వీకరణ

### తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ బుచ్చన్న



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి 16 :** జిల్లా కేంద్రంలోని రాజీవ్నగర్లో గల తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న పి.జి.టి.(బోటనీ) పోస్టును గంటల ప్రాతిపదికన భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ బుచ్చన్న ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో పి.జి. కలిగి ఉండి బి.ఈడి.లో ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు.అర్హత గల అభ్యర్థులు ఈ నెల 19వ తేదీలోగా విద్యార్హత పత్రాలతో ఆదర్శ పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని,అభ్యర్థులకు ఈ నెల 20వ తేదీన ఆదర్శ పాఠశాలలో డెమో ఉంటుందని తెలిపారు. ఇతర వివరాలకు 9949015156 నెంబర్లను సంప్రదించవచ్చని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడుగా బత్తుల శ్రీనివాస్

### త్రిముఖ పోరులో 262 ఓట్లతో ఘన విజయం



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూన్ 16**పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడుగా బత్తుల శ్రీనివాస్ ఘన విజయం సాధించారు. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సంఘం భవన్ లో ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్ష స్థానం బత్తుల శ్రీనివాస్, బత్తుల సతీష్ బాబు, ఆడిచర్ల నాగేందర్ లు పోటీ పడ్డారు. గెలుపు కోసం ముగ్గురు తమ కులస్తులను సమీకరించి పోటా పోటీగా ప్రచారం నిర్వహించారు. మొత్తం 470 మంది సంఘ సభ్యులు ఉండగా ఎన్నికల్లో 392 మంది తమ ఓటును వినియోగించుకున్నారు. బత్తుల శ్రీనివాస్ కు 262 ఓట్లు రాగా బత్తుల సతీష్ బాబుకు 114 ఓట్లు ఆడిచర్ల నాగేందర్ కు 11 ఓట్లు పడ్డాయి. 4 ఓట్లు చెల్లలేదు. త్రిముఖ పోరులో 262 ఓట్లతో బత్తుల శ్రీనివాస్ ఘన విజయం సాధించారు. అనంతరం బాణాసంచా కాల్చుతూ డీజే పై డాన్సులు చేస్తూ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో వోడ్నాల శంకర్, వోడ్నాల ప్రభాకర్, ఆడేపు వేణు, మురళీ, బండ సది, రామ్ సురేష్, కొక్కుల మధు, తదితరులు పాల్గొన్నారు.సంఘం, సభ్యుల పటిష్టతకు కృషి చేస్తా నూతన అధ్యకుడు బత్తుల శ్రీనివాస్ పద్మశాలి సంఘం అధ్యక్షుడుగా ఎన్నికయిన బత్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ పద్మశాలి సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని మార్కండేయ ఆలయానికి కృషి చేస్తానని, ఫంక్షన్ హాల్ ముందు షెడ్డు నిర్మాణం, సంఘ సభ్యులకు ఐ.డి కార్డులు, మహిళలకు కుట్టు శిక్షణ ఇవ్వడం, పూర్తిగా నూతన కమిటినీ త్వరలోనే ఏర్పాటు చేస్తానన్నారు. నా గెలుపుకు సహకరించిన కుల బాంధవులకు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.

# ఆదమరిస్తే అనంతలోకాలకు....

### పమాదకరంగా ప్రాజెక్టు రోడ్డు సింగూర్ బ్రిడ్జి

### చోద్యం చూస్తున్న ఆర్ అండ్ బి అధికారులు

### ప్రజాబలం ప్రత్యేక కథనం



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి( జూన్16 ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా,సంగారెడ్డి జిల్లాలోనే అతిపెద్ద ప్రాజెక్టు అయినటువంటి సింగూరు ప్రాజెక్టుకు,దిగువ బాగాన ఉన్నటువంటి బ్రిడ్జి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా,ఉన్నప్పుడు,అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో,సింగూరు నుండి మాలపాడు,బొబ్బిలిగామ, ఆత్మకూరు మీదుగా సదాశివపేటకు వెళ్లేందుకు,అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో,మంత్రిగా పనిచేసినటువంటి, ప్రస్తుతం వైద్యారోగ్య శాఖ మంత్రిగా ఉన్న దామోదర్ రాజనర్సింహ,కృషితో ఈ యొక్క బ్రిడ్జిని నిర్మించడం జరిగింది,ఈ యొక్కబ్రిడ్జి నిర్మించక ముందు, ప్రభుత్వ వాహనాలు కానీ ప్రైవేటు వాహనాలు కానీ, సింగూరు ప్రాజెక్టు మీదుగా పైనుండి,చిన్న చిన్న వాహనాలు వస్తూ వెళ్తుండేవి,ఈ బ్రిడ్జి నిర్మించినప్పటినుండి,ఆర్టీసీ బస్సులే కాకుండా భారీ వాహనాలు కూడా ఈ బ్రిడ్జి మీదగా సదాశివపేటకు వెళుతూ వస్తున్నాయి, ఇది ఇలా ఉంటే, వర్షాకాలం వచ్చేటప్పటికి ఈ యొక్క ప్రాజెక్టు నిండుకుండలా నీటితో కళకళలాడుతుంది,ఈ ప్రాజెక్టును చూడడానికి హైదరాబాద్,తో పాటు ఇతర దూర ప్రాంతాల నుండి పర్యాటకులు,వస్తూ వెళ్తుంటారు,అయితే ఇరిగేషన్ అధికారులు, పర్యాటకులను, ప్రాజెక్టు పైకి అనుమతి ఇవ్వకపోవడంతో, చాలామంది పర్యటకులు తమ కుటుంబాలతో స్నేహితులతో ఈ బ్రిడ్జి పైనుంచి చూసి ఆనందిస్తుంటారు,ఈ యొక్క ప్రాజెక్టు గేట్లు ఎత్తినప్పుడు ఒక పొగ మంచు లాగా ఈ బ్రిడ్జి పై నుండి చూస్తే చూడముచ్చటగా ఉంటుంది,ఆ బ్రిడ్జి రెలింగ్ విరిగి ప్రమాద స్థాయిలో ఉంది సింగూరు నుండి మాలపాడుకు వెళ్లే బ్రిడ్జికి కుడివైపున ఉన్నటువంటి రెలింగ్(,డ్యామేజ్ అయి విరిగిపోయి ప్రమాదకరంగా మారింది )విరిగిపోయి రోజులు గడుస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉంది,ఒకపక్క వైద్యా ఆరోగ్య శాఖ మంత్రి, దామోదర్ రాజనర్సింహ,సింగూరు ప్రాజెక్టును,పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని నిధులు కేటాయించి రోడ్ల విస్తరణ, లైటింగ్, తదితర పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించినప్పటికీ డ్యాం పైకి వెళ్లేందుకు, సిసి రోడ్డు వేసి వదిలేశారు,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం, 29.900, టీఎంసీలు కాగా,ప్రస్తుతం19.288, క్యూసెక్కుల నీరు నిల్వ ఉంది, ఈ ప్రాజెక్టును సందర్శించే సందర్శకులకు పర్యాటకులకు ఈ బ్రిడ్జి రెలెంగ్ డామేజ్ అయి విరిగి పోవడంతో, ప్రజలు తమ కుటుంబం, పిల్లలతో, బ్రిడ్జి పైకి వెళ్లి ప్రాజెక్టును చూడడానికి జంకుతున్నారు,ఇప్పటికైనా దీనికి సంబంధించిన,అధికారులు స్పందించి, ఈ బ్రిడ్జి రెలెంగును బాగు చేసి మాకు రక్షణ కల్పించాలని బ్రిడ్జి పైనుంచి వెళ్లే ప్రయాణికులు,స్థానిక ప్రజలు కోరుతున్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com